విశాలాంధ్ర చందా [illegible]లు

	ఏజెంటుద్వారా	[illegible]ద్వారా
నెలకు	రు 7-50	రు [illegible]
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 25 సంచిక 147 | విజయవాడ 12—9—75 శుక్రవారం | 8 పేజీలు 25 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

704688

3 వేల సంవత్సరాల నాటి దుర్గ విగ్రహం

కురుక్షేత్రం, సెప్టెంబరు 11

3 వేల సంవత్సరాల క్రితం నాటిదని భావించబడుతున్న దుర్గ విగ్రహం ఇక్కడకు 30 కిలోమీటర్ల సమీపంలో నున్న పేహువా వద్ద కనుగొనబడింది ఈ విగ్రహం 3 అడుగుల ఎత్తువుంది ఒక క్వింటాల్‌కు పైగా బరువు వుంది

ఒక రైతు తన భూమిని దున్నుతుండగా ఈ విగ్రహం బైట పడింది



హైద్రాబాద్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీకి ఈ నెల 10 న రాష్ట్రపతి బహూకరించిన పతకం నమూనా

నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యల పరిశీలనకు డిపార్ట్‌మెంటల్ కమిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 11

రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యల పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక డిపార్ట్‌మెంటల్ కమిటీని నెలకొల్పింది

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి కమిటీ చైర్మన్‌గా వుంటారని అధికార ప్రకటనలో తెలియచేయబడింది

స్వయం ప్రతిపత్తిగల నీటి సరఫరా, డ్రైనేజ్ బోర్డ్ ఏర్పాటు, ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే వుంది

ఆరోగ్య, గృహ నిర్మాణ, మున్సిపల్, ఆర్థిక, ప్రణాళికా శాఖ జాయింటు కార్యదర్శులు, పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్, ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు పంచాయతీరాజ్ డిప్యూటీ కార్యదర్శి ఈ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు

వివిధ రాష్ట్రాలలో ప్రత్యేకంగా ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటుచేయబడినట్లుగా నీటి సరఫరా, డ్రైనేజ్ బోర్డుల ఏర్పాటు, నీటి సరఫరా పథకాలను రూపొందించటాన్ని పరిశీలించేందుకు, కేంద్రప్రభుత్వం సూచించినట్లుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరా, పారిశుద్ధ్యంలకు గాను స్వయం ప్రతిపత్తిగల నీటి సరఫరా డ్రైనేజ్ బోర్డును శిక్షణ పొందిన ఇంజనీరింగ్ సిబ్బందితో నెలకొల్పి దీనిని క్రమంగా నిర్వహించేందుకు ఆదాయాన్ని వసూలు చేయటానికి అధికారాల నిర్ణయంపై తగిన సూచనలు చేసి ఒక బిల్లును రూపొందించేందుకు ఈ కమిటీ నెలకొల్పబడింది

ప్రాగ్‌లో భారత్ - జెకోస్లావేకియా సంయుక్త వాణిజ్య కమిటీ సమావేశం

— వచ్చే వారంలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఆర్థిక వాణిజ్య సాంకేతిక సహకారానికి భారత్ జెకోస్లావేకియాల సంయుక్త కమిటీ ఆరవ సమావేశం ప్రాగ్‌లో వచ్చే వారం జరుగుతుంది

ఆ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి పి ఛటోపాధ్యాయ నాయకత్వం వహిస్తారు

ప్రొఫెసర్ ఛటోపాధ్యాయ సంయుక్త కమిటీ కో-చైర్మన్ కూడా గత నవంబరులో యిక్కడ జరిగిన సమావేశంలో కూడా ఆయనే భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు

సంయుక్త కమిటీ పారిశ్రామిక సహకారం, వాణిజ్యం, ఆర్థిక సహకారం, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక నైపుణ్యం, ఎలక్ట్రానిక్స్ వగైరా అంశాలలో సహకారంపై చర్చలు జరుపుతుంది

ప్రొఫెసర్ ఛటోపాధ్యాయ తన విదేశీ పర్యటనలో యుగోస్లావియాలోని జాగ్రెబ్ పశ్చిమ జర్మనీలోని కొలోనాలో జరగబోయే 1975 అనూగా ప్రదర్శనను సందర్శించి వస్తారు. కొలోనా అంతర్జాతీయ ప్రదర్శనలో చాలామంచి ఆహార పదార్థాలు, ఆహారపదార్థాలలో ఉపయోగించే యితర సరుకులు ప్రదర్శించబడతాయి

జాగ్రెబ్ వాణిజ్య ప్రదర్శనలో భారతదేశంకూడా పాల్గొంటుంది ఆ ప్రదర్శన రేపే ప్రారంభమవుతుంది.

సముద్ర ఉత్పత్తులవంటి అనేక ఆహార పదార్థాలు, జీడిపప్పు, మసాలా దినుసులు శుద్ధి చేయబడిన ఆహార పదార్థాల వ్యాపారం చేసే అనేక భారతీయ సంస్థలు 1975 అనూగా ప్రదర్శనలో పాల్గొంటాయి.

ఈ ప్రదర్శన సెప్టెంబరు 13 వ తేదీ నుండి ప్రారంభమౌతుంది

1966లో భారత-జెక్ సంయుక్త కమిటీ నెలకొల్పబడింది భారతదేశంతో వాణిజ్యం కొనసాగిస్తున్న సోషలిస్టుదేశాల్లో జెకోస్లోవేకియా మూడవది.

భారతదేశానికి జెకోస్లొవేకియా పారిశ్రామిక ముడిసరుకులు ఉక్కు, ఉక్కు ఉత్పత్తులు సీమ్‌లెస్‌పైపులు, ట్యూబులు, కేసింగ్‌లు, న్యూస్‌ప్రింటు, ట్రాక్టరు విడిభాగాలు యంత్రపరికరాలు ఎగుమతిచేస్తుంది భారత్‌నుండి జెకోస్లోవేకియా నూనె తీసివేసిన చెక్క, ముడి యినుము, జూట్ ఉత్పత్తులు, నూలుదారం, కాఫీ, అముదం వేరుశనగ వగైరా దిగుమతి చేసుకొంటుంది

ప్రస్తుత ఉభయదేశాలమధ్య రు. 100 కోట్ల వ్యాపారం జరుగుతోంది 1975 లో రు. 160 కోట్ల వ్యాపారం చెయ్యాలని వాణిజ్య పథకం రూపొందించబడింది

జీడిపప్పు నిల్వల తరలింపుకు చర్యలు

కేంద్రానికి కేరళ పరిశ్రమల మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

రు 20 కోట్ల విలువగల తయారుచేయబడిన జీడిపప్పు నిల్వలను తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ టి వి థామస్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

లక్ష మంది కార్మికులకు ఉపాధికల్పించి సంవత్సరానికి రు 100 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాయించే ఈ పరిశ్రమ కొనుగోలుదార్ల కొరతవల్ల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని ఆయన చెప్పారు

సోవియట్ నుండి మరిన్ని ఆర్డర్లను సంపాయించటంలో జోక్యం చేసుకోవలసిందిగా ఆయన కేంద్రాన్ని కోరారు.

గత సంవత్సరం సోవియట్ 34 వేల టన్నులను కొనుగోలు చేయగా ఈ సంవత్సరం 11 వేల టన్నులను మాత్రమే కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు

వచ్చే అక్టోబరులో ఆఫ్రికా నుండి 80 వేల టన్నులు ముడిపప్పు రానున్నదని అందువల్ల ముడిపప్పు కొరత పెద్ద సమస్య కాబోదని ఆయనన్నారు

భూటాన్ రాజుతో శ్రీ హక్సర్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

భూటాన్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై భూటాన్ రాజు జిగ్మే సంగే వాంచుక్‌తో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి యన్ హక్సర్ నేడు చర్చలు జరిపారు

భూటాన్ మూడవ పంచవర్ష ప్రణాళిక దానికి భారత్ చేసే సాయం వివరాలు చర్చల్లో ప్రస్తావనకొచ్చాయి తర్వాత రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ భూటాన్ రాజుతో సంభాషించారు

కార్మికుల పట్ల మానవతా దృక్పథం

యాజమాన్యాలకు రాష్ట్రపతి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 11

కార్మికులపట్ల మానవతా దృక్పథాన్ని ప్రదర్శించి వారికి తగిన వేతనాలను, గృహవసతి లాంటి సౌకర్యాలను కల్పించవలసిందిగా ప్రభుత్వ ప్రయివేటు రంగాలలోగల యాజమాన్యాలకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు విజ్ఞప్తి చేశారు

కార్మిక చట్టాలు సంబంధాల అధ్యయన సంస్థ ప్రథమ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ, ఉత్పత్తికి అవసరమయిన అంశాలు ఎన్ని వున్నప్పటికీ, కార్మిక శక్తి అత్యంత ముఖ్యమైనదని ఆయనన్నారు

ఉత్పత్తి కార్యక్రమంలో కార్మికులకు భాగస్వామ్యం యివ్వవలసిందిగా యాజమాన్యాలను కోరుతూ, యాజమాన్యాలతో గల వివాదాలను పరిష్కరించుకునేందుకు పని నిలుపుదలవంటి చర్యలకు పాల్పడవద్దని కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు

అధ్యయన సంస్థవంటి కేంద్రాలు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, యాజమాన్యాలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించబడేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం చూడవలసి వుందని ఆయనన్నారు

సావనీర్ ఆవిష్కరణ

ఈ సందర్భంగా తీసుకవచ్చిన సావనీర్‌ను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి ఆవిష్కరించారు

అత్యవసర పరిస్థితి విధింపు అనంతరం పారిశ్రామిక సంస్థలలో కార్మికులు, యాజమాన్యంల మధ్య క్రమశిక్షణా భావం నెలకొన్నదని శ్రీ ఓబులరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి ప్రశంస

కార్మిక చట్టాలు, సంబంధాలు నిర్వహణలో పరిజ్ఞానానికి, అవగాహనకు ఈ సంస్థ చేసిన కృషిని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రశంసించారు పారిశ్రామిక శాంతి అత్యంత ఆవశ్యకమైనదిగా పేర్కొంటూ, కార్మికులు - యాజమాన్యం మధ్య సౌహార్ద్ర పూరితమైన సంబంధాలను నెలకొల్పుకోవటం ద్వారా దీనిని సాధించాలని ఆయనన్నారు

ప్రధానమంత్రి ఆర్థిక కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రంలోని ఒక ప్రభుత్వరంగ సంస్థలో కంపెనీ డైరెక్టర్లబోర్డులో ఒక కార్మిక ప్రతినిధిని నియమించటం జరిగిందని తెలిపారు

పారిశ్రామిక క్రమశిక్షణకు శాసనం

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుదలకు పారిశ్రామిక క్రమశిక్షణను నెలకొల్పేందుకు శాసనం చేయటంతో సహా పలుచర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు

తొలుత సంస్థ చైర్మన్ శ్రీ అనంతరామ రాష్ట్రపతి ప్రభృతులకు స్వాగతం పలికారు

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు పూర్తి మెజారిటీ

గుంటూరు డివిజన్లో

గుంటూరు, సెప్టెంబరు 11

యూనియన్‌ల గుర్తింపుకై ఆర్ టి సి గుంటూరు డివిజన్‌లో సెప్టెంబర్ 10 వ తేదీన జరిగిన రహస్య బ్యాలెట్‌లో ఎ పి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్‌కు పూర్తి మెజారిటీ లభించింది

ఈ పోటీలో ఎ పి యస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ (ఎ ఐ టి యు సి), నేషనల్ మజ్దూర్ యూనియన్ (బ దివిశాల్‌ఎట్టి నాయకత్వాన నున్న సంస్థ) బి యస్ టి యు సి పాల్గొన్నాయి నేషనల్ మజ్దూర్ యూనియన్ అనేక అబద్ధ ప్రచారాలను చేపట్టింది డబ్బును విచ్చలవిడిగా వెదజల్లింది అలాగే అనేక రాజకీయ ఒత్తిడులను ప్రయోగించింది అయినా ఎంప్లాయీస్ యూనియన్‌కు 1572 ఓట్లు రాగా మజ్దూర్ యూనియన్‌కు 718 బి యస్ టి యు సి కి 110 ఓట్లు మాత్రమే వచ్చాయి ఎంప్లాయీస్ యూనియన్‌కు పోలైనవోట్లు డివిజన్‌లోని మొత్తం కార్మికుల సంఖ్యలో [illegible] 9 శాతం

గంగాధరరావు, దేవయ్యల అభినందనలు

ఎంప్లాయీస్ యూనియన్ విజయానికి అకుంఠిత దీక్షతో కృషి చేసి విజయానికి కారకులైన కార్యకర్తలకు ఈ సందర్భంగా బ్రాంచికి సహాయ సహకారాలు అందించిన కేంద్ర యూనియన్ నాయకులకు, ఐక్యతతో పోటీ యూనియన్ల తప్పుడు ప్రచారాలను వమ్ముచేసి పోటీ యూనియన్లు వెదజల్లిన డబ్బుకు లొంగక, సంఘటితంగా నిలబడిన కార్మికులకు గుంటూరు బ్రాంచి ఎంప్లాయీస్ యూనియన్ చైర్మన్ శ్రీ వల్లూరి గంగాధరరావు కార్యదర్శి శ్రీ కె దేవయ్య కృతజ్ఞతాభినందనలు తెలియచేశారు రానున్న రోజులలో కార్మికుల సమస్యలపై మరింత దీక్షతో బ్రాంచి యూనియను పనిచేయగలదని ప్రకటించారు.

శ్రీ ఆర్. పి. రంగారావు అభినందనలు

చీలికవాది శ్రీ సి రామమోహన్‌రావు అవకాశవాదాన్ని ఓడించి ఎంప్లాయీస్ యూనియన్‌కు ఘన విజయాన్ని సాధించిన గుంటూరు డివిజన్ ఆర్ టి సి కార్మికులకు బ్రాంచి యూనియన్ కార్యకర్తలకు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ పి రంగారావు హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు

గుంటూరు డివిజన్‌లో ఎంప్లాయీస్ యూనియన్‌కు లభించిన విజయాన్ని హర్షిస్తూ రాష్ట్రంలోని అన్ని డిపోలు, యూనిట్లు విజయోత్సవాలు జరపాలని మజ్దూర్ యూనియన్ తప్పుడు విధానాలను బహిర్గతం చేయాలని పిలుపిచ్చారు

బహిరంగ సభ

10 వ తేదీ రాత్రి 11-00 గంటలకు డివిజన్‌లో అన్ని యూనిట్ల ఫలితాలు ప్రకటించగానే గుంటూరు డిపోలోని ఆర్ టి సి కార్మికులు విజయోత్సవంతో బ్రాంచి నాయకులను భుజాలపై లేపి ఊరేగింపు జరిపారు నృత్యాలు చేశారు తదనంతరం జరిగిన బహిరంగ సభలో ఎ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యం వి యస్ కపర్ది గుంటూరు బ్రాంచి నాయకులు శ్రీయుతులు వల్లూరి గంగాధరరావు కె దేవయ్య కె నాగేశ్వరరావు మహమ్మద్ ఇస్మాయిల్, వాడపల్లి కృష్ణా బ్రాంచి నాయకులు శ్రీ బి రామారావు ఒంగోలు బ్రాంచి నాయకులు శ్రీ కె మదన్ మోహన్ కరీంనగర్ నాయకులు శ్రీ బి ఎ ఖాన్, మాట్లాడారు గుంటూరు బ్రాంచి నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు అభినందనలు తెలియ చేశారు

600 బోగస్ రేషన్ కార్డులు

విశాఖపట్నం, సెప్టెంబరు 10

విశాఖపట్నంలో పౌర సరఫరా అధికారులు గత మాసంలో 600 బోగస్ కార్డులను కనుగొని రద్దు చేసినట్లు నేడిక్కడ కలెక్టర్ కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో తెలియచేయబడింది



కలకత్తాలో యిటీవల కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకొన్న గంజా హషీష్, యితర విదేశీ సరకులు వీటి విలువ సుమారు రూ 10 లక్షలు

ఖరీఫ్ సీజన్‌కు 21.4 లక్షల టన్నుల ఎరువుల కేటాయింపు

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 2140881 టన్నుల ఎరువులు అభ్యమయ్యేట్లు చేయడం జరిగిందని కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ తెలియచేసింది

సంవత్సరానికి రెండుసార్లు జరిగేజోనల్ మహాసభలలో అవసరాలను చర్చించిన అనంతరం రాష్ట్రాలకు తోటల బోర్డులకు, ఎరువుల కేటాయింపులు జరిగాయి ఖరీఫ్ సీజన్‌ను గురించి ఒక జోనల్ మహాసభలోనూ, రబీ సీజన్ గురించి ఒక జోనల్ మహాసభలోనూ చర్చించటం జరుగుతుంది

ఆంధ్రప్రదేశ్‌కు అధికంగా అంటే [illegible]19055 టన్నుల ఎరువులు కేటాయించబడాయి తరువాత మహారాష్ట్రకు (265512 టన్నులు) తమిళనాడుకు (259,336 టన్నులు) ఉత్తరప్రదేశ్‌కు (249,700 టన్నులు కేటాయించబడ్డాయి.

ఖరీఫ్ సీజన్‌లో పంజాబ్, హర్యానాలకు వరుసగా 118850 టన్నులు, 6 590 టన్నులు కేటాయించబడ్డాయి ఈ రెండు రాష్ట్రాలు రబీ సీజన్‌లో ఎరువులను ఎక్కువగా వినియోగిస్తాయి.

టీ తోటలకు 32,795 టన్నులు, కాఫీ తోటలకు 24,700 టన్నులు రబ్బరు తోటలకు 7 వేల టన్నులు కేటాయించబడ్డాయి.

మొత్తం ధర చెల్లింపుపై గృహాల కేటాయింపు

హైదరాబాద్, సెప్టెంబరు 11

జంటనగరాలలో ముందుగా మొత్తం వ్యయం చెల్లింపు ప్రాతిపదిక కొత్త గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డును కోరటం జరిగిందని ఆర్థిక, హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడిక్కడ తెలిపారు

రు 6 కోట్ల వ్యయంతో హై ఇన్‌కమ్, మిడిల్ ఇన్‌కమ్, లో ఇన్‌కమ్, ఆర్థికంగా బలహీనంగా వున్నవారికొరకు 2 వేల ప్లాట్లను బోర్డు నిర్మిస్తుందని శ్రీ రంగారెడ్డి అన్నారు దీనికొరకు స్థల సేకరణ దాదాపు పూర్తయిందని, ఒక సంవత్సరంలో నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు

మొత్తం వ్యయం చెల్లించి యిళ్ళు తీసుకునేందుకు యూసఫ్‌గూడాలో కేటాయించిన 13 ఇండ్లకుగాను 274 దరఖాస్తులు, సగం ధర చెల్లింపుపై కేటాయించే 15 ఇండ్లకు 511 దరఖాస్తులు వచ్చాయని ఆయనన్నారు

63 మిడిల్ ఇన్‌కమ్‌గ్రూపు ఇళ్ళకు 520[illegible] మంది, 22[illegible] లో ఇన్‌కమ్‌గ్రూపు ఇళ్ళకు 16249 మంది దరఖాస్తుచేశారని, జంటనగరాలలో ఇండ్ల కొరతకు యిది నిదర్శనమని ఆయన తెలిపారు.

బోర్డు చేపట్టిన నూతన కార్యక్రమం క్రింద కేటాయించిన వెంటనే 50 శాతం వ్యయం, ఇంట్లో ప్రవేశించేముందు రెండు సమాన వాయిదాలలో మిగతా మొత్తాన్ని చెల్లించవలసి వుంటుందన్నారు.

జంటనగరాలలో ఇప్పుడు దాదాపు [illegible]242 ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో వున్నదని తెలిపారు.

ఈజిప్టు, ఇజ్రాయిల్ ఒప్పందంపై సిరియా నిశిత విమర్శ

ఐరాస జనరల్ అసెంబ్లీలో సిరియా ప్రతినిధి ప్రసంగం

ఐరాస, సెప్టెంబరు 10

ఇజ్రాయిల్ ఈజిప్టుల మధ్య యిటీవల జరిగిన ఒప్పందాన్ని సిరియా నేడు తీవ్రంగా విమర్శించింది

ఇజ్రాయిల్ ఆక్రమించిన సినాయ్ ప్రాంతాన్ని గట్టిపరచుకోవడం, అరబ్బు దేశాల మధ్య విభేదాలు రెచ్చగొట్టడం, యూదు మతతత్వ సామ్రాజ్యవాద లక్ష్యాలనీ 20 నెలలకు పైనుండి అమెరికా కొనసాగిస్తూ వచ్చిన సంప్రతింపుల అనంతరం, అమెరికా యీ కుట్రకు పథకం వేసిందని ఐరాస ప్రత్యేక జనరల్ అసెంబ్లీ సమావేశంలో సిరియా ప్రతినిధివర్గ నాయకుడు మౌఫక్ ఎల్ అలాఫ్ ఇటీవల జరిగిన ఇజ్రాయిల్ - ఈజిప్టు శాంతి ఒడంబడికపై విమర్శించారు.

ఒకవైపున ఇజ్రాయిల్‌కు 200 కోట్ల డాలర్లు బహుమతిగా యిస్తూ, మరొక ప్రక్క వర్ధమాన దేశాలన్నిటికి 250 కోట్ల డాలర్లు రుణం యిస్తానని ఒక ప్రతిపాదన చేసిన తర్వాత, ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేసి, నిర్ణయాలు చెయ్యవలసిందిగా సభ్యులను అమెరికా కోరుతోందని సిరియా ప్రతినిధి తన ప్రసంగంలో విమర్శించారు.

సినాయ్‌లోని అబూరుడీస్ నుండి యింతకు పూర్వమే అమెరికా దిగుమతి చేసుకున్న నూనె నుండి ఇజ్రాయిల్‌కు కావలసిన నూనె సరఫరా చేస్తానని అమెరికా హామి యిచ్చిందని సినాయ్‌నుండి తాను దొంగిలించిన నూనెకు నష్టపరిహారం యివ్వడానికి బదులు, ఇజ్రాయిల్‌కు పరిహారం చెల్లిస్తోందనికూడా ఆయన విమర్శించారు

ఇజ్రాయిల్‌కు నూనె యిస్తానని అంగీకరించడం ఐరాస ప్రణాళికను తీవ్రంగా ఉల్లంఘించడమే నని అలా యివ్వడం ఇజ్రాయిల్ ఆక్రమించిన సిరియా భూభాగాలను చట్టబద్ధం చెయ్యడమేనని అన్నారు

బి. హెచ్. ఇ. ఎల్. విశిష్టత

భోపాల్, సెప్టెంబరు 11

ఆఫ్ఘనిస్తాన్‌లో కాబూల్‌కు 70 కిలోమీటర్ల దూరంలోని సరోబి జలవిద్యుత్ కేంద్రం సర్వీసింగ్ పనిని పబ్లిక్ రంగ సంస్థ భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ జయప్రదంగా పూర్తి చేసింది

పశ్చిమ జర్మనీ జపాన్‌లాంటి దేశాల నుండి తీవ్రమైన పోటీగా విదేశాల్లోని ఈ పని నిర్వహణభారాన్ని ప్రప్రథమంగా బి హెచ్ ఇ యల్ కు అప్పగించబడింది 22 ఏండ్ల క్రితం పూర్తిగా పశ్చిమ జర్మనీ యిచ్చిన పరికరాలలో ఈ కేంద్రం స్థాపించబడింది కాగా సర్వీసింగ్ పనులకై కాంట్రాక్టు, అలాగే విడిభాగాల సరఫరాకై కంట్రాక్టు బి హెచ్ ఇ యల్ కు అప్పగించబడింది

హితేంద్రదేశాయ్ కాంగ్రెసులో చేరిక

అహ్మదాబాద్, సెప్టెంబరు 11

గుజరాత్ సిండికేట్ నాయకులు శ్రీ హితేంద్రదేశాయ్ నేడు కాంగ్రెసులో చేరిపోయారు

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని నిన్న కలుసుకున్న శ్రీ దేశాయ్ యీ రోజు సాయంత్రం జరిగిన పత్రికా గోష్టిలో ప్రకటించారు.

రాష్ట్రంలోని మరి కొంతమంది ప్రముఖ సిండికేట్ నాయకులు కూడా కాంగ్రెసులో చేరుతున్నారని ఆయన అన్నారు

సోర్సుకు గోమ్సు విజ్ఞప్తి

ప్రభుత్వ స్థాపనలో సహాయానికై

లిస్బన్, సెప్టెం

పోర్చుగల్‌లో కొత్త మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు సోషలిస్టులను సహాయం చెయ్యవలసిందిగా అధ్యక్షుడు ఫ్రాన్సిస్కో-డికోస్టా గోమ్సు నేడు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీ, పాప్యులర్ డెమాక్రాట్లు యితరులతో కలిసి ప్రభుత్వ స్థాపనకు విరాకరించిన దృష్ట్యా, మిశ్రమ ప్రభుత్వ స్థాపనలో సహాయ పడవలసిందిగా సోషలిస్టు నాయకులు మేరియో సోర్సును కోరారు.

అధ్యక్షునితో జరిపిన ప్రత్యేక సమావేశాల్లో సోర్సు పాల్గొని, ప్రభుత్వంలో చేరడానికి అంగీకరించారు.

వ్యవసాయ, పరిశ్రమ ఉత్పత్తి పెరుగుదల

షిల్లాంగ్, సెప్టెంబర్ 11

ప్రస్తుత సంవత్సరంలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నట్లు వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడిక్కడ తెలిపారు

పందుల పెంపకంపై ఆరవ అఖిలభారత సమావేశాన్ని ప్రారంభిస్తూ మంచి వర్షాలు పడటం, విద్యుత్ పరిస్థితి మెరుగుపడటం ఇందుకు కారణ మన్నారు

కొన్నిప్రాంతాలలోమినహామిగతా అన్ని చోట్లవర్షంబాగాపడిందని, ఫలితంగా గతంలో రికార్డులు అధిగమించి ఆహార ఉత్పత్తి పెరుగుతుందని ఆయన చెప్పారు

దేశంలో పశు సంవర్థక పరిశ్రమ అభివృద్ధిని సమీక్షిస్తూ ఐదవ ప్రణాళికాకాలంలో పందుల పెంపకం అభివృద్ధికి రు 460 33 లక్షలు కేటాయించవలసిందిగా ప్రణాళికా సంఘం సిఫార్సు చేసిందని తెలిపారు.

మెడికల్ స్టోర్స్ లైసెన్సు సస్పెన్షన్

హైదరాబాద్, సెప్టెంబరు 11

గుంటూరులోని శివా మెడికల్ స్టోర్స్ లైసెన్సును 15 రోజులపాటు డ్రగ్ కంట్రోలర్ సస్పెండ్ చేశారు

కొనుగోలు బిల్లులు లేకుండా మందులు అమ్ముతున్నందుకు యీ చర్య తీసుకోవటం జరిగింది

ఉస్మానియాలో విద్యార్థుల డిబార్

[illegible]బాద్, సెప్టెంబరు 11

ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీపరీక్షల సందర్భంగా అవకతవకలకు పాల్పడిన విద్యార్థులు నవంబరులో జరిగే సప్లిమెంటరీ పరీక్షలో పాల్గొనకుండా డిబార్ చేయటం జరిగింది

అవకతవకలపై జరిగిన విచారణ ఫలితాలను ఆయా కాలేజీ ప్రిన్సిపాల్‌ల ద్వారా తెలియచేయటం జరుగుతుందని యూనివర్శిటీ ప్రకటనలో తెలిపారు.

నలుగురు జాలర్ల గల్లంతు

విశాఖపట్నం సెప్టెంబర్ 11

చేపలు పట్టేందుకు విశాఖపట్నం తీరం వద్ద సముద్రంలోకి వెళ్ళిన నలుగురు మత్స్యకారులు గత సోమవారం నుండి కనిపించటంలేదని అధికార వర్గాలు తెలిపాయి.

అధునాతన బోటులలో సముద్రంలోకి వెళ్ళిన వారిజాడ తెలుసుకునేందుకు నౌకాదళ రేవు అధికారుల సహకారాన్ని మత్స్యశాఖ కోరింది

ఈ బోటు యజమాని మత్స్యకారుల కొరకు మూడు బోట్లను పంపించినప్పటికీ ఉపయోగం లేకపోయింది

తప్పిపోయిన నల్గురు జాలర్లు- పి సత్తిరాజు (27 వి నర్సింహ (40) వి సత్తిరాజు (40), ఆర్ దేవరాజు (20)

బంగ్లాదేశ్‌లో వరదలు

ఢాకా సెప్టెంబర్ 11

బంగ్లాదేశ్‌లో కొన్ని ప్రధాన నదులకు తిరిగి వరదలొచ్చాయి.

మేఘ్నానది చాంద్‌పూర్ వద్ద ప్రమాద స్థాయిని దాటింది మిగిలిన నదులనీటిమట్టం పెరుగుతున్నప్పటికీ అవి ప్రమాదస్థాయిని చేరుకోలేదు





విశాలాంధ్ర
1975 సెప్టెంబరు 12 శుక్రవారం

సామాజిక పరివర్తన: ఆకాశవాణిపాత్ర

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా రేడియో కేంద్రాల డైరెక్టర్ల సమావేశంలో ప్రధాని ఇందిరాగాంధి, సమాచారశాఖా మంత్రి శ్రీ శుక్లా, సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధర్మవీర సిన్హాగార్లు నేటి దేశ పరిస్థితుల్లో రేడియో, టెలివిజన్ మున్నగు ప్రచార సాధనాలు నిర్వర్తించవలసిన ప్రధాన పాత్రను నిర్దేశించారు.

దేశంలో జరుగుతున్న సామాజిక పరివర్తనకు దోహదం చేసే విధంగానూ, జాతీయ విధానాలను ప్రజలకు ప్రబోధించడంలో ప్రధాన సాధనాలుగాను రేడియో, టెలివిజన్లు తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించాలని వారు ఆదేశించారు ప్రజల వాస్తవిక జీవితాన్ని, వారి సమస్యలను ప్రతిబింబించడంలో రేడియోకు ప్రత్యేక బాధ్యత ఉందనీ స్పష్టం చేశారు.

మన దేశం స్వాతంత్ర్యం సంపాదించి 28 సంవత్సరాలైనప్పటికి దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజల జీవిత సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. వారి దైనందిన జీవితం దుర్భరంగానే ఉంది. భారత రాజ్యాంగ చట్టంలోనిర్దేశించిన ఆదేశిక సూత్రాలు, జాతీయోద్యమ లక్ష్యాలు ఇంకాఆచరణలో సాధించుకోవలసిన దశలోనే దేశం ఉంది.

ఇంకా దేశంలో నూటికి 70మంది ప్రజలు నిరక్షరాస్యులే సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు, దేశంలో అత్యధిక సంఖ్యాకులైన గ్రామీణ పేద ప్రజలు అజ్ఞానాంధకారంలో మునిగి ఉన్నారు. ఆర్థికంగా, సాంఘికంగా అణగారి పోయి ఉన్నారు.

అందుచే ప్రజా విజ్ఞానాన్ని పెంపొందించడంలో, వారిలో సాంఘిక, చైతన్యాన్ని, దేశభక్తిని, జాతీయభావాలను రగుల్కొల్పడంలో సాంఘిక, ఆర్థిక న్యాయం కోసంవారు పడుతున్న ఆవేదనను, జీవిత సంఘర్షణను చిత్రించడంలో, వారి వాస్తవిక జీవితాన్ని ప్రతిబింబించడంలో,అత్యంత శక్తివంతమైన సాధనాలు శ్రవ్య, దృశ్య ప్రసార సాధనాలే.

ప్రధాన మంత్రి, సమాచార మంత్రి విస్పష్టంగా చెప్పినట్లు దేశంలో జరుగుతున్న సామాజిక పరివర్తనను ప్రజల వాస్తవిక జీవితసమస్యలను ఇవిప్రతిబింబించే విధంగా ఉన్నవా? మన జాతీయ లక్ష్యాలైన లౌకిక ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని ప్రబోధించే విధంగా ఉంటున్నవా?

ఆకాశవాణిలో నేడు ప్రసారమౌతున్న వివిధ కార్యక్రమాలను ఈ గీటురాయితోచూస్తే ఎక్కువ కార్యక్రమాలు అట్టి లక్ష్య సాధనకు భిన్నంగా ఉంటున్నాయి అనేక పెడధోరణుల ప్రభావానికి లోనవుతున్నాయి. లౌకిక ప్రజాస్వామ్యం, సోషలిజం భావాలకు బదులు మత విశ్వాసాలను,వర్ణాశ్రమ ధర్మాలను ఛాందసత్వాలను, మూఢ నమ్మకాలను, ప్రస్తుత అసమాన ఆర్థిక, సాంఘిక వ్యవస్థను బలపర్చే భావాలను నూరిపోస్తున్నాయి.

నవసమాజ నిర్మాణానికి అవసరమైన సాంస్కృతిక పునరుజ్జీవన, పురోగమన భావాల బదులు, తిరోగమన భావాలను అనునిత్యం వెదజల్లుతున్నాయి యథాతథ వ్యవస్థను పదికాలాలపాటు పదిలపరిచే ప్రతీప ధోరణులనే ప్రతిబింబించుతున్నాయి.

ఆకాశవాణి, నేడు దేశంలో జరుగుతున్న సామాజిక పరివర్తనతో నిమిత్తంలేని, సామాజిక వాస్తవికతతో సంబంధం లేని "ఆకాశ హర్మ్య సాంస్కృతిక సంస్థ"కాదు. ప్రజాతంత్ర పురోగతికి,సామాజికపరివర్తనకు,జాతీయ పునరుజ్జీవనకు దోహదం చేయవలసిన అత్యంత శక్తి సమన్వితమైన ప్రభుత్వ సాధనం.

ప్రధాని ప్రకటించిన లక్ష్యాల కనుగుణ్యంగా ఆకాశవాణి కార్యక్రమాల స్వభావంలో మౌలికమైనమార్పులు వెంటనేతీసుకురావాలనీ, ఈ విషయంలో కేంద్ర సమాచార మంత్రి తగు నిర్దిష్ట చర్యలు తీసుకుంటారని ఆశించుతున్నాం.

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి 334 కోట్లు

కేంద్రమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ వెల్లడి

బెంగుళూరు, సెప్టెంబరు 10

తరచుగా అనావృష్టికి గురయ్యే ప్రాంతాల అభివృద్ధికి అయిదవ ప్రణాళికలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రు 334 కోట్లు ఖర్చు చేయనున్నాయని కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడిక్కడ తెలియజేశారు.

వీలైనంత త్వరగా వనరులను వినియోగించుకొనటం ద్వారా అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి పథకం లక్ష్యాలను సాధించవచ్చునని ఆయన తెలియజేశారు

వివిధ రాష్ట్రాల డి పి వి పి శాఖల అధిపతుల వర్క్ షాప్ ను ఆయన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా తెలియజేశారు వర్క్ షాపు అయిదురోజులపాటు జరుగుతుంది

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి పథకాలను అమలు చేయటంలో అధికారుల ఆలోచనా ధోరణిలో మౌలికమైన మార్పు రావాలని ఈ పథకంపట్ల ప్రజలలో గుణాత్మకమైన మార్పురావాలని కూడా అయన ఈ పథకం అమలు విషయంలో మహారాష్ట్ర అనుసరించిన పద్ధతిని యితర రాష్ట్రాలు కూడా అనుసరించ గలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ పథకాన్ని పూర్తిచేయటానికి పెద్ద ఎత్తున నిధులు అవసరమని ఆయితే ప్రస్తుత పరిస్థితులలో తగినన్ని నిధులు లభించడం లేదని చెప్పారు దేశంలో 13 రాష్ట్రాల లోని 74జిల్లాలతోపాటు యీ పథకం అమలు చేయవలసి వుందని అన్నారు.

గుంటూరులో ఇద్దరు డాక్టర్ల అరెస్టు

బాలికను మానభంగం చేయ యత్నించినందుకు

హైదరాబాద్, సెప్టెంబరు 10

గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 14 సంవత్సరాల బాలికను మానభంగం చేయటానికి ప్రయత్నించిన ఇద్దరు డాక్టర్లను పోలీసులు నిన్న అరెస్టు చేశారని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయం నుండి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది

9 వ తరగతి చదువుకుంటున్న ఆ బాలిక కేకలువేసి, కన్సల్టేషన్ రూమ్ నుండి ఎలాగోలాగా బయటపడగలిగిందని పోలీసులు తెలియచేశారు

సాదత్ పై హత్యాయత్నం

ఇద్దరు అంగరక్షకుల కాల్చివేత

లండన్, సెప్టెంబరు 10

అలెగ్జాండ్రియాలోని అధ్యక్ష కార్యాలయంవద్ద ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ తనపై జరిగిన హత్యా ప్రయత్నంనుండి తప్పించుకున్నారు.

"వాయిస్ అఫ్ పాలస్తీన్" రేడియో బాగ్దాద్ నెట్వర్క్ ఈ విషయం వెల్లడించినట్లు బి బి సి పేర్కొంది

హత్యా ప్రయత్నం సందర్భంగా సాదత్ అంగరక్షకు లిద్దరు కాల్చివేయబడ్డారని ఆ సంక్షిప్త సమాచారం తెలిపింది. ఇతర వివరాలేమీ అందలేదు,

బస్సు ప్రమాదంలో నలుగురి మృతి

జమ్మూ, సెప్టెంబరు 10

ఇక్కడకు పదకిలోమీటర్ల సమీపంలో నున్న రియసివద్ద నేడు ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించారు మరో 15 మంది గాయపడ్డారు.

రియసికి వెళ్ళవలసిన బస్సు ఒక మలుపు తిరుగుతుండగా రోడ్డుప్రక్క నగల లోయలో పడిపోయినట్లు ఇక్కడి పోలీస్ ప్రధానకార్యాలయాని కందిన సమాచారం తెలిపింది

గాయపడిన వారికి రియసి ఆస్పత్రిలో చేర్పించారు ఉదంపూర్ డిప్యూటీ కమిషనర్ ప్రమాదం జరిగినచోటకు బయలుదేరి వెళ్ళారు.

అత్యవసర పరిస్థితిపట్ల పలుదేశాల సదవగాహన

విదేశాంగమంత్రి శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

భారత ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి దారితీసిన పరిస్థితులపట్ల పశ్చిమ దేశాలు, చైనా తప్ప ప్రపంచంలో అత్యధిక దేశాలు సదవగాహన చూపాయని విదేశాంగమంత్రి శ్రీ చావన్ నేడిక్కడ అన్నారు

తన మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంలో ఆయన ప్రసంగించారు. పశ్చిమదేశాల్లోకూడా ప్రభుత్వాలు సహనం వహించినప్పటికీ ప్రచార సాధనాలు భారత్ ను తీవ్రంగా విమర్శిస్తున్నాయి కొన్నిసార్లు ఈ ప్రచారం విద్వేషపూరితంగా, నిందా పూర్వకంగా ఉందన్నారు.

అలీనదేశాలు, మొత్తం సోషలిస్టుదేశాలు ఆఫ్రో ఆసియాదేశాలలో అత్యధికం అత్యవసర పరిస్థితికి కారణాలను సానుకూలంగా అర్థం చేసుకున్నాయని చావన్ చెప్పినట్లు అభిజ్ఞ వర్గాల కథనం చైనా ప్రతివిషయానికీ భారత్ పై విమర్శలు చేస్తున్నప్పటికీ భారత్ సహనం వహిస్తోందన్నారు

అమెరికాతో సంబంధాలు

కొన్ని అంశాలపై విభేదాలున్నప్పటికీ భారత్ అమెరికాలు రెండూ సంబంధాల మెరుగుదలను వాంఛిస్తున్నాయి పరిపక్వమైన సంబంధమంటే ఇదేనని చావన్ అన్నారు

భారత్ అమెరికా సంయుక్త ఆర్థిక కమిషన్ రెండవ సమావేశం అక్టోబరు 6, 7 తేదీలలో వాషింగ్టన్ లో జరుగుతుంది. అప్పుడు ద్విపక్ష ఆర్థిక రాజకీయ సంబంధాలపై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ తో చర్చిస్తాను అని చావన్ చెప్పారు.

కాంబోడియాకు త్వరలో రాయబారి

కాంబోడియాకు త్వరలో రాయబారిని పంపేందుకు భారత్ ఎదురుచూస్తోందన్నారు

నాంఫెన్ కు సిహనౌక్ పునరాగమనాన్ని హర్షించారు హనోయ్ లో ఆయనతో భారత విదేశాంగ విధాన నిర్ణాయక కమిటీ అధ్యక్షులు శ్రీ పార్థసారథి ఫలప్రదమైన చర్చలు జరిపారన్నారు

కేరళ ప్రభుత్వంచే సహాయ నిధుల వసూలు

తిరువనంతపురం, సెప్టెంబర్ 9

బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో వరదలకు గురైనవారి సహాయ కార్యక్రమాలకుగానూ "బీహార్, ఒరిస్సా వరద బాధితుల సహాయ నిధి" అనే పేరుతో కేరళప్రభుత్వం నిధులను వసూలు చేస్తున్నది.

ఎన్నికల వివాదాల్లో కోర్టుల విచారణాధికారం తొలగింపుకు

పార్లమెంటుకు రాజ్యాంగ పరమైన అవరోధాలు లేవు

సుప్రీంకోర్టులో శ్రీ ఎ.కె. సేన్ వాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఎన్నికల వివాదాలకు సంబంధించిన నిర్ణయాన్ని చేసే అధికారాన్ని న్యాయస్థానాల నుండి తొలగించేందుకు పార్లమెంటుకు రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ న్యాయవాది శ్రీ ఎ కె సేన్ నేడు సుప్రీం కోర్టులో తెలియజేశారు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ యన్. రే అధ్యక్షతన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నికల కేసును విచారిస్తున్న 5గురు న్యాయమూర్తులుగల ప్రత్యేక బెంచీ ముందు శ్రీ సేన తన వాదనను కొనసాగిస్తూ పై విధంగా తెలియజేశారు.

ఎన్నికల వివాదాలకు సంబంధించిన నిర్ణయాలను చేయటానికి రాజ్యాంగం న్యాయస్థానాలకు జుడిషియల్ అధికారాలను ఎన్నడూ సంక్రమింపజేయలేదని శ్రీ సేన్ తెలిపారు, పార్లమెంటు ప్రజా ప్రాతినిధ్యం చట్టం ద్వారా న్యాయస్థానాలకు అధికారాలను యిచ్చిందని చెప్పారు.

ఎన్నికల వివాదాలకు సంబంధించిన నిర్ణయాలను చేసే అధికారాలను న్యాయస్థానాలకు పార్లమెంటు యివ్వగలిగినపుడు, ఆ అధికారాలను తొలగించటానికి పార్లమెంటుకు అధికారం వుందని చెప్పారు న్యాయస్థానాలకు అధికారాలను సంక్రమింపజేయటం లేదా ఉపసంహరించటానికి వెనుకటితేదనుండి అవి అమలులోకి వచ్చే విధంగా చేయటానికికూడా పార్లమెంటుకు అధికారం వుందని అన్నారు.

పార్లమెంటుకు జరిగిన ఎన్నికను ఏవిధంగా ఏ అథారిటీ ముందు సవాలు చేయాలి అన్న విషయాన్ని నిర్ణయించే అధికారాన్నికూడా 329 (బి) ఆర్టికల్ పార్లమెంటుకు కల్గించిందని అన్నారు.

రాజ్యాంగ సవరణ చెల్లుబాటుకు సంబంధించిన వాదనలతోపాటు ప్రధాన మంత్రి ఎన్నికలు రద్దుచేస్తూ అలహాబాద్ హైకోర్టు యిచ్చిన తీర్పులోని కారణాలను తరువాత ఆకారణాలకుసంబంధించిప్రజా ప్రాతినిధ్య చట్టానికి చేసినసవరణలనుకూడా ఈసందర్భంగా ప్రస్తావించడం జరిగింది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికను ఏ కారణాలపైన అయితే సవాలుచేశారో, ఆయాకారణాలన్నింటికి రాజ్యాంగ సవరణ వర్తిస్తుందోలేదో తెలియజేయాలని బెంచ్ న్యాయమూర్తులు శ్రీ సేన్ ను కోరింది

ఎన్నికలచట్టానికి పార్లమెంట్ చేసిన సవరణ ప్రధాని ఎన్నికను రద్దు చేయటానికి అలహాబాద్ హైకోర్టు పేర్కొన్న అన్ని అంశాలకు వర్తిస్తుందని శ్రీ సేన్ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ రాజ్ నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ జోక్యం చేసుకొని,రాజ్యాంగ సవరణ చెల్లుబాటు అవుతుందా లేదాఅన్న విషయానికే వాదనలను పరిమితం చేయాలని తొలుతఅంగీకరించటం జరిగిందని అన్నారు. ప్రధాని ఎన్నిక రద్దు చేస్తూ అలహాబాదు హైకోర్టు పేర్కొన్న అంశాలన్నింటికి ఎన్నికల చట్టానికిచేసిన సవరణ వర్తిస్తుందని శ్రీ సేన్ చేసిన వాదనను ఆయన సవాలు చేశారు ఇంకా అనేక అంశాలకు సవరణసువర్తింపచేయలేదని అన్నారు. ఒకవేళ ఎన్నికల చట్టం సవరణను యథాతథంగా ఆమోదించినప్పటికీ ప్రధాని ఎన్నిక చెల్లదని అన్నారు.

ప్రధానమంత్రి ఎన్నికను చెల్లుబాటుచేస్తూ పార్లమెంటు వినియోగించిన అధికార స్వభావాన్నిగురించి న్యాయమూర్తులప్రశ్నలకు శ్రీ సేన్ సమాధానం చెప్పారు. ఈ అధికారం న్యాయపరమైనది (జుడిషియల్, అయినప్పటికి ఎన్నికల వివాదంపై నిర్ణయాన్ని చేసే కర్తవ్యాన్నీ స్వీకరించినపుడు, జుడిషియల్ అధికారాన్ని లెజిస్లేటివ్ పద్ధతులలోనే వినియోగించుచుంటుందని అన్నారు.

గత రాజ్యాంగ చరిత్రను పూర్తిగా వివరించి, జుడిషియల్ అధికారాలను వినియోగించుకోవచ్చునా, సాధారణంగా అనుసరించే జుడిషియల్ పద్ధతులను లెజిస్లేచర్ అనుసరించవలదా లెజిస్లేచర్,జుడిషియల్అధికారాలను వినియోగించేటపుడు న్యాయస్థానాలు అనుసరించిన పద్ధతులను అనుసరించాలా లేదా అని న్యాయమూర్తులు ప్రశ్నించారు.

ఇందుకు న్యాయవాది శ్రీ సేన్ సమాధానం చెబుతూ జుడిషియల్ అధికారాలను వినియోగించే సంకున్స్వభావంపై యీ విషయాలు ఆధారపడి వుంటాయని, యిక్కడ లెజిస్లేచర్ జుడిషియల్ అధికారాలను వినియోగిస్తున్నది కనుక, న్యాయస్థానాలు అనుసరించే పద్ధతిని అనుసరించ నవసరంలేదని అన్నారు

చావన్ తో భూటాన్ రాజు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

భారతదేశంలో ఆరురోజులపాటు పర్యటించేందుకు నేడిక్కడికివచ్చిన భూటాన్ రాజు వాంగ్ చుక్ రాష్ట్రపతిభవన్ లో భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై. బి చావన్ ను కలుసుకొని ద్వైపాక్షిక ఆర్థిక, రాజకీయ సంబంధాలపై ప్రాథమిక చర్చలుజరిపారు.

రేపు ఆయన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరుపుతారు

అంతకుముందు ఢిల్లీ విమానాశ్రయంలో భూటాన్ రాజును ఉపరాష్ట్రపతి శ్రీ జెట్టి, విదేశాంగశాఖమంత్రి శ్రీ చావన్, విదేశాంగ శాఖకార్యదర్శి శ్రీ కేవల్ సింగ్, తదితరులు స్వాగతం చెప్పారు

రాజు వెంట ఆయన సోదరి, 14 మంది సభ్యులుగల ప్రతినిధివర్గం వుంది

డిగోగార్షియానుండి ప్రజల తరలింపుకు బ్రిటన్ పథకం?

బ్రిటిష్ విదేశీ కార్యాలయ ప్రతినిధి చెప్పినట్లు

వాషింగ్టన్ పోస్టు ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 10

1965 లో డిగోగార్షియాలో ముఖ్య ఉపాధి వనరుగవుండే కొబ్బరి ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని మూసివేయటంద్వారా అక్కడ ప్రజలు లేకుండా చేసినట్లు బ్రిటిష్ప్రభుత్వం ధృవీకరించింది.

డిగోగార్షియాలో సైనిక స్థావరం నిర్మించేందుకై వీలు కల్పించేందుకుగాను, అక్కడ నివసించే 1000 మంది ప్రజలను అక్కడినుండి ఖాళీ చేయించేందుకు యీచర్య తీసుకున్నట్లు విదేశాంగకార్యాలయ ప్రతినిధి ధృవీకరించినట్లు లండన్ నుంచి అందిన సమాచారాన్ని నేడు వాషింగ్టన్ పోస్టు ప్రకటించింది.

డిగోగార్షియాను ఖాళీ చేసి వచ్చిన ఆ ద్వీప వాసులకు మారిషస్ లో నివాస సౌకర్యాలు కల్పించినట్లు బకాపలోవి మారిషస్ అధికారులు అంగీకరించారు

డిగోగార్షియా నుండి వలసపోయినవారు మారిషస్ లో పునరావాసం ఏర్పరచుకోవడానికి 14 లక్షల డాలర్లు బ్రిటిష్ ప్రభుత్వం యిచ్చినట్లు తెలియజేసింది.

డిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావరం నిర్మించేందుకై, 1971 వ సంవత్సరం చివర, తమను డిగోగార్షియా నుండి బలవంతంగా అమెరికా ఎలా వెళ్ళగొట్టినదీ తెలుపుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి మారిషస్ లో తలదాచుకుంటున్న డిగోగార్షియా కాందిశీకులు ఒక పిటీషన్ సమర్పించుకోడంతో పై విషయం బయటపడింది. మారిషస్ లో తమకు సంతృప్తికరంగా పునరావాస సౌకర్యాలు కల్పించలేదనీ, అందుచేత తాము తమ దేశమైన డిగోగార్షియాకు తిరిగి వచ్చేస్తామనీ ఆ పిటీషన్ లో వారు తెలిపారు

డిగోగార్షియాలో కొబ్బరి ప్రాసెసింగ్ ఫాక్టరీని 1967 వరకు ఒకప్రైవేటు కంపెనీ నిర్వహిస్తూవుండేదనీ, అయితే ఆ దీవిలో సైనిక స్థావరం నిర్మించేందుకు వీలుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆ ఫాక్టరీని కొనుగోలు చేసిందనీ, బ్రిటిషు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చెప్పాడు డిగోగార్షియా నుండి మారిషస్ కు వలస వెళ్లిన కాందిశీకులను అనుమతి చేందేందుకు మారిషస్ ప్రభుత్వం 14 లక్షల డాలర్లు, దాగోస్ గ్రూప్ దీవులు 30లక్షల పౌండ్లు బ్రిటిషు ప్రభుత్వంవద్ద నుండి తీసుకున్నట్లు కూడా ఆ ప్రతినిధి తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలతొలగింపు

బొంబాయి,సెప్టెంబరు 10

బొంబాయిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించేందుకు, కొత్తగా ఇటువంటి ఆక్రమణలు జరుగకుండా చూచేందుకు ఒక కేంద్ర సంస్థను నెలకొల్పదలచినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్, బి. చావన్ నడిక్కడ చెప్పారు

పోలీసు' రెవెన్యూ, మున్సిపల్ శాఖలనుండి ఈ సంస్థకు సహాయపడతారని ఆయన చెప్పారు

ఒకవేళ ఆక్రమణలు జరిగితే అందుకు ప్రభుత్వ భూములను పరిరక్షించే అధికారులే బాధ్యత వహించాల్సి వుంటుంది రోడ్లు, ఫుట్ పాత్ లపై ఆక్రమణలను తొలగించవలసిందిగా బొంబాయి మున్సిపల్ కమిషనర్ ను కోరటం జరుగుతుంది అని ఆయన చెప్పారు

అధికారులపై విచారణ

పలుకుబడి గలిగిన వ్యవసాయదారులు ప్రభుత్వ అధికారులతో సహా 20 మందిపై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్ బి చవన్ తెలియచేశారు

షోలాపూర్ జిల్లాలో వీరు కుట్రపన్ని అక్రమంగా పన్నకొరు వ్యవసాయదారుల భూములను స్వాహా చేశారని ఆయన చెప్పారు.

సరోజినీదేవి కంటి ఆస్పత్రి సేవలకు రాష్ట్రపతి నివాళులు

హైదరాబాదు, సెప్టెంబరు 9

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే విస్తృత ప్రజానీకానికి సేవ చేస్తేనే, ఏ సంస్థ ప్రజలకు మహత్తర సేవ చేసినట్లు పరిగణించవాదని రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహమ్మద్ నేడిక్కడ చెప్పారు

స్థానిక సరోజినీదేవి ఆస్పత్రిలోని ఐ బ్యాంకును గురించి ప్రజలలో ప్రచారం చేసేందుకుకై ఏర్పాటు చేయబడిన ఉత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో 7 లక్షల మందికి నేత్రపరీక్ష చేసి, 70వేలమందికికన్ను ఆపరేషన్ చేయటంద్వారా ఆసుపత్రి చేసిన సేవలను ఆయన ప్రశంసించాడు.

సరోజినీదేవి ఆసుపత్రి చేసిన సేవలను, ఆ ఆసుపత్రిసూపరింటెండెంటు డాక్టర్ పి శివారెడ్డి చేసిన సేవలను వివిధ సంస్థలు, ఆసుపత్రులు ఉదాహరణగా తీసుకోవలసిందిగా ఆయన సలహా యిచ్చారు

ఇంకా ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కళ్ల ఆపరేషన్ శిబిర కార్యక్రమాలు నిర్వహించేటట్లు కంటి వ్యాధుల చికిత్సలో ఆసుపత్రి యింకా అభివృద్ధిచెందేట్లు ప్రభుత్వం కృతనిశ్చయంతో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు చెప్పారు

అన్ని ఆసుపత్రులలోను చనిపోయిన వ్యక్తుల కంటి పాపలను నిర్బంధంగా తొలగించేందుకు వీలుగా ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసుకురావాలని డాక్టర్ శివారెడ్డి సూచించారు పై ప్రతిపాదనను ప్రభుత్వం గట్టిగా పరిశీలిస్తుందని ఆరోగ్య మంత్రి శ్రీ రాజమల్లు చెప్పారు

సరోజినీదేవి ఆసుపత్రిలో ఐ బ్యాంకు 100 కంటిపాపలను రోగులకు అమర్చిందనీ యింకా 406 మంది గుడ్డివారు వెయిటింగ్ జాబితాలో వున్నారనీ చెప్పారు.

ఇంతవరకు 2500 మంది తమ నేత్రాలు దానంచెయ్యడానికి ముందుకువచ్చారని తెలిపారు.

సరోజినీదేవి ఆసుపత్రి ఇ యస్. టి ఆసుపత్రిగా 19 వ సంవత్సరంలో ప్రారంభించబడింది. 1961 లో ఇ ఎస్ టి విభాగం ప్రత్యేక ఆసుపత్రికి తరలించబడింది

చెడిపోయిన కంటిగ్రుడ్డు తొలగించి, కొత్త పాపను పెట్టేందుకై ఆపరేషన నిమిత్తం వేరే వార్డు నిర్మాణానికి టి. ఎల్. కపాడియా ధర్మసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ధీరజ్ లాల్ కపాడియా రు 70 వేలు విరాళం యిచ్చారు, మరొక వితరణశీలి శ్రీ జి పుల్లారెడ్డి రు 25 వేలు విరాళం యిచ్చారు

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ యస్. ఓబులరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఆర్థిక కార్యక్రమం అమలుద్వారా ఫాసిస్టుశక్తులకు ప్రతిఘటన

నెల్లూరు జిల్లా సదస్సులో పలువురి వక్తల ఉద్ఘాటన

నెల్లూరు, సెప్టెంబరు 10

ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచటం ద్వారా సమైక్యంగా ఫాసిస్టు శక్తులను ఓడించాలని యిక్కడ జరిగిన జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సదస్సులో ప్రసంగిస్తూ పలువురు వక్తలు పేర్కొన్నారు

ఈనెల7 వ తేదీన కో ఆపరేటివ్ సెంట్రల్ ఆవరణలో జరిగిన యీ సదస్సుకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు, సదస్సు ప్రారంభంలో కన్వీనర్ శ్రీ వి అనంత రామయ్య ఆహ్వానితులను స్వాగతం చెబుతూ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించేందుకుసదస్సు ఏర్పాటు చేయబడిందన్నారు.

సదస్సును రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి, రాష్ట్రశాంతి, సంఘీభావ సంఘం అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభిస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని సకాలంలో పసిపెట్టారని అన్నారు. ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేందుకు దోహదం చేస్తుందని ఆయనన్నారు.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల్లో అమెరికా సామ్రాజ్యవాదం అస్థిరత్వం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నదని శ్రీ నరసారెడ్డి విమర్శించారు.

మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరచటం ద్వారా ఫాసిస్టుశక్తుల సవాల్ ను ఎదుర్కోవాలని చెప్పారు.

ఎ ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ యం పట్టాభిరామిరెడ్డి ఉపన్యసిస్తూ ఆర్ యస్ యస్, జనసంఘ్ తదితర సంస్థలు హిందూ మతోన్మాదాన్ని, ఫాసిస్టుధోరణులను రెచ్చగొడుతున్నాయని అన్నారు. కార్మికవర్గం కార్యాచరణ ద్వారా భూస్వాములు గుత్త పెట్టుబడిదారుల ఆధిపత్యాన్ని తొలగించాలని ఆయన పేర్కొన్నారు

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఆర్. సుందరరావు మాటాడుతూ ఆర్థిక కార్యక్రమం అమలుకు అఖిలపక్షకమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు ఆర్థిక కార్యక్రమం అమలుకు కట్టుబడివున్న అధికారులనే బాధ్యులుగా నియమించాలని ఆయన కోరారు

భారత్ - జి డి. ఆర్ మిత్రమండలి కార్యదర్శి శ్రీకె పురుషోత్తమరావు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమంలో అన్ని పార్టీలు వ్యక్తులు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

సదస్సులో శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, పి చెంచు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇస్కస్, అధ్యక్షులు డాక్టర్ సి. యం శాస్త్రి వందన సమర్పణతో సదస్సు ముగిసింది సదస్సులో వివిధ తరగతులకుచెందిన ప్రజలు మేధావులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు

నాన్ జర్నలిస్టుల వేజ్ బోర్డుసమావేశం

ఈ నెల 20 న

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

పత్రికా పరిశ్రమలోని నాన్ జర్నలిస్టు ఉద్యోగులకై నియమించబడిన వేతన సంఘం ప్రప్రథమ సమావేశం ఈ నెల 20 న బొంబాయిలో జరుగనున్నట్లు అధికారికంగా తెలియజేయబడింది

తాత్కాలిక భృతి యివ్వాలన్న కార్మికుల అభ్యర్థనపై ప్రాథమికచర్చలు జరుగుతాయని భావిస్తున్నారు

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ డి జి పాలేకర్ అధ్యక్షతన జూన్ లో నియమించబడ్డ ఈ సంఘంలో కార్మిక ప్రతినిధులుగా శ్రీయుతులు యస్ వై కొల్హాట్కార్ కె యుత్ కపూర్ లు, యజమానుల తరపున శ్రీయుతులు సంతోష్ నాథ్, కె యస్ దేశపాండే ఇండిపెండెంట్ సభ్యులుగా ఐ యస్ టి యు. సి అధ్యక్షులు శ్రీ బి సి భగవతి, శ్రీ ఆర్ సి దత్ (కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి) వున్నారు

ప్రధాన మంత్రితో హితేంద్ర దేశాయ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

గుజరాత్ నాయకులు శ్రీ హితేంద్ర దేశాయ్ నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో గంటసేపు చర్చలు జరిపారు రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై వారు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది

లక్ష్మీపురం హరిజనులపై భూస్వాముల బెదిరింపులు

నర్సారావుపేట, సెప్టెంబరు 11

నివేశనస్థలాలు కేటాయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారని, అత్యాచారాలకు పాల్పడిన భూస్వాములపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ నర్సారావుపేట తాలూకా కాకాని శివారు లక్ష్మీపురం గ్రామ హరిజనులు యీ రోజు గుంటూరుజిల్లా కలెక్టర్ పి ఎకు మెమోరాండం సమర్పించారు

ఈ విషయమై ఒకటి రెండురోజులలో విచారించి తక్షణం చర్యలు తీసుకోవటం జరుగుతుందని డి ఆర్ వో. హామీ నిచ్చారు

ఇండ్లులేక రోడ్డు మార్జిన్ లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న 40 హరిజన కుటుంబాలు ఇండ్ల స్థలాలు కేటాయించవలసిందిగా జిల్లా సంక్షేమశాఖాధికారికి గతనెలలో విజ్ఞప్తి పంపుకున్నమీదట భూమి వివరాలను పంపవలసిందిగా నర్సారావుపేట తాసిల్దార్, పంచాయితీసమితివారికి లేఖలు వ్రాశారు

లేఖలు రాసిన విషయం తెలిసిన హరిజనులు ఇండ్లు నిర్మించుకునేందుకు అనువుగా వున్నదని భావించిన భూమిని తెలియచేశారు.

ఈ విషయం తెలుసుకున్న ఆ భూమిగల భూస్వామి మరికొంతమంది భూస్వాములను కూడగట్టుకుని హరిజనులను బెదిరించారు అంతటితో ఆగక యీనెల 7 వ తేదీన హరిజనులైన శ్రీ వక్కలగడ్డ ఆంజనేయులు, శ్రీ లింగాలకొండయ్యలను భూస్వాములునిర్బంధించికొన్ని కాగితాలపై సంతకాలుచేయించుకున్నారు అదేరోజు మరికొంతమంది హరిజన సాగుదార్లను బేదఖల్ చేస్తామని భూస్వాములు బెదిరించారు గ్రామం నుండి తరిమి వేస్తామని బెదిరించి మరికొందరి నుండి సంతకాలు చేయించుకున్నారు.

ఈ ఘటనల అనంతరం భూస్వాములు అఘాయిత్యాలు చేస్తారని భయపడిన హరిజన కుటుంబాలు యీ రోజు కలెక్టర్ పి ఎ కు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాయి. దోషులను శిక్షించి, భూములను కేటాయించ వలసిందిగా వారు ఆ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు

సెక్సు చిత్రాలపట్ల నిర్దాక్షిణ్య వైఖరి

మద్రాసు, సెప్టెంబరు 10

సెక్సు, హింసా ప్రవృత్తులను రేపగొట్టే చిత్రాలపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించటం జరుగుతుందని, అవసరమైయితే నిషేధించటం కూడా జరుగుతుందని కేంద్ర సమాచార, ప్రసారశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి సి శుక్లా హెచ్చరించారు

ఇటీవల సినీ నిర్మాతల ప్రతినిధివర్గానికి శ్రీ శుక్లా పై విధంగా చెప్పారని ప్రతినిధి వర్గ సభ్యులైన శ్రీ సుందరలాల్ నహతా నేడిక్కడ అన్నారు.

అటువంటి భాగాలున్న చిత్రాలను సవరించుకోవలసిందిగా నిర్మాతలకు శ్రీ శుక్లా సూచించారని శ్రీ నహతా అన్నారు.

సెన్సార్ నిబంధనలలో కొన్నింటిని సవరించేందుకు శ్రీ శుక్లా అంగీకరించారని శ్రీ నహతా తెలిపారు

భారతదేశంలో తయారైన సినిమాలకు, విదేశాల నుండి దిగుమతి చేసుకునే సినిమాలకు సంబంధించి సెన్సారింగ్ లో ఎటువంటి వివక్షత వుండదు.

రు 1 77 కోట్ల విలువ చేసే ముడి ఫిలిమ్ దిగుమతికై వెన్సుకు తమ మంత్రిత్వశాఖ సిఫార్సు చేసిందని కూడ శ్రీ శుక్లా తెలిపినట్లు ఆయనన్నారు.

శ్రీ వై. వి.కృష్ణారావు సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 10

సుంకర సత్యనారాయణ మృతికి విశాలాంధ్ర విజ్ఞాన సమితి, ప్రదేశ్ రైతు సంఘం తరఫున శ్రీ వై. వి. కృష్ణారావు ఒక ప్రకటనతో సంతాపం తెలిపారు

శ్రీ సుంకర జాతీయ ఉద్యమంలో పాల్గొన్న నిష్కళంక దేశభక్తుడని తమ ప్రకటనలో పేర్కొన్నారు, ఆయన మృతి అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు ఆయనకుటుంబసభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

రైల్వే వర్కర్స్ డివిజనల్ కమిటీ

విజయవాడ, సెప్టెంబరు 8

సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్సు యూనియన్ సదస్సు శ్రీ ఎ. హెచ్ శివరామశర్మ అధ్యక్షుడిగా, శ్రీ సి దేశింగి రాజు కార్యదర్శిగా డివిజనల్ కమిటీని ఎన్నుకొన్నది

ఉపాధ్యక్షుడిగా శ్రీ కె. ఆర్. కె రెడ్డి సహాయ కార్యదర్శిగా శ్రీ ఎ.వి.ఆర్. శర్మ, కోశాధికారిగా శ్రీ యస్. కనకయ్యలు ఎన్నికయ్యారు.

భారతి మండపానికి రాష్ట్ర ప్రభుత్వ సాయం

శ్రీ కరుణానిధి హామీ

మద్రాసు, సెప్టెంబరు 11

మద్రాసు నగరంలో సుప్రసిద్ధ తమిళ కవి కి. శే. సుబ్రహ్మణ్య భారతి పేరిట నిర్మించ తలపెట్టిన భారతి మండపానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం యిస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి యిక్కడ చెప్పారు

భారతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రజలిచ్చిన విరాళాలు పోను యింకా ఎంత అవసరమైతే అంత రాష్ట్ర ప్రభుత్వం యిస్తుందని ఆయన అన్నారు

తమిళనాడు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ శివజ్ఞానగ్రామణి అధ్యక్షత వహించిన ఈ సభలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి ఆర్ గోపాలకృష్ణన్ పాల్గొన్నారు.

అంగారకగ్రహంకు వైకింగ్ - 2 ప్రయోగం

కేప్ కానావెరల్ (ఫ్లోరిడా), సెప్టెంబర్ 10

అంగారకగ్రహంపై జీవరాసి ఉనికి ఉన్నదేమో తెలుసుకునే పరిశోధనలలో భాగంగా అమెరికా నిన్న వైకింగ్"2 అంతరిక్ష నౌకను ప్రయోగించింది

ఈ అంతరిక్ష నౌక పరిశోధనలు ప్రారంభించేందుకు 1976 ఆగస్టు 7 వ తేదీనాటికి అంగారక గ్రహాన్ని చేరుకుంటుంది

ఆగస్టు 20న ప్రయోగించిన వైకింగ్-1 1976 జులై 4 కి అంగారక గ్రహాన్ని చేరుకుంటుంది కొన్ని సాంకేతిక లోపాల కారణంగా సెప్టెంబరు 1న ప్రయోగించవలసిన వైకింగ్-2 నిన్న ప్రయోగించారు

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రసమితి సమావేశం విజయవాడలో సెప్టెంబర్ 13, 14 తేదీల్లో జరుగుతుంది

* * *

ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ అగ్రికల్చరల్ అధికారుల సమావేశం సెప్టెంబర్ 14 న హైదరాబాద్ గాంధీభవన్ లో జరుగుతుంది ముఖ్యమంత్రి సమావేశాన్ని ప్రారంభిస్తారు

బాపట్ల లలిత కళా కేంద్రం ఆధ్వర్యాన సెప్టెంబర్ 12వ తేదీన అగ్రికల్చరల్ కాలేజీ ఆవరణలో బాపు చిత్రకళా ప్రదర్శన ప్రారంభమవుతుంది 14 వ తేదీవరకు ప్రదర్శన వుంటుంది


“ఇద్దరూ ఇద్దరే” చిత్రంలో కృష్ణంరాజు మంజుల

'ఖైదీ' చిత్రంలో లీనా

రక్తసంబంధాలు దర్శకునితో గోష్ఠి

కేవలం వినోదమే ప్రధానంగా 'రక్తసంబంధాలు' చిత్రాన్ని రూపొందించామని ఆ చిత్ర దర్శకులు శ్రీ మల్లికార్జునరావు చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ లోని ఆంధ్రఫిలిం ఛాంబర్ హాలులో జరిగిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు

ఆర్టుఫిలింకి, కమర్షియల్ ఫిలింకి చాలా తేడా వుందని ప్రస్తుత వాతావరణంలో నిర్మాతలు పెట్టుబడిని రాబట్టటాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకొనకపోతే పరిశ్రమే వుండని పరిస్థితి ఏర్పడుతుందన్నారు శ్రీ మల్లికార్జునరావు

శ్రీఫిలింస్ మేనేజరు శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పగా శ్రీ వీరాజీ అధ్యక్షత వహించిన యీ కార్యక్రమంలో ఫైనాన్షియల్ శ్రీ సాతప్పన్ కూడా పాల్గొన్నారు. నవయుగ ఫిలింస్ జనరల్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ నరసయ్య 'సినిమా పరిశ్రమ-అనుభవాల రాజకీయం' అనే అంశంపై ఒక పత్రం సమర్పించారు.

శ్రీయుతులు కొమ్మూరి వేణుగోపాలరావు రెంటాల, జగదీశ్ కొడాలి ఆదిశేషయ్య, పి వెంకట్రావు, శ్రీమతులు యిచటూరి సరోజినీ, ఝాన్సీ అతిథులు చిత్రంలోని విశేషాలు, యితర చలనచిత్ర పరిశ్రమ బాగుకు సూచనలు ముచ్చటించారు. చిత్రానికి సంబంధించి, కొన్ని ప్రశ్నలకు శ్రీ మల్లికార్జునరావు సమాధానాలిచ్చారు. శ్రీ నరసయ్య వందన సమర్పణ చేశారు.

గజానన పిక్చర్స్

సంసారం, సంతానం, సంకల్పం, దాసి, తోబుట్టువులు నుంచి సంచలనాత్మక శతదినోత్సవ చిత్రాలను దర్శకత్వంవహించి ఆంధ్ర ప్రేక్షకులకు అందించి, ఇటు పరిశ్రమలోను, అటు ప్రేక్షకులలోను మన్ననలందుకున్న సి. వి. రంగనాథ్‌దాస్ బి. ఏ. దర్శకత్వంలో మరో అణిముత్యం గజానన పిక్చర్స్‌వారి మొదటి చిత్రం

అపాధ్యుడు, అఖండుడు వంటి చక్కటి చిత్రాలు నిర్మించిన కే. శే. నెల్లూరు కాంతారావు సోదరుని కుమారుడైన ఎస్. పుష్పరాజ్ నిర్మిస్తున్న యీ చిత్రంలో వాణిశ్రీ, రామకృష్ణ, సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ మొదలగువారు కలరు.

ఈ చిత్రానికి మాటలు అప్పలాచారి సమకూర్చగా, పాటలు కొసరాజు, అనిసెట్టి, అప్పలాచార్య వ్రాస్తున్నారు. సంగీతం రామ పు: కథ—నిర్మాత. ఎస్. పుష్పరాజ్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం - సి. వి. రంగనాథ్ దాస్. బి ఏ.

సెప్టెంబర్ పదిహేనవ తేదీగోగా నాలుగు పాటలు రికార్డు చేసి సెప్టెంబరు నెల్ఖారున షూటింగ్ ప్రారంభిస్తారు

సినిమా

చిత్ర సమీక్ష

తూఫాన్

ఓ రాజు, రాణి వారి కొడుకు, సూరజ్ మంత్రి (జీవన్) ప్రజలను హింసించడం సహించలేకతిరగబడిన బల్బీర్‌సింగ్ కొడుకు బాదల్‌ను చంపిస్తాడు బల్బీర్ సింగ్ ఎసి వాడైన రాజకుమారు నెత్తుకుపోయి బాదల్ పేరుతో పెంచి పెద్దవాణ్ని చేస్తాడు.

బాదల్ 'తూఫాన్'అనే పేరుతో ముసుగు వీరుడుగా ఆ ప్రదేశాల్లో వున్నవారికి గాయపడుతూ వుంటాడు గ్రామంలోని పెద్దకుమార్తె జ్యోతిపై మంత్రి కొడుకు దీపక్ అత్యాచారం చేయగా, ఆ కక్ష సాధిస్తాడు పెంచిన తల్లి ఇచ్చిన లాకెట్ చూసి రాజు, రాణి తమ కొడుకే అని బాదల్‌ను ఆదరిస్తారు. యిది తెలిసిన మంత్రి రాజకుమారుని చంపించబోయి తన కొడుకునే చంపుకొని తాను కూడా తన దుర్మార్గానికి బలి అవుతాడు. రాకుమారుడు తాను ప్రేమించిన బర్ఖా (ప్రియదర్శిని) పెళ్ళిచేసుకొని పట్టాభిషిక్తుడౌతాడు.

సర్గమ్ పిక్చర్స్ బ్యానర్ క్రింద తారాచంద్ బర్జాత్యా ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన ఖరీ జానపద చిత్రం. కథ పాతదే కాని చిత్రం నిర్మించిన తీరు అట్టహాసంగావుంది

ప్రియదర్శిని, విక్రమ్ నాయక్ నాయకీ, నాయకులుగా మంచి తరాకీగా నటించారు. జైరాజ్, ఊర్మిళ భట్, జగదీప్, త్రిలోక్ కపూర్ మున్నగువారు కూడా నటించిన ఈచిత్రానికి కేదార్‌కపూర్ దర్శకుడు సంగీతం రవీంద్రజైన్, రాజశ్రీ పిక్చర్స్, ప్రైవేట్ లిమిటెడ్ వారు విడుదల చేశారు.

'పడుచుపిల్ల పగటిదొంగలు' చిత్రంలో హలం

పడుచుపిల్ల పగటి దొంగలు

తనకు ద్రోహంచేసిన వారిపై ప్రతీకారానికి పూనుకొని అడ్డపడినవారిని ఒక ఊపు ఊపి- పిస్టల్‌తోనేమి, కత్తుంతోనేమి గుర్రంపై స్వారీచేస్తూ వెస్ట్రన్ చిత్రాలలోని 'కౌబాయ్' లా నటించింది జ్యోతిలక్ష్మి, హలం, బొంబాయి తార జయశ్రీ టి ల నాట్యాలు చేసిన ఈ చిత్రానికి విజయ్ డైరెక్టు చేశారు. అనిసెట్టి రచన.

ఆంధ్రలో చిత్రాలయ ఫిలింస్ విడుదల.

'దో ఘూట్' చిత్రంలో మౌసమీఛటర్జీ, ప్రాణ్

దో ఘూట్

మౌసమి ఛటర్జీ, ప్రేమ్ చోప్రా, వినోద్ మెహ్రా అరుణా ఇరానీ, కామినీ కౌశల్, అజిత్, ప్రాణ్, తివారి, మున్నగువారితో ఫిలిం నగర్ వారు జితూఠాకూర్ దర్శకత్వంలో నిర్మించిన పంచరంగుల చిత్రం దోఘూట్ పగలతా ఆగ్రహావేశంతో ఊగిపోతూ రాత్రి కాస్త సీస్సాగి చల్లబడే పెద్దమనిషి దగ్గర తన బ్రతుకు తెరువుకోసం రెండే రెండు అబద్ధాలాడిన వంచన కథ యిది. ఆ అబద్ధాల పరిణామకథే యిది శంకర్ జైకిషన్‌ల సంగీతం ఆంధ్రలో ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా అతిత్వరలో విడుదల.

'కామశాస్త్ర' చిత్రంలో హెలెన్

షోలే

కోటిరూపాయలు ఖర్చుపెట్టిబెంగళూరు దగ్గర సిప్పీనగర్ నిర్మించిన హిందీ చిత్రరంగంలోని అయిదుగురు హీరోలను హీరోయిన్లను ఇంకా అనేకమంది నటీనటులను ఎన్నుకొని రమేష్ సిప్పీ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన 70 యం.యం. స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్ చిత్రం షోలే.

కుటుంబాన్ని ఒక విధవరాలైన కోడలు మినహా- తన చేతులుసహా నరికి చిత్రవధ చేసిపారిపోయిన బందిపోటుదొంగగబ్బార్‌ను బైను సజీవంగా తెచ్చి తనముందు నిలబెట్టమని ఠాకూర్ బలదేవ్‌సింగ్ (సంజీవ కుమార్) ఇద్దరు గూండాలాంటివాళ్ళని - మీరూ, జైలను) ధర్మేంద్ర, అమితాబ్‌లను నియోగిస్తాడు.

మీరూ టాంగావాలి (హేమమాలిని)ని ప్రేమిస్తాడు. జయ్ రాధాని విధవ కోడల్ని (జయభాదురి) ప్రేమించి. తిరిగి రాగానే పెండ్లాడతానంటాడు ఇద్దరూ గబ్బార్ అంజాద్‌ఖాన్)తో పోరాటానికి వెళ్ళి తిరిగి వస్తారా? ఠాకూర్‌కనిపిస్తుందా? ఇవిషోలే క్లైమాక్స్‌లో తేలే అంశాలు.

సత్యేన్‌కప్పు, ఎ కె హంగల్, ఇఫ్తేకర్ హెలెన్, జలాల్, అఘా, అస్రానిలు కూడా నటించిన ఈ చిత్రానికి ఆర్ డి బర్మన్ సంగీత దర్శకుడు. కథ సలీంజావెద్

రాజశ్రీపిక్చర్సుప్రైవేటు లి ద్వారా ఆంధ్రలో విడుదల

'కోటివిద్యలు కూటికొరకే' చిత్రంలో నగేష్, లక్ష్మి

పొంగా పండిట్

పూర్వాచార సంప్రదాయాల ప్రకారం గురుకులంలో చదువుకున్న భగవతికి ఆధునిక నాగరికతా విలాసాల మధ్య పెరిగిన పార్వతికి - చిన్ననాడు పెళ్ళి అయినా పెద్దలైన తర్వాత పొత్తు కుదరలేదు.

ఈ పిలకయ్యా నాకు వద్దంది. భోగ్గా పెరిగిన పార్వతి - పామేలాగా మారి. గౌరవ ప్రతిష్ఠలు నిలుపుకోడానికి ఎలాగైనా భార్యను తీసుకువస్తానని బయలుదేరిన భగవతి - ఏంచేశాడు? ఇద్దరు ఏకమైనారా?

అదే అమర్‌ఛాయావారు క్రొత్త తార నీతా మెహతా, రణధీర్‌కపూర్, డేవిడెన్ జోంగ్‌పా, ప్రేమనారాయణ్, నిరుపరాయ్, రంజిత్, సులోచన, అర్చనా చౌదరి,డాక్టర్ శ్రీరామ్‌లాగూ మున్నగువారితో నిర్మించిన పొంగా పండిట్ కథ.

కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం ప్రయాగ్ రాజ్, సంగీతం-లక్ష్మీకాంత్ ప్యారేలాల్, ఆంధ్రలో విడుదల వెరైటీ పిక్చర్స్‌ద్వారా.

బడతీకానామ్ దాడీ

ఒక కోటీశ్వరుడు తన ఆస్తిలో విశేషభాగం బాగా గడ్డం పెంచుకొన్న వాడికిస్తానంటాడు. అందరూ గడ్డాలు పెంచేశారు. పోటీలు పడి - ఒకరి గడ్డాలొకరు కత్తిరించుకొన్నారు. చివరికి ఫైనల్స్‌లో మిస్టర్ జిప్పి, ఖర్గసింగ్‌లా మిగిలారు? వారిలో ఎవరికి ఆ డబ్బుదక్కింది.

కిశోర్‌కుమార్‌తానే కథ, స్క్రీన్‌ప్లే వ్రాసి, డైరెక్టుచేసి ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన యీ నవ్వుల తోటలో ఐ. ఎస్. జోహారు, నితార్, అమిత్‌కుమార్, కె.ఎన్. సింగ్, అన్వర్‌హుస్సేన్, బప్పిలాహిరి, బిందు మున్నగువారు నటించారు. నవరంగ్ మూవీస్ ద్వారా ఆంధ్రలో విడుదల


శ్రీ జయవాణీ ఆర్ట్స 'అదృష్టవంతులు' షూటింగు ప్రారంభం రోజున నటులు చలం, దేవదాస్ (ఓ సీతకథ ఫేం) లతో నిర్వాహకుడు జి వి. తిరుపతినాయుడు, నిర్మాత : జాగర్లమూడి జగదీశ్ కృష్ణప్రసాద్

పశ్చిమగోదావరి జిల్లా వార్తలు

ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమ సన్నాహక కమిటీ నిర్మాణం

ఏలూరు, సెప్టెంబరు 8

పశ్చిమ గోదావరిజిల్లా శాంతి-సంఘీభావ సంఘం భారత - సోవియట్ సాంస్కృతిక సంఘాల సంయుక్త అధ్వర్యాన ఏలూరులో గతనెల 31 న జిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ జరిగింది ప్రదేశ్ ఫాసిస్టు వ్యతిరేక మహాసభ అంతర్జాతీయ మహాసభను జయప్రదం చేయడానికై అగణిత సంఖ్యలో ప్రజానీకం పాల్గొనేందుకు తీసికోవలసిన కార్యక్రమం నిర్వహించుటకొరకు సన్నాహక కమిటీని జిల్లా స్థాయిలో మహాసభ ఏర్పాటు చేసింది.

ఈ క్రిందివారు ఆ కమిటీలో సభ్యులు: శ్రీయుతులు నూతులపాటి శ్రీహరిరావు (కన్వీనర్), పి. హెచ్ వి. సోమయాజులు, మాలే వెంకటనారాయణ, ఎ. సర్వేశ్వరరావు, డి వి వి. యసి వర్మ, అముదాల అప్పలస్వామి, పూడి అప్పలస్వామి, టి వెంకటేశ్వర్రావు, యు వి. కె. సత్యనారాయణ, దేగలసూర్యనారాయణ, పరకాల రమణరావు, పత్తి శేషయ్య, ఎమ్. శ్రీపతి, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గార్లపాటి సత్యనారాయణ,యస్.ఏ. అజీజ్,ఎస్. జి షరీఫ్, జల్లేపల్లి వెంకట్రావ్, దుగ్గిరాల గోపాలకృష్ణ, డా॥ వి. యస్. పృధ్వీరాజు.

జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి అధ్యక్షులుగా హరిజన్

జిల్లా పరిషత్ అధ్యక్షులుగా కొనసాగుతూవున్న శ్రీ అల్లూరి బాపినీడు తన అధికారాలను తాత్కాలికంగా ఒక నెలపాటు పరిషత్‌సభ్యులైన శ్రీ తాడేపల్లి మునలయ్యకు నిన్నటి దినం దఖలుపర్చారు,

శ్రీ మునలయ్య స్వాతంత్ర్య సమర యోధుడు. జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు జిల్లా షెడ్యూల్డు కాస్ట్సుఫినాన్స్ కార్పొరేషను డైరెక్టరు. ఇహనుంచి ఒక నెలపాటు సర్వ అధికారాలతో ఛైర్‌మన్‌గా క్రమాలు నిర్వహిస్తారు.

శ్రీవీరమాచనేనికి షష్టిపూర్తి ఉత్సవ సన్నాహాలు

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణకు సెప్టెంబరు 16 మరియు 17 తేదీలలో షష్టిపూర్తి ఉత్సవం జరపడానికై ఆయన స్నేహితులు, సహచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ప్రముఖులు నిన్నటి దినం కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై సన్నాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌మన్ శ్రీ కనకరాజు అధ్యక్షులుగా శ్రీయుతులు శీర్ల బ్రహ్మయ్య, పరకాల శేషావతారం, వంకినేని రాఘవేంద్రరావు, నిడదవోలుమృత్యుంజయ్‌రావులు ఉపాధ్యక్షులుగా, సర్వశ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్, గద్దే వెంకటేశ్వర్రావులు కార్యదర్శులుగా ఆహ్వాన సంఘం ఏర్పాటైంది,

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. మాజీ గవర్నరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ వీరమాచనేని పేరిట ఉత్సవ సందర్భంలో ఒక పేద విద్యార్థికి ప్రతిఏటా స్కాలర్‌షిప్ ఏర్పాటు చేయమని చేసిన డాక్టరు వరాల్సరరావు ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది.

సర్వశ్రీ నిడదవోలు మృత్యుంజయరావు, బొడ్డా రామ్మోహన్‌రావు, గారపాటి చిన కనకయ్య వంకినేనిరాఘవేంద్రరావు,కొడాలి వెంకటేశ్వర్రావు, ఆలపాటి రామచంద్రరావులతో ఆర్థిక సంఘాన్ని నియమించారు.

2880 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

ఇంతవరకు జరిగిన 2880 ఆపరేషన్లకు లభించిన ఉత్సాహం. ప్రోత్సాహాలను పురస్కరించుకుని జిల్లా ఆరోగ్య-వైద్య శాఖాధికారి డాక్టర్ సోమయాజులు ఈ నెల 15 న తేదీనుంచి అక్టోబరు 16 వరకు మాసోత్సవం జరిపి 2100 శస్త్రక్రియలకు పూనుకున్నారు. ఇవిగాక లూపులు, నిరోధ్‌లు, మింగుమాత్రలకు లక్ష్యాలను నిర్ణయించారు.

బాల బాలికలకు బాస్కెట్ బాల్ శిక్షణా శిబిరం

బాస్కెట్ బాల్ శిక్షణా శిబిరం సెప్టెంబరు 2 వ తేదీ నుండి ప. గో. జిల్లా మార్టేరులో ప్రారంభించబడి మూడు వారాలపాటు నిర్వహించబడింది ప్రగుంటపల్లిలో 84 మందితో ఒక శిబిరం, ఏలూరులో 34 మంది బాలికలతో ఒక శిబిరాన్ని నిర్వహించామని జిల్లా క్రీడామండలి సహాయ కార్యదర్శి శ్రీ కె సూరారెడ్డి వెల్లడించారు.

అధ్వాన్న స్థితి

ఏలూరుపట్టణంలోవున్న దేకప్రధానమైన రోడు మార్జెన్లు వెడల్పు అంతంత మాత్రంగానేవుండి వాహనాలకు, పాదచారులు ఎదురులో పోటీపడి ప్రమాదాలకు గురవడం కలదు. ఎడతెగని వర్షాలవల్ల గుంటలుపడి గోతులుగామారి బురదతోనిండి వాహనాలు, బాటసారులు నానా ఇక్కట్లకు లోనుకావల్సివస్తూంది. రాష్ట్రప్రభుత్వపు ఆర్ అండ్ బి శాఖవారు ఎమర్జెన్సీలో కూడా విశ్రాంతి తీసుకుంటూ వున్నట్లు కనిపిస్తూంది. మంత్రుల చేత పాదయాత్ర చేయిస్తామని సంఘసేవకులు చాటుచున్నారు.

క్విక్ మెయిల్ సర్వీస్

హెడ్ పోస్టాఫీసువద్ద క్విక్ మెయిల్ సర్వీసును ఈనాడు జిల్లా కలెక్టరు శ్రీ జి కుమారస్వామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు పోస్టల్ సూపరెంటెంట శ్రీ డి. వి భద్రం, పౌర సంబంధాలశాఖాధికారి శ్రీ ఆర్ సూర్యనారాయణమూర్తి మరియు యితర ప్రముఖులు, ఆహూతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కొత్త పద్ధతి ప్రవేశపెట్టడంవల్ల రాష్ట్రాల రాజధానులకు చేరవలసిన ఉత్తరాలు వెంటనే మర్నాటికే చేరుతవి. దీనికోసం హెడ్‌పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక తపాలా పెట్టెలో ఉత్తరాలను వేయాలి పిన్‌కోడ్ సంఖ్యను విధి ఉత్తరాలపై వ్రాయాలి అదనపు చార్జి లేదు.

ఫోటోలు తెస్తేనే పేర్లు నమోదు

ఇకముందు ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలో ఉద్యోగ అన్వేషణార్థం తమ పేర్లు నమోదు చేయించదలచినవారు విధిగా తమ ఫొటోలను అప్లికేషనతోపాటు దాఖలు చేయాలి, ఇంతకుముందే తమ పేర్లను నమోదు చేయించుకున్నవారు ఫోటోలను ఆఫీసుకు అందజేయాలి. 3 ఫొటోలు పాస్‌పోర్టు సైజులోవుండి ఓ వ్యక్తిచే అందుపై ధృవీకరింపబడి వుండాలి

ఇకముందు ఒక ఉద్యోగానికి నలుగురు మాత్రమే ఇంటర్వ్యూకి పంపబడతారని, ఉద్యోగం యిచ్చేవారు వారిని ఎన్నికచేయని పక్షాన అందుకుగల కారణాలను కార్యాలయానికి తెలియజేయాలని, అవి నోటీసు బోర్డుకో ప్రదర్శిస్తామని, యీ విషయాల్లో జరిగిన ఫిర్యాదులను స్వీకరిస్తామని, పొరపాట్లను దృష్టికితెస్తే సవరించగలమని ఎక్ఛేంజి అధికారి శ్రీ ప. బి. యస్ రాఘవరెడ్డి చెప్పారు.

జర్నలిస్టుల యూనియన్

తాడేపల్లి గూడెం: సెప్టెంబర్ 6

పశ్చిమ గోదావరిజిల్లా వర్కింగు జర్నలిస్టుల యూనియన్ గత నెల 28 న ఇచ్చట ఏర్పాటైంది.

కార్యవర్గ అధ్యక్షులుగా శ్రీజి ఆర్. వర్మ (తాడేపల్లి గూడెం), ఉపాధ్యక్షులుగా శ్రీజి. వెంకటానందం (నిడదవోలు) శ్రీ జి బాబూరావు (నర్సాపురం): కార్యదర్శి - కోశాధికారిగా శ్రీ జి. వల్లీశ్వర్ (ఏలూరు) సహాయకార్యదర్శిగా శ్రీ వై. ఎస్. ఎన్. మూర్తి (తాడేపల్లిగూడెం), సభ్యులుగా సర్వశ్రీ కె. మల్లపరాజు (పాలకొల్లు), కె సుబ్బారావు (తణుకు), టి వి రత్నం (నిడదవోలు), డాక్టర్ టి. వెంకటరత్నం (కొయ్యలగూడెం), ఎస్. విశ్వనాథ శర్మ (కొవ్వూరు) ఎన్నికైనారు.

జిల్లా యూనియన్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల యూనియన అనుబంధ సంస్థగా చేసేందుకు తీర్మానించబడింది.

శ్రీ వై. ఎస్. ఎన్. మూర్తి వందన సమర్పణ చేశారు.)

రాష్ట్ర యూనియన్ కార్యదర్శి శ్రీ ఎన్. ఎమ్ గోరీపతిరావు కూడా హాజరైనారు.

సాంఘిక సంక్షేమ ఉన్నతపాఠశాలలు

తూర్పు కృష్ణా ఎన్. జి. వో సంఘం విజ్ఞప్తి

మచిలీపట్నం, సెప్టెంబరు 8

విద్యా అవసరాలు, అధ్యాపకుల, దళిత వర్గ విద్యార్థుల ప్రయోజనాలదృష్ట్యా సాంఘిక సంక్షేమ ఉన్నత పాఠశాలలను విద్యాశాఖ అధ్వర్యంలోనే వుంచాలని తూర్పు కృష్ణా యన్. జి వోల సంఘం బ్రాంచి కార్యదర్శి శ్రీ యం. శేషగిరిరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల జరిగిన ఒక గిరిజన క్రైస్తవ సమావేశంలో కొందరు వక్తలు ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాలను విద్యాశాఖనుండి సాంఘిక సంక్షేమ శాఖకు తిరిగి బదిలీ చేయాలని కోరినట్లు వచ్చిన వార్తపై శ్రీ రావు యీవిజ్ఞప్తి చేశారు. ఇందుకుసంబంధించి అన్ని అంశాలను సాకల్యంగా పరిశీలించిన తర్వాతనే రాష్ట్రంలోని నాలుగు యిలాంటి ఉన్నత పాఠశాలలను విద్యాశాఖకు బదిలీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు

1971 లో విద్యాశాఖకు బదిలీ చేయబడిన ఈ స్కూళ్ళ టీచర్ల సర్వీసుల ఇంటెగ్రేషన్ సమస్యను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

గన్నవరం సమితిలో అదనంగా రు.50 వేలు ఎరువులకు మంజూరు

గన్నవరం, సెప్టెంబరు 8

ఇప్పటివరకు ఎరువులకు రైతుల కిచ్చిన ఋణములు రు. 4,28,000 లు కాక యీరోజు మరల రు. 50,000 ఎరువులకు ఋణరూపములో యివ్వటానికి,ముఖ్యముగా చెరువుల క్రింద సాగుచేసే వారికి, బలహీన వర్గాల వారికి యివ్వటానికి ప్రభుత్వం మంజూరు చేసినట్లు సమితి బి. డి. ఓ. శ్రీ చల్లగుళ్ళ లక్ష్మయ్య సమితి సిబ్బంది సమావేశంలో ప్రకటించారు. సమితిలో ప్రతి గ్రామానికి బలహీనవర్గాల వారికి నివేశన స్థలములు యిప్పించే పథకాన్ని సమితి అధ్యక్షుడు డా॥ సి. యల్ రాయుడు ప్రతిపాదించినట్లు బి. డి. ఓ. ప్రకటించారు. ఇంతవరకు 14,148 ఎకరాలలో అధిక దిగుబడి వరి వంగడాలు 18 750 ఎకరాలలో ముస్సోరి వేసినట్లు చెప్పారు. వ్యవసాయాన్ని గురించి శ్రీ వై కృష్ణమూర్తి నివేశన స్థలాలను గురించి శ్రీ ముగాల రాఘవయ్య శ్రీ సంక్షేమ కార్యకలాపాలను గురించి శ్రీమతి పుష్పలత వివరములు అందజేశారు డా॥ హృదయచంద్రరావు, డా॥ కన్యాకుమారిగారలు కుటుంబ నియంత్రణ ఆపరేషను వివరాలు అందజేశారు.

మహిళా విద్య ప్రాముఖ్యత

పెద్దాపురం, సెప్టెంబరు 8

పెద్దాపురం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వెక్కిన సుబ్బారాయుడు సమితి స్థాయి అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవాల ముగింపు సమావేశంలో యిటీవల ప్రసంగిస్తూ మహిళా విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పేద మహిళలకు లాభదాయకంగ ఆర్థికతోడ్పాటు నిచ్చే కొలనుమహిళామండలులు ప్రారంభించాలని ఆయన సూచించారు.

తూర్పు గోదావరిజిల్లా మహిళా సంక్షేమ అధికారి శ్రీమతి డి. గురుదేవి అధ్యక్షత వహించారు. మహిళల హక్కులు విధుల గురించి వివరించా-ని ఆమె అన్నారు

ప్రధానంగా మహిళలకు మరికొన్ని సంస్థలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు

శ్రీమతి వసంతలక్ష్మి శ్రీమతి సలపాక సీత, శ్రీమతి మెల్లమిల్లి రాజమ్మ, కుమారి జి మనోరమ శ్రీ యస్. యస్. రామారావు ప్రభృతులు ప్రసంగించారు

పెద్దాపురం గవర్నమెంటు హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. భారతీదేవి బహుమతులు పంచారు. శ్రీమతి పద్మిజ వందన సమర్పణ చేశారు.

చిట్టివలసలో మహిళా వయోజన పాఠశాల

చిట్టివలస, సెప్టెంబరు 8

విశాఖజిల్లా భీమునిపట్నం తాలూకా చిట్టివలసలో గతనెల 15 న మహిళా వయోజన పాఠశాలను జిల్లా మహిళా సంఘం నాయకురాలు శ్రీమతి బి. యశోద ప్రారంభించారు.

ఈ పాఠశాల ఏర్పాటుకు తాలూకా మహిళా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతులు జి బంగారమ్మ, యం. సత్యవతి సహాయపడ్డారు. టీచరుగా కుమారి వి. లక్ష్మి వ్యవహరిస్తున్నారు.

కాళహస్తి తాలూకాలో 40 వయోజన విద్యా కేంద్రాలు

కాళహస్తి, సెప్టెంబరు 8

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వయోజన విద్యావిభాగం అధ్వర్యాన కాళహస్తి పంచాయతి సమితిలో20, తొట్టంబేడుపంచాయతి సమితిలో 20, వయోజన విద్యా కేంద్రాలు నెలకొల్పబడతాయని డైరెక్టరు డాక్టరు వి. యల్. యస్. రెడ్డి ఇటీవల పత్రికావిలేకరులకు తెలియజేశారు.

ఈ కేంద్రాలు ఒక సంవత్సరంపాటు నడుపబడుతాయి. విద్యతోపాటు నూతన వ్యవసాయ పద్ధతులు కూడా బోధింపబడతాయి. (వి. వి.)

మేఘాలయలో ఉమ్మడి కమిటీల ఏర్పాటు:

ఎ. పి. హెచ్. యల్. పి., కాంగ్రెస, కమ్యూనిస్టు పార్టీలతో

షిల్లాంగ్, సెప్టెంబరు 8

మేఘాలయో అఖిలపక్ష కొండనాయకుల మహాసభ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర రాజధానిలో సంయుక్త కమిటీని ఏర్పాటు చేశారు. మొత్తం ఆరుగురు సభ్యులున్నారు

అఖిలపక్ష కొండనాయకుల మహాసభ ప్రతినిధులు ముగ్గురు,కాంగ్రెస్ ప్రతినిధులిద్దరు ఖాసిహిల్స్ సమితికి చెందిన ప్రతినిధులు యిద్దరు యీ కమిటీలో వున్నారు.

గ్రేటర్ షిల్లాంగ్‌లో వినిమయ దారులకు వివిధ అత్యవసర వస్తువుల పంపిణీని పటిష్ఠం చేసే సమస్యను యీ కమిటీ అప్పుడే తీసుకొన్నది.

ప్రతివారం సమావేశమై ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని మెరుగు పరచడానికి, ప్రభుత్వానికి సూచనలు చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది

అంతకుముందు కమ్యూనిస్టు నాయకులు అఖిలపక్ష కొండ నాయకుల మహాసభ కాంగ్రెస్ నాయకులను సంప్రదించి 20 అంశాల కార్యక్రమాన్ని, రాష్ట్రంలోఅమలు పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని అందుకై రాష్ట్రంలో తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు కమ్యూనిస్టుపార్టీ సూచనకు వారు సంతసించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వినయలాహిరి, కార్యదర్శివర్గ సభ్యులు వుపుల్లమిశ్రా ముఖ్యమంత్రిని కలుసుకొని చర్చించారు 20 అంశాల కార్యక్రమాన్ని అమలు పరచడానికి భావసారూప్యతగల పార్టీల ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. (సి. యన్ యస్.)

తిరుపతిలో రష్యన్ భాషా తరగతులు

తిరుపతి, సెప్టెంబరు 7

తిరుపతి ఇస్కస్‌శాఖవారు పట్టణమున రష్యన్ భాషా బోధనా తరగతులు నిర్వహిస్తూనే వున్నారు డిసెంబరునందు జరుగనున్న సర్టిఫికెట్ కోర్సు పరీక్షలకు 30మంది హాజరు కాగలరు. ఆగస్టు 15 తేదీన 35 మంది నూతన విద్యార్థులు చేరుటతో మరొక తరగతి ప్రత్యేకముగ ప్రారంభించబడినది. ఈ రెండు తరగతులకు అనుభవజ్ఞులైన శ్రీ రాజమన్నార్ [బెంగుళూరు] అధ్యాపకులుగా వున్నారు. స్థానిక ఇస్కస్‌శాఖ అధ్యక్షులు, శ్రీగోవిందరాజ ఆర్ట్సు కళాశాల ఆంగ్ల ప్రొఫెసర్ అయిన శ్రీ శ్రీనివాసులు నాయుడి, ఇస్కస్ సహాయ కార్యదర్శి, అదే కళాశాల అధ్యాపకులుఅయిన శ్రీభాస్కర్ నాయుడు పై రష్యన్ భాషా బోధనా తరగతుల నిర్వహించబడుటకు పూర్తిగా సహకరిస్తున్నారు, ఆర్ట్సు కళాశాల అధికారులు రష్యన్ భాషాధ్యయన తరగతుల నిర్వహణకు భవనము వసతి కల్పించి సహాయపడుతున్నారు (వి. వి.)

భారత-సోవియట్ మైత్రీ ఒప్పంద వార్షికోత్సవం

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 8

ఇస్కస్, శాంతి సంఘీభావ సంఘాల ఆధ్వర్యాన ప్రొద్దుటూరులో యిటీవల భారత్ సోవియట్ మైత్రి ఒప్పంద నాల్గవ వార్షికోత్సవం జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ ఆర్. శీతారామయ్య అధ్యక్షత వహించారు.

భారత విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దుటలోనూ, ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి పరచేందుకు యీ ఒప్పందం దోహదం చేసిందని శ్రీ సీతారామయ్య చెప్పారు. వివిధ రంగాలలో భారత్‌కు సోవియట్ అందించిన సహాయాన్ని ఆయన వివరించారు.

ప్రధాన మంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమానికి పూర్తి మద్దతునీయటం ద్వారా అభివృద్ధి నిరోధక ఫాసిస్టు శక్తుల కుట్రలను ఓడించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఒప్పందం ప్రాశస్త్యాన్ని స్థానిక ఇస్కస్ అధ్యక్షులు శ్రీ జె. వేమయ్య వివరించారు.

జిల్లాకమ్యూనిస్టుసమితికార్యదర్శిశ్రీఎస్. శివరామిరెడ్డి ప్రసంగిస్తూ తన సోవియట్ పర్యటన అనుభవాలను, సోవియట్ ప్రజల జీవన విధానాన్ని సోవియట్ సోషలిస్టు సమాజం ఏ విధంగా నెలకొల్పబడింది వివరించారు.

సమావేశానికి వివిధ వర్గాలకు చెందిన 500 మంది హాజరయ్యారు.

సమావేశం ప్రారంభంలో శ్రీ డి. పి. ధార్, షేక్ ముజిబుర్ రహమాన్‌ల మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించింది.

హిందూ మహాసముద్రం లోని డీగో గార్షియా దీవిలో అమెరికానౌకా స్థావరాలను నెలకొల్పటాన్ని ఈ సమావేశం ఖండించింది.

రైలు-కం-రోడ్డు బ్రిడ్జి అవకతవకలు

—రాజమండ్రిలో

రాజమండ్రి, సెప్టెంబరు 8

రాజమండ్రి పాత ఆర్ట్సు కాలేజి వద్ద రెండవ రైల్వేలైను నిర్మాణం సందర్భంగా అడుగునుంచి వాహనాల రహదారి పైనుంచి రైలుపోవడానికి ఒక బ్రిడ్జిని నిర్మించారు. రైలు బ్రిడ్జి నిర్మాణంకోసం వాహనాల రోడ్డును పల్లంచేసి కట్టారు. దీనివల్ల వర్షం గట్టిగాకురుస్తే వాహనాల విభాగం పూర్తిగా నీళ్ళలోనిండి, ప్రక్కభాగంలో అవసరంకోసం నిర్మించిన దారిగుండా రైల్వే లైను మీదుగా వాహనాలు వెడతాయి.)ఈవివరాలలోగనిశాలాంధ్రలో యిచ్చాం.) రైలుబ్రిడ్జి క్రింద రోడు భాగం కాంక్రీటు పూర్తిగా పోయి గోయిపడిపోయింది.

ఈ కాంక్రీటు రోడ్డులో చాలా భాగం ఎండకి బీటలు వారిన భూమిలా పగిలిపోయింది.

అసలు ఈ రోడ్డుకు పైన రైలు, క్రింద నుండి వెళ్ళేలా నిర్మించివుంటే చాలా ఇబ్బందులు తప్పి వుండేవి దానికితోడు రెండేళ్ళలో కాంక్రీటు మట్టిపెళ్ళలు వూడిపోయి పనికిరానిది కావడం

ఏదిఏమైనా ఈ భాగంలో కాంక్రీటు వూడిపోయి గోతులుపడిన భాగాన్ని వెంటనే పూడ్పించడం అవసరం. లేకపోతే రహదారి ఒకే కాలొంచి సాగి దుర్ఘటనలు జరిగే ప్రమాదం వుంది.

పట్టణ అ.ర.సం సమావేశం

పట్టణ అభ్యుదయ రచయితల సంఘం నిన్న శ్రీ ఎం. వి రమణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ కప్పగంతుల మల్లికార్జునరావును, (ప్రభుత్వ ఆర్ట్సు కాలేజి లెక్చరర్) అభ్యుదయ రచయితల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకుంటూ తీర్మానించింది

హోటల్ రేట్లు తగ్గింపుకు విజ్ఞప్తి

గతనెల 26వ తేదీన రాజమండ్రివిద్యార్థి సమాఖ్యశాఖ సమావేశం శ్రీ కొయ్యాన వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది,

శ్రీ మీసాల సత్యనారాయణ విద్యార్థి ఫెడరేషన్ పట్టణంలో గతంలో చేసిన కార్యకలాపాలగురించి, భవిష్యత్ కార్యక్రమాలు గురించి వివరించారు.

శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ దేశంలోని ఎమర్జెన్సీలుగురించి, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం దానిలో విద్యార్థుల పాత్ర గురించి వివరించారు తరువాత తీర్మానాలను ఆమోదించారు.

పట్టణంలో హోటల్ రేట్లు తగ్గించమని క్రితం విద్యార్థి ఫెడరేషన్, పట్టణ యువజన సమాఖ్యలు కలిసి సబ్ కలెక్టరు, హోటలు యజమానుల సంఘానికి మెమోరాండములు యిచ్చిన తరువాత హోటల్సులో కొన్ని టిఫిన్స్‌కు మాత్రం 5 పైసలు చొప్పున తగ్గించారు. దానితోపాటు నాణ్యత, పరిమాణంకూడతగ్గించారు దీనికి నిరసనతెలియజేస్తూ వెంటనే హోటలు రేట్లు అన్ని టిఫిన్లకు యింకా తగ్గించాలని, నాణ్యత, పరిమాణం తగ్గకుండ, సక్రమంగా వుంచాలని హోటల్ యజమానులకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

శ్రీ పి. పట్టాభి వందన సమర్పణతో సభ ముగిసింది.

డి. యమ్. హెచ్.స్కూలు యూనిట్ మెమొరాండం

అఖిలభారతవిద్యార్థిఫెడరేషన్ డి.యమ్ హెచ్. స్కూల్ యూనిట్ గత నెల 27 వ తేదీన స్కూలు పరిస్థితినివివరిస్తూ మునిసిపల్ కమీషనరుకు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ సత్యనారాయణ, శ్రీ క్రిష్ణారావుల నాయకత్వాన మెమొరాండం సమర్పించారు స్కూలు ప్రహరీగోడలను ఎత్తుచేయించుట, కొరతగావున్న లెక్కల అధ్యాపకులను వెంటనే అపాయింటు చేయుట, స్కూలు తరగతి గదులకు పర్నీచరు సకాలంలో అందజేయుట, పిచ్చి మొక్కలతోనిండి అడవిగా మారిన ఆటసలాన్ని వెంటనే బాగుచేయించి ఆటలకుపయోగ పడునట్లు చేయుట, పాడయిపోయిననీటి కుళాయిని పునరుద్ధరించుట, స్కూలు ఆవరణమునందు శానిటేషన్ విషయంపట్ల శ్రద్ధతీసుకోవాలని కోరారు

పై కార్యక్రమమును సత్వరమే పూర్తిచేయుటకు అంగీకరించినట్లు టెండరుకై పిలిచినట్లు కమీషనర్ తెలిపారు.

మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

మానుకోట, సెప్టెంబరు 8

వరంగల్‌జిల్లా మానుకోట తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం ఇటీవల శ్రీ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది

అప్పటివరకుతాలూకా పార్టీ కార్యదర్శిగా వున్న శ్రీ యం వెంకటమల్లు జిల్లా కేంద్ర బాధ్యతలదృష్ట్యా తాలూకా కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చారు

తాలూకా పార్టీకార్యదర్శిగా శ్రీబండ్యాల సోమయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీసింగ్ నర్సయ్య ఎన్నికయ్యారు శ్రీ కె చంద్రయ్యను తాలూకా కార్యవర్గంలోకి తీసుకున్నారు

జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ యం వెంకట్రామయ్య ఈ సమావేశానికి హాజరయ్యారు

సోవియట్ వ్యవస్థ విశిష్టత

శ్రీ ధర్మారావు ప్రసంగం

నర్సాపురం, సెప్టెంబరు 7

ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయడం, జాతీయ సంపదను కంటికి రెప్పవలె కాపాడటం, స్త్రీ పురుషుల సమాన భాగస్వామ్యం, ప్రతి ఒక్కరికి ఉద్యోగం, విద్య, వైద్య, గృహ వసతి మొదలైన అత్యున్నత జీవిత విధానాలను సోవియట్ ప్రజలు అనుభవిస్తున్నారని శ్రీ కె. ధర్మారావు నర్సాపురంలో తనకు జరిగిన సన్మానసభలో మాట్లాడుతూ వివరించారు.

ప॥ గో॥ జిల్లా రైస్‌మిల్లర్సు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ కె. ధర్మారావు ఇటీవల ఇస్కస్ అధ్వర్యాన సోవియట్ తదితర సోషలిస్టుదేశాలు పర్యటించి వచ్చిన సందర్భమున నర్సాపురం - మొగల్తూరు రైస్ మిల్లర్సు అసోసియేషన్ వారు సెప్టెంబరు 1 వ తేదీన శ్రీ మండ సత్యనారాయణ మూర్తి భవనంలోఘనంగా సన్మానం చేశారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ పరకాల శేషావతారం ముఖ్యఅతిథిగా హాజరై సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ధర్మారావుని పలువురు పూలమాలలతో సన్మానం చేశారు శ్రీ మండ సత్యనారాయణమూర్తి ఆహూతులకు స్వాగతం పలికారు

నర్సాపురం సూపర్ మార్కెట్టు వైస్ ప్రెసిడెంటు శ్రీ ఈమన సీతయ్య ఛార్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ గాదెమాణిక్యం గుప్తలు మాట్లాడారు

పాలకొల్లు వాస్తవ్యులు శ్రీ మాటి నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (వి. వి)

ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర

మంగళగిరిలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య ఉద్ఘాటన

విజయవాడ సెప్టెంబరు

ప్రజల ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాలు పెద్దపాత్రను నిర్వహించవలసి వున్నదని కేంద్ర-పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య అన్నారు

మంగళగిరివద్ద గోడౌన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ సహకార రంగంలో అవినీతి, అవకతవకలను తొలగించాలని చెప్పారు.

ఈసభకు కోస్తా ఆంధ్ర అభివృద్ధికమిటీ అధ్యక్షులు శ్రీమతి జయప్రద అధ్యక్షత వహించారు సభలో శ్రీచెట్టోలుహనుమయ్య, పుటుంబాక శ్రీ రాములు ప్రసంగించారు.

వ్యవసాయ కార్మికుల వేతనాల నిర్ణయానికి ప్రత్యేక సెల్

పామర్రులో కార్మికమంత్రి శ్రీ అంజయ్య ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 8

ఆంధ్రప్రదేశ్‌లో సంఘటితం కాని వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల రక్షణకు 20 అంశాల కార్యక్రమంక్రింద కనీస వేతనాల నిర్ణయించే ప్రత్యేక సెల్ తెరిచే విషయమై ప్రభుత్వం యోచిస్తోంది.

ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరానవున్న పామర్రులో ఐ. ఎన్. టి. యు. సి సభలో కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ఈ విషయం వెల్లడించారు. ఈ చర్యవల్ల నిర్మాణయుతంగా లేని వ్యవసాయ కార్మికులు ట్రేడ్‌యూనియన్ల కిందికి వస్తారనీ, వారి సమిష్టి బేరసారాల శక్తి పెరుగుతుందని అన్నారు.

అంతర్ యూనియన్ శతృత్వాలవల్ల ట్రేడ్‌యూనియన్ ఉద్యమం బలహీన పడడమేకాక ఉత్పత్తి దెబ్బతింటుందన్నారు

మూడు నెలలక్రితం మూసివేయబడిన సహకార జిన్నింగ్ మిల్లును అంతకుముందు మంత్రి సందర్శించారు దాని పునః ప్రారంభానికి తీసుకోవలసిన చర్యలపై స్పెషల్ ఆఫీసర్‌తో చర్చించారు.

మహాసభ నుద్దేశించి రాష్ట్ర ఐ ఎన్ టి యు సి. కార్యదర్శి శ్రీ కె ఎమ్. ఖాన్‌, శాసన సభ్యులు శ్రీ టి. రాజశేఖరరెడ్డికూడా ప్రసంగించారు.

సముద్ర చేపల అమ్మకం

రిటైల్ బూత్‌లద్వారా

విజయవాడ సెప్టెంబరు 8

సముద్ర చేపలను రిటైల్ బూత్‌లద్వారా చౌకగా అమ్మించటానికి ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ ఒక పథకాన్ని చేపటింది.

హైద్రాబాద్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి [illegible] రిటైల్ బూతులను సెప్టెంబరు ఒకటవ తేదీ నుండి ప్రారంభించారు. జెల్లలు, పంజరం చేపలను కిలో రు. 2.50 పైసల నుండి రు 3 వరకు అమ్ముతారు సముద్ర రొయ్యలను కిలో రు. 4 అమ్ముతారు. విజయవాడలో సూపర్ బజారు వద్ద అమ్ముతున్నారు.

కార్పొరేషన్ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. కృష్ణమూర్తి పత్రికా విలేకరుల గోష్టిలోనేడిక్కడపైవిషయాలనువెల్లడించారు

మచిలీపట్నం, కాకినాడ రేవులలో పట్టిన చేపలను సాధ్యమైనంత త్వరగా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రస్తుతంయీబూతులలో ప్రతి రోజు 1½ టన్నుల చేపల అమ్మకం జరుగుతున్నది

బూత్‌లను మత్స్య పారిశ్రామిక యువకులకు కేటాయించినట్లు అయన తెలిపారు.

(వి. వి)

రు. 67 లక్షలమేరకు ఆస్తుల విలువ తక్కువ అంచనా

బెంగుళూరు, సెప్టెంబరు 8

ఆస్తుల విలువను తక్కువగా అంచనా వేసి చూపించిన 35 కేసులలో రెండు ప్రముఖ సినిమా థియేటర్లుకూడా వున్నాయి. ఆదాయపు పన్ను అధికారులు ప్రస్తుతం ఈ కేసులను పరిశీలిస్తున్నారని అధికార ప్రకటనద్వారా తెలుస్తున్నది. మొత్తం రు. 67 లక్షల మేరకు ఆస్తుల విలువలను తక్కువగా అంచనా వేసినట్లు తెలుస్తున్నది.

ఒక సినిమా హాలుయజమానులు 60శాతం మేరకు తమ సినిమా హాలు విలువను తక్కువగా అంచనా వేసి లెక్కలలో చూపించారు.

ఇటువంటి వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోబడుతున్నందున అనేక మంది తమ ఆస్తుల విలువలను తిరిగి అంచనా వేసి అధికారులకు అందజేస్తున్నారని అధికార ప్రకటన తెలిపింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రు. 17 కోట్ల ఆదాయపు పన్ను వసూలైందని ఇది గత సంవత్సరం కంటె రెండింతలని తెలిపింది సంపద పన్ను వసూలు కూడా గణనీయంగా పెరిగింది.

తమిళనాడులో కమ్యూనిస్టు వారపత్రిక పంపిణీపై నిషేధం

డి.ఎం.కె. ప్రభుత్వ చర్య

మద్రాసు, సెప్టెంబరు 8

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. కల్యాణ సుందరం సంపాదకత్వాన వస్తున్న వారపత్రిక "జనశక్తి"ని తమిళనాడు డి ఎం, కె. ప్రభుత్వం నిషేధించింది.

భారత రక్షణ నిబంధనల క్రింద ఆ పత్రిక అమ్మకాలను, పంపిణీని నిషేధించారు.

అందులో "దురభిప్రాయాలు కలిగించే వార్త" వున్నందుకు దానిని నిషేధించడం జరిగిందని గజెట్‌లో తెలిపారు.

రాయితీలు కొనసాగింపు

నిరుద్యోగ ఇంజనీర్లకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటులో పనులను కేటాయించే విషయంలో నిరుద్యోగ ఇంజనీర్లకు ప్రస్తుతం కల్గిస్తున్న రాయితీలను ఈ సంవత్సరాంతం వరకు కొనసాగించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

మార్కెట్ రేట్లకు మించకుండా టెండర్లను పిలువకుండానే రు. 20 వేల విలువగల పనులను కేటాయించడంతోపాటు మరి కొన్ని రాయితీలను ప్రస్తుతం నిరుద్యోగ ఇంజనీర్లకు కల్పిస్తున్నది

డిప్లమో హోల్డర్లు, గుర్తింపు పొందిన సంస్థల నుండి ఇంజనీరింగ్ పట్టాపొందిన వారుకూడా నిరుద్యోగ ఇంజనీర్లక్రింద పరిగణించబడతారు.

ఇంధన విధాన కమిటీ సిఫారసులపై త్వరలో ఉత్తర్వులు

శ్రీ పంత్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ఇంధన విధాన కమిటీ సిఫారసులపై ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులను జారీ చేయగలదని ఇంధనశాఖమంత్రి శ్రీ కె.సి. పంత్ నేడిక్కడ తెలియజేశారు.

ఇంధన శాఖకు సంబంధించిన పార్లమెంటరీ సలహా సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఇంధన విధానాన్ని రూపొందించేవిషయంపై తన మంత్రిత్వశాఖ వివిధ మంత్రిత్వశాఖలతో సంప్రదింపులుఇప్పటికే జరిపిందనిఅన్నారు.

జాతీయ ఇంధన విధానాన్ని రూపొందించడంలో గ్రామీణ ప్రాంతాల ప్రత్యేక అవసరాలను పరిగణనలోకి తీసుకోవలసివుందని అన్నారు.

బొగ్గు ఉత్పత్తిని పెంచటం జరుగుతుందని ఆయన తెలియజేశారు బొగ్గు గనులకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంలో వీలైనంతవరకు నూనెకు ప్రత్యామ్నాయంగా బొగ్గు దాని ఉత్పత్తులను వినియోగించే విషయాన్ని పరిశీలనలోకి తీసుకోవలసి వుందని అన్నారు.

అత్యవసరమైన వాటికే నూనెను వినియోగించటాన్ని పరిమితం చేయవలసి వుందని చెప్పారు.

విద్యుత్ పరిస్థితి మెరుగుదల

దేశంలోని అన్ని మండలాల్లో ఏప్రిల్ తరువాత విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగైందని చెప్పారు. కొద్దిరాష్ట్రాలలోమాత్రమే కొంత మేరకు కొరతవుందని అన్నారు. దేశమంతటా వర్షాలు బాగా పడ్డాయని చంబల్ రిజర్వాయర్ మినహా దేశంలోని అన్ని రిజర్వాయర్లలో నీటిమట్టం గత సంవత్సరం ఇదే కాలంకంటే అధికంగా వున్నాయని అన్నారు.

పోస్టు ద్వారా టెలిగ్రాంలకు స్వస్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

టెలిగ్రాంలను పోస్టుద్వారా పంపే పద్ధతికి స్వస్తి చెప్పేందుకు తంతి తపాలా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది

దేశ మంతటా ప్రతి రోజూ పంపబడే రెండు లక్షల టెలిగ్రాంలలోనూ 400 మాత్రమే పోస్టుద్వారా వెళ్తున్నాయి. అది టెలి కమ్యూనికేషన్ సరిగా లేని ప్రాంతాలకే అలా పంపుతున్నారు.

తంతి తపాలాశాఖలో ఉద్యోగులసహకారం, కృషి పెరగడం, అన్నిస్థాయిల్లో పర్యవేక్షణ మెరుగు పడడంవల్ల ఇలా జరుగుతోందని అధికార్లు చెప్పారు. రెండు డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసులమధ్య టెలిగ్రాం వెళ్ళవలసి ఉన్నపుడు దాన్ని పోస్టు చేయాలంటె టెలిగ్రాఫ్ ట్రాఫిక్ రీజినల్ కంట్రోలర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఉత్తర్వులు జారీచేశారు. పై అధికారికి నివేదించే అవసరం వచ్చినపుడు ఏటెలిగ్రాం నయినా పోస్టుచేసే ధోరణి తగ్గుతుంది. పైగా టెలిగ్రాంపంపే ఇతర మార్గాలకోసం రీజినల్ కంట్రోలర్ ప్రయత్నిస్తారు

డాక్టర్ రాజు షష్టిపూర్తి ఉత్సవం వాయిదా

నిడదవోలు, సెప్టెంబరు 8

డాక్టరు బి, వి యల్. యన్ రాజు షష్టిపూర్తి సన్మాన సంఘం శ్రీ డి రామారావు అధ్యక్షతను నిన్న సమావేశమై డాక్టరు బి. వి. ఎల్ ఎన్. రాజు షష్టిపూర్తి ఉత్సవాన్ని సెప్టెంబరు 17 వ తేదీకి బదులుగా అక్టోబరు నెలలో జరుపుటకు తీర్మానించారు అక్టోబరు నెలలో ఏ తేదీని జరిగేది త్వరలో నిర్ణయించబడగలదు.

వరద బాధితులకు రు. 5 కోట్లవసూలు

రజనీపటేల్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

వరదలకు గురైన బీహారు, ఒరిస్సాలలో సహాయ కార్యక్రమాలకుగాను రు. 5 కోట్లను సేకరించటం జరుగుతుందని బొంబాయి ప్రదేశ్ కాంగెసు కమిటీ అధ్యక్షులు శ్రీ రజనీపటేల్ నేడిక్కడ అన్నారు.

ఢిల్లీ. టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సహాయ కార్యక్రమాల ఉద్యమం గతవారంలోనే ప్రారంభమైందన్నారు. ఇప్పటికే రు 76 లక్షలు వసూలు చేశామని సామాన్య ప్రజలు చాల ఉదారంగా విరాళా లిస్తున్నారని అన్నారు ఒకరోజు వేతనాన్ని యివ్వవలసిందిగా కార్మికులకువిజ్ఞప్తి చేయాలని ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశంలో నిర్ణయించటం జరిగిందన్నారు. ఇంటింటికి తిరిగి అన్ని రూపాలలో విరాళాలు వసూలు చేయటం జరుగుతుందన్నారు. ఢిల్లీ, కలకత్తా తదితర కేంద్రాలలో కూడ అదేవిధంగా చేస్తామన్నారు

రజనీ పటేల్ చే రు. 10 లక్షలు

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రజనీ పటేల్ చే వరదబాధితుల సహాయార్థం రు. 10 లక్షల చెక్కును కాంగ్రెసు అధ్యక్షునికి నేడు అందచేశారు కాంగ్రెసు అధ్యక్షులు పై మొత్తాన్ని బీహారు ప్రదేశ్ కాంగ్రెసు వరద సహాయక కమిటీకి అందజేశారు బొంబాయి మందుల ఉత్పత్తిదారులు పంపిన రు. 15 లక్షల విలువగల మందులను కూడా అందచేశారు.

రైల్వే మంత్రిచే వేయి రూపాయలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు, 5

వరదబాధితులసహాయార్థం రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రధానమంత్రి సహాయ నిధికి వేయి రూపాయలు విరాళాన్ని యిచ్చారు.

వరద బాధితులకు ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వవలసిందిగా రైల్వే కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా

బీహార్ వరద బాధితులకు దేశంలో ఏ ప్రాంతంనుండైనా పంపే వస్తువులను ఉచితంగా తీసుకవెళ్ళాలని ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు, ఎయిర్ ఇండియాలకు ఆదేశాలు యిచ్చినట్లు పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ తెలియచేశారు.

పాట్నా విమానాశ్రయానికి విమానాల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి.

అయిల్ ఇండియాచే

జాతీయ సహాయ నిధికి అయిల్ ఇండియా లక్ష రూపాయల విరాళాన్ని యిచ్చింది. ఈ మొత్తాన్ని బీహార్ వరద బాధితులకు అందజేస్తారు, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దాస్‌గుప్తా నేటి ఉదయం పై మొత్తానికి చెక్కును కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రికి అందజేశారు.

శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి

ప్రధాని సహాయనిధికి ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు ఉదారంగా విరాళాలు యివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నాందేడ్‌జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం

వరదలవల్ల

నాందేడ్ (మహారాష్ట్ర) సెప్టెంబరు 7

గోదావరి వరదలవల్ల మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో పంటలకు విపరీతమైన నష్టం సంభవించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. బి. చావన్ నేడిక్కడ తెలియజేశారు.

వరదలవల్ల సంభవించిన నష్టాన్ని పరిశీలించి, మంత్రివర్గానికి నివేదికను అందజేయటానికి వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులకు పంపనున్నట్లు తెలిపారు.

వరద ప్రాంతాలలో విమానంద్వారా పర్యటించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు, నిస్సహాయులకు వసతి కల్పించేందుకు జిల్లాలో ఏర్పాట్లు చేశామని అన్నారు. వరదలకు గురైన పేద రైతులకు ఉచితంగా విత్తనాలను సరఫరా చేస్తామని అన్నారు.

8 మంది మృతి

మహారాష్ట్రలోని పార్బనీ జిల్లాలోగల శైలు, పారూర్ గ్రామాలలో వరదలువచ్చి ఇళ్ళు కూలిపోయి 8 మంది మరణించారు. వీరిలో నలుగురు సభ్యులుగల కుటుంబం వుంది.

రు. 15 లక్షల వెండి, బంగారం స్వాధీనం: మాజీ రాజా ఇంటినుండి

భువనేశ్వర్, సెప్టెంబరు (

బెర్హంపూర్‌లోని మాజీ రాజా యింటిపై కేంద్ర ఎక్సైజు అధికారులు, ఆదాయపు పన్ను అధికారులు గతరాత్రి సంయుక్తంగా దాడిజరిపి రు 15 లక్షల విలువగల బంగారం, వెండి, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

ఇక్కడికి అందిన అధికార సమాచారం ప్రకారం దాడిలో అధికారులు 26 కిలోల బంగారం, రు. 13.2 లక్షల విలువగల నగలు, 132 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది. సోదా ఇంకా కొనసాగుతున్నది.

లండన్‌లో 3000 మంది భారతీయుల ప్రదర్శన

భారత్‌లో అత్యవసరపరిస్థితిని బలపరుస్తూ

లండన్, సెప్టెంబర్ 8

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని, ఆమె ప్రకటించిన అత్యవసర పరిస్థితిని బలపరుస్తూను, భారత దేశంలోని పరిస్థితులకు పూర్తి విరుద్ధంగా బ్రిటన్‌లోని రేడియో, పత్రికలు వగైరా ప్రచారసాధనాలు చేస్తున్న దుష్ప్రచారానికి నిరసన తెలుపుతూను బ్రిటన్‌లోని భారతీయులు నిన్న సాయంత్రం బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

ఇండియన్ వర్కర్స్ అసోసియేషన్, తదితర భారతీయ సంస్థల ప్రతినిధులు 3000 మందికిపైగా సెంట్రల్ లండన్ వీధులలో పెద్ద ప్రదర్శన జరిపారు, వారు ఇండియా హౌస్ వద్దకు వెళ్ళారు. ఇండియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రాయు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని బలపరుస్తూ ఒక పత్రాన్ని అక్కడి అధికారికి అందచేశారు.

లండన్‌లోని హైడ్‌పార్కువద్ద వివిధ భారతీయ సంస్థల ప్రతినిధులు భారతదేశంలో అత్యవసర పరిస్థితిని బలపరుస్తూను, బి. బి. సి., తదితర బ్రిటిషు ప్రచార సాధనాలు భారతదేశంలో జరుగుతున్న ఘటనలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూను ప్రసంగాలుచేసిన తర్వాత, ఊరేగింపు బయలుదేరి ఇండియా హౌస్‌కు వెళ్ళింది.

ప్రదర్శకులు తమ చేతులలో ప్లేకార్డులు ధరించి, ఇందిరాగాంధీని బలపరుస్తూను, బ్రిటిషు ప్రచార సాధనాల దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూను నినాదాలు యిస్తూ ప్రదర్శకులు వెడుతూంటే, వారి వెనుక వందలాది పోలీసులు వెళ్ళారు.

ఇండియా హౌస్ ప్రక్కనే బి బి సి. ఎక్స్‌టర్నల్ సర్వీసు కార్యాలయాలు వున్న బుష్‌హౌస్ వద్ద సాయుధ పోలీసులు కాపలా వున్నారు. బి బి. సి. అధికారికి కూడా ఒక నిరసన పత్రాన్ని అందచేశారు.

మధ్యప్రదేశ్‌లో రుణ విముక్తి చట్టం

భోపాల్, సెప్టెంబరు 7

మధ్యప్రదేశ్ శాసనసభ ఇటీవల ఆమోదించిన గ్రామీణ రుణ విముక్తి చట్టంవలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రుణ విముక్తి జరుగుతుంది.

ఒక హెక్టార్ మాగాణి లేక రెండు హెక్టార్ల మెట్టవున్న ఆదివాసులు, హరిజనుల రుణాలు ఈ చట్టం ద్వారా విముక్తి జరుగుతాయి.

రాష్ట్రంలో గ్రామీణ రుణభారం దాదాపు రు 460 కోట్లు వుందని 1970-71 లో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సర్వేలో తెలిసింది.

రెండు హెక్టార్లలోపు వున్న రైతుల రుణ భారం మొత్తం రు 9 కోట్లు అని, వ్యవసాయ కార్మికుల రుణ భారం రు 11 కోట్లు వరకు వుందని ఆ సర్వేలో తెలిసింది.

బెంగుళూరులో ఏడుగురు ఆంధ్రుల అరెస్టు

బెంగుళూరు, సెప్టెంబరు 7

రెండు రెట్లు కరెన్సీనోట్లు యిస్తామనిచెప్పి ఒకవ్యక్తిని మోసంచేసిన ఏడుగురు వ్యక్తులను బెంగుళూరు పోలీసులు నేడు అరెస్టు చేశారు. వీరిలో ప్రసాద్ అనే వ్యక్తి వున్నాడు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే.

ఒక వ్యక్తిని మోసగించి రు. 250 లు తీసుకొని, ఆయనకు ఒక నోట్లకట్టయిచ్చారు. ఆ వ్యక్తి నోట్లను విప్పిచూడగా అన్నీతెల్ల కాగితాలుమాత్రం వున్నాయి. నోట్లకు రెండు వైపులా అయిదురూపాయల నోట్లు రెండు మాత్రం వున్నాయి.

వెంటనే ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఒక హోటలులోవున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుండి రు 1065ల నగదు, కొన్ని కర పత్రాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. కారుపై ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబరు వుంది ఆ కారులోనే వారు యిక్కడికి వచ్చారు.

రు. 47 వేల ఎర్ర చందనం పట్టివేత

కడప, సెప్టెంబర్ 7

రాయచోటి తాలూకా మరికాడ గ్రామం వద్ద రు. 47 వేలు ఖరీదుచేసే ఎర్ర చందనాన్ని రాజంపేట పారెస్టు ఆఫీసర్ శ్రీమహమ్మద్ అక్బర్‌హుస్సేన్ గత బుధవారంనాడు పట్టుకున్నారు.

ఈ ఎర్రచందనం కలిగివున్న వ్యక్తి నుండి వెయ్యిరూపాయల జరిమానాను వసూలుచేయటం జరిగింది.

రాజంపేట ఫారెసు డివిజన్ రేంజి ఆఫీసరు వి. సి. ఆదినారాయణ. ఎ. వి. విజయరాజులు కోమారువద్ద ఒక వ్యక్తి నుండి రు. 20 వేల విలువచేసే ఎర్ర చందనాన్ని పట్టుకుని రాజంపేట మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా జ్యుడిషియల్ కస్టడీ రిమాండ్‌కు పంపింపటం జరిగింది.

బంగ్లాదేశ్‌లో ప్రతీపశక్తుల ప్రమాదం: ఇజ్వెస్తియా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 7

బంగ్లాదేశ్ ప్రగతిని అడ్డుకొట్టేందుకు "జాతీయ విముక్తి ఉద్యమానికి ప్రగతిశీల సంస్కరణలకూ వ్యతిరేకమైన శక్తులు" కుమ్మక్కయే ప్రమాదం ఉందని సోవియట్ యూనియన్ నిన్న హెచ్చరించింది.

సామాజికార్థిక పురోగమనం, శాంతి, పొరుగుదేశాలతో సత్సంబంధాలుంచుకునే మార్గంలో బంగ్లా పురోగతిని ఈ శక్తులు ప్రతిఘటిస్తాయని కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా స్పష్టం చేసింది. ఢాకాలో ఆగస్టు 15న సైనిక కుట్ర, ముజిబ్ హత్య జరిగిన తర్వాత ఆ ఘటనలపై ప్రావ్దా ప్రచురించిన ప్రధానమైన సమీక్షలలో యిది మూడవది. ఈ నెల 1వ తేదీన ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియాలో బంగ్లా పరిణామాలపై సమగ్రమైన సమాచారం యివ్వబడింది.

బంగ్లా ప్రజారిపబ్లిక్ తన విదేశాంగ విధాన మార్గదర్శ సూత్రాలకు కట్టుబడి వుంటుందనీ, దక్షిణాసియా ఉపఖండంలో మరిన్ని సాధారణ పరిస్థితులు సృష్టించేందుకు కృషి కొనసాగిస్తుందనీ, పటిష్టమైన శాంతిభద్రతలకై పొరుగుదేశాలు, ఇంకా దేశాలతో సహకారం సాగిస్తుందనీ ఎవరికైనా నమ్మాలనిపిస్తుంది" అని ప్రావ్దా రాసింది.

'భారత ప్రభుత్వ ఫ్యూడల్ వ్యతిరేక చర్య'

పరిశ్రమల యాజమాన్యంలో కార్మికుల ప్రాతినిధ్యానికై భారత ప్రభుత్వం చేస్తున్న యత్నాలు "ముఖ్యమైనవి" అని సోవియట్ నేడు పేర్కొంది.

"ఈ కార్యక్రమం ముఖ్యమైనది. ఎందుకంటే, దీనికి ఫ్యూడల్ వ్యతిరేక స్వభావం ఉంది" అని ప్రావ్దా వ్యాఖ్యాత బెలెగ్ కిట్సెంకో రాశారని టాస్ తెలిపింది.

"శ్రామిక ప్రజల జీవన ప్రమాణాలు, కార్మికవర్గం, ట్రేడ్ యూనియన్‌ల పాత్రను మెరుగు చేయడం, ఉత్పత్తి నిర్వహణలో వాటిని తీసుకురావడం" ఈ కార్యక్రమం లక్ష్యమని భారత్ చేసిన ప్రకటనను ప్రావ్దా ఉదహరించింది. ఇలాంటి చర్యలను ప్రజల్లోని అనేక తరగతుల వారు బలపరుస్తున్నారు.

"భారత జాతీయ కాంగ్రెస్, భారత కమ్యూనిస్టుపార్టీ వాటికి సంబంధించిన ప్రజా సంఘాల మధ్య సంయుక్త కార్యాచరణ రంగం విస్తరించడమనేది ఈ క్రమంలో ఒక ముఖ్యాంశమయింది" అని కిట్సెంకో రాశారు. ఈ క్రమాన్ని పటిష్టం చేసి లోతుగా తీసుకు వెళ్ళడం అవసరం ఎందుకంటే "ప్రగతిశీల సంస్కరణలకు ఖచ్చితమైన రహస్య ప్రతిఘటనను అభివృద్ధి నిరోధకులు ఉధృతం చేస్తున్నారు" అని పేర్కొన్నారు.

సోవియట్‌కు 22 వేల టన్నుల అల్యూమినా

విశాఖపట్నం, సెప్టెంబరు 8

సోవియట్‌కు 22 వేల టన్నుల అల్యూమిన ఎగుమతి చేసేందుకు ప్రభుత్వరంగ సంస్థ భారత్ అల్యూమినం కంపెనీ జూలై 31 వ తేదీన ఢిల్లీలో ఒప్పందం చేసుకొన్నదని కంపెనీ ప్రతినిధి శ్రీ వి. రామమోహనరావు నేడిక్కడ తెల్పారు.

ఈ ఒప్పందం క్రింద మొదటిసారిగా సోవియట్ నౌక 'బొల్షివిక్ సుఖోవ్'కు విశాఖపట్నం రేవునుండి అల్యూమినలోడ్ చేయడం జరిగింది

రు 2 కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభించే ఈ ఒప్పందంపై భారత్ అల్యూమినం కంపెనీ తరపున ఛైర్మన్ శ్రీ సేన్ గుప్తా సోవియట్ తరపున వి, జి. నగుగోనోవ్ సంతకాలు చేశారు.

భారత అల్యూమినం కంపెనీ ఈ సంవత్సరం ఆరంభంలో 50 వేల టన్నులఅల్యూమిన ఎగుమతికి సోవియట్‌తో మొదటి ఒప్పందం చేసుకొన్నదని ఆ ప్రతినిధి తెలిపారు.

పశ్చిమదేశాలనిందలపై ఇరాన్ రాజు విమర్శ

టెహరాన్, సెప్టెంబరు 8

ఈనెల నూనె ధరల పెంపువల్ల 1976లో ఇరాన్ నూనె ఆదాయం 22 వేల మిలియన్ డాలర్లకు చేరుతుందని ఇరాన్ రాజు షా నేడిక్కడ ప్రకటించారు.

ఈ పెంపు న్యాయమైనదే. పారిశ్రామిక దేశాల అస్థిర ఆర్థిక పరిస్థితికి దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది అని నూతన లెజిస్లేచర్ ప్రారంభ సమావేశంలో ఆయన చెప్పారు. పశ్చిమదేశాలు ఉత్పత్తిచేసే సరుకుల ధరలను ద్రవ్యోల్బణంద్వారా విపరీతంగా పెంచి తాము పెట్రోలియం ధరలను పెంచితే నిందిస్తున్నాయని షా విమర్శించారు, ద్రవ్యోల్బణం, డాలర్ కొనుగోలుశక్తి పడిపోవడం వల్ల పెట్రోలియం, ఉత్పత్తి దేశాలు గత మేనెలలో తమ కొనుగోలుశక్తిలో 35శాతాన్ని కోల్పోయా యన్నారు.

ఉయ్యూరులో మినీ సూపర్ బజార్ ఏర్పాటుకై డిమాండ్

ఉయ్యూరు, సెప్టెంబరు 8

ఉయ్యూరులో ఎక్కువభాగం జనాభా ప్రతినిత్యం బియ్యం కొనుక్కొనే కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, ఇతర పేద ప్రజలయినందున ప్రభుత్వం వెంటనే ఒక మినీ సూపర్‌బజార్‌ను తెరవాలని కోరుతూ ఉయ్యూరు తూర్పు ప్రాంత వ్యవసాయ కార్మిక సంఘ సాధారణ సమావేశం తీర్మానించింది.

పంచాయతీబోర్డు మెంబరు శ్రీ యారా రామోహన్‌రావు అధ్యక్షతన ఈనెల 6-వ తేదీన జరిగిన ఈ సమావేశంలో తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి పెనమకూరి కృష్ణమూర్తి, తాలూకా యువజన నాయకులు కంభంపాటి వెంకటరత్నం పాల్గొని రాజకీయ పరిస్థితులను వివరించారు.

ఉయ్యూరులో దేవాలయ భూములను, చెరువు గట్టుల మీద కాపురంవుంటున్న సుమారు 1200 మంది యిళ్ళులేని పేదలకు ప్రభుత్వం మిగులు భూములలో ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది

ఉయ్యూరు తూర్పుప్రాంత వ్యవసాయ కార్మిక సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ గొట్టుముక్కల యేసోబు, కార్యదర్శిగా శ్రీ పనిశెట్టి సుబ్బారావు, మరో 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.



ఈ నెల 5 న అధ్యాపకదినం సందర్భంగా ఢిల్లీలో ఉపాధ్యాయుల నుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ

తక్షణ కర్తవ్యాల నిర్వహణకు పార్టీ నిర్మాణ పటిష్టత పెంపు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుసమితి విస్తృత సమావేశంలో ప్రదేశ్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, సెప్టెంబరు 8

ప్రధానమంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని సక్రమంగా అమలు జరిపించుటకు కమ్యూనిస్టుపార్టీ శాఖలను బలపరచుకోవాలని, మార్క్సిస్టుపార్టీలోని కార్యకర్తలతో ఓపిక, సమయస్ఫూర్తితో చర్చలు ద్వారా వారిని కూడా కలుపుకొని వచ్చుటకు ప్రయత్నించాలని గుంటూరులో మల్లయలింగం భవనంలో ఈ నెల 3 న జరిగిన కమ్యూనిస్టుపార్టీ శాఖా కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీదాసరి నాగభూషణరావువిజ్ఞప్తి చేశారు.

300 మంది హాజరైన ఈ సమావేశానికి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశం ప్రారంభంలో జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఈదర సాంబశివరావు, బంగబంధు ముజిబ్ రహమాన్ దారుణ హత్యను ఖండిస్తూ ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు. సమావేశం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదిస్తూ బంగబంధు గౌరవార్థం 2 నిముషాలు మౌనం వహించి జోహార్లర్పించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించుతూ, జాతీయ సమితి ఏప్రియల్ మాసంలో భూపోరాటం నిత్యావసర వస్తువుల పంపిణీ, ఫాసిస్టు వ్యతిరేక సదస్సులు మున్నగు త్రివిధ పోరాటం జరుపుతున్న తరుణంలో అల్హాబాద్ హైకోర్టు తీర్పు, గుజరాత్‌లో మితవాద వర్గాల ప్రభుత్వం ఏర్పాటు జరిగిన ఆ ఫలితంగా అత్యవసర పరిస్థితి ప్రకటన జరిగిందని కమ్యూనిస్టుపార్టీ బలపరిచిందని తెలియచేశారు.

ఇందుకు పూర్వరంగంగా అంతర్జాతీయ రంగంలో వచ్చిన మార్పులను శ్రీ దాసరి వివరించుతూ కాంబోడియాలో సామ్రాజ్యవాదం రోజు రోజుకు క్షీణించుతూ, తటస్థ దేశాలలో ఏర్పడిన ప్రభుత్వాలను అడ్డగోలుగా కుట్రలతో పడగొడుతున్నదని అందుకు చిలీ, బంగ్లాదేశ్‌లలో జరిగిన ఘటనలు ప్రత్యక్ష నిదర్శనాలని పేర్కొన్నారు.

పోర్చుగల్‌లో జరుగుతున్న పరిణామాలను వివరించుతూ మితవాద శక్తుల విభజన వలన అంతర్యుద్ధ పరిస్థితి కొనసాగుతున్నదని, సోషలిస్టు పార్టీ పేరుతో మితవాద వర్గాలు ఒక వంక ఎన్నికలు కావాలని గోలచేస్తూ మరొక వంక భూస్వామ్య విధానం రద్దు, పరిశ్రమల జాతీయకరణను వ్యతిరేకిస్తున్నదని, అయినప్పటికి అచ్చటి మిలటరీలోను శ్రామికవర్గాలలోను కమ్యూనిస్టుపార్టీకి అతివాద ప్రజాతంత్ర శక్తులకు బలం అత్యధికంగా వున్నదని శ్రీ దాసరి తెలియచేశారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరపటం దీర్ఘకాల వర్గపోరాట క్రమమని శ్రీదాసరి స్పష్టపరుస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నడకలో ఈ కార్యక్రమం అమలుజరుపుటకు భావసారూప్యత గల పార్టీలను కలుపుకొని ఐక్యఉద్యమం నిర్మించాలని అభిప్రాయం బలంగా వున్నదనిజాతీయస్థాయిలో కేంద్ర నాయకత్వ స్థాయిలోను యువజన, విద్యార్థి సంఘాలలోను ఐక్యత గణనీయంగా పెరిగిందని, అట్లే జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పెంచుటకు నేషనల్ ఎపెక్స్ కమిటీలో ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులను, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హెచ్. యం. యస్. కేంద్ర సంఘాలకు సమాన ప్రాతినిధ్యమిచ్చారని శ్రీ దాసరి తెలియచేశారు.

పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో ముఖ్యమంత్రులు కమ్యూనిస్టుపార్టీతో కలసి ఐక్య కమిటీలు నిర్మిస్తున్నారని, కేరళలో కేరళ కాంగ్రెసు కూడ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం బలపరుస్తున్నదని తెలియచేశారు.

తక్షణ కర్తవ్యాలను వివరించుతూ ఇట్టి తరుణంలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ఐక్యతను గ్రామస్థాయిలో పేదవర్గాలనుంచి ఏర్పరచుటకు తీవ్రంగా కృషిచేయాలని, అందుకు ప్రధానంగా గ్రామస్థాయిలో పార్టీ శాఖలను చైతన్యవంత మొనర్చి నిర్మాణం బలపరచాలని, మార్క్సిస్టుపార్టీ వర్గాలతో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఓర్పుగానూ నేర్పుగానూ చర్చించి వారు కూడ ఈ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుపుటలో కలసి వచ్చుటకు తీవ్రంగా కృషి చేయాలని శ్రీ దాసరి నొక్కివక్కాణించాయి. దారు

అట్లే 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరుపుట ద్వారా జరుగు ప్రయోజనాలను వివరించుతూ పెద్ద పెట్టున ప్రచార కార్యక్రమాన్ని కార్యకర్తలు ఉధృతంగా కొనసాగించాలని, ప్రభుత్వ యంత్రాంగంలోను, విద్యాలయాలలో తిష్టవేసి వున్న ఆర్. యస్. ఎస్. ఆనంద మార్గ్ జనసంఘం, సి. ఐ. ఏ. గూఢచారి ముఠాల ఆ ఆమాకీని కనుగొని వారి చర్యలపై కన్నువేసి వుంచాలని, పార్టీ సభ్యులలో క్రమశిక్షణను పటిష్టవంత మొనర్చి అన్ని స్థాయిలలోను మానసిక పరివర్తన కొనిరావాలని, అన్ని స్థాయిల నాయకులు కార్యక్రమం అమలు జరుపుటలో ప్రత్యక్షంగా పాల్గొనాలని ఇదే ప్రస్తుత తక్షణ కర్తవ్యాలని శ్రీ దాసరి ఉద్బోధించారు.

శ్రీ గంగాధరరావు ప్రసంగం

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు మాట్లాడుతూ గ్రామాల స్థాయిలో పార్టీ శాఖలను ప్రజా సంఘాలైన రైతు, వ్యవసాయ, కార్మిక, యువజన సంఘాలను పటిష్టవంతం చేయాలని, పార్టీ పత్రికలను సాహిత్యాన్ని ఎక్కువగా పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, తదితరులచే చదివించుటకు కృషి చేయాలని, ఈ నెల 10 వ తేదీన గుంటూరు డివిజన్‌లో జరుగనున్న అర్. టి, సి కార్మికసంఘాల గుర్తింపుల్లో అర్ టి. సి. ఎంప్లాయీస్ యూనియను గెలిపించుటకు అన్ని తాలూకాలలోనూ కృషి చేయాలని కోరారు

అధ్యక్షులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగించుతూ గ్రామాలలో మిగులు భూముల వివరాలు, బంజరు భూముల వివరాలు, అట్లే ఇళ్ళస్థలాలు యిప్పించుటకు అనువైన భూస్థలాల వివరాలు సేకరించాలని గ్రామసమస్యలను క్షుణ్ణంగాపరిశీలించి అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభకు సన్నాహాలు

అనంతపురం, సెప్టెంబరు

అనంతపురంలో గతనెల26వతేదీన పట్టణ విద్యార్థి ఫెడరేషన్ జనరల్‌బాడీ సమావేశం జరిగినది. సమావేశమునకు ఆర్ట్సు కాలేజి విద్యార్థి రంగప్ప అధ్యక్షత వహించారు. రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రామ నరసింహారావు, ఉపాధ్యక్షులు శ్రీ శ్రీనివాసనాయుడు ఉపన్యసించారు. శ్రీరామ నరసింహారావు తన ఉపన్యాసములో నేటి విద్యార్థి సమస్యలను వివరించుతూ రాజకీయ కర్తవ్యాన్ని, నేటి దేశ రాజకీయ పరిస్థితులలో విద్యార్థులు క్రియాశీలక విధానాన్ని అవలంబించవలసిన అవసరాన్ని చెప్పారు. అలాగే మితవాద,అభివృద్ధి నిరోధకశక్తులతో రాజీలేనిపోరాటము జరుపుటకు సిద్ధం కావలసినదని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ నేటి దేశ రాజకీయ పరిస్థితిలలో విద్యార్థులుఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వేదిక నిర్మించవలసిన అవసరాన్ని చెబుతూ జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ సెప్టెంబరు 21 న జరుపుటకు సన్నాహాలు పెద్దఎత్తున ప్రారంభించాలని అన్ని తాలూకాల నుండి విద్యార్థుల సమీకరించే బాధ్యత తీసుకొని పని చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

మహాసభను జయప్రదం చేయుట క్రిందివారితో సన్నాహక కమిటీని జనరల్ బాడీ సమావేశం ఎన్నుకొన్నది.

అధ్యక్షులుగా శ్రీనివాసనాయుడు, ఉపాధ్యక్షులుగా మనోరంజన్, ఖలామ్‌రావు పుల్లారెడ్డి.

ప్రధాన కార్యదర్శిగా ఆర్. రంగప్ప ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి. కె. రంగారెడ్డి, కార్యదర్శులుగా రామాంజనేయులు రామకృష్ణలతోపాటు 21 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన అత్యయిక పరిస్థితిని బలపరుస్తూ 20 అంశాల కార్యక్రమాన్ని అమలుపరుచుటకు ప్రచారకమిటీని వేయాలని తీర్మానించారు

40 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘ శాఖలు

ఉట్నూరు తాలూకా సదస్సు నిర్ణయం

ఉట్నూరు, సెప్టెంబరు 7

40 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘాలను నెలకొల్పాలని, నాలుగువేల సభ్యత్వాన్ని చేర్పించాలని ఉట్నూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సదస్సు నిర్ణయించింది

గత నెల 28 న ఉట్నూరులో శ్రీ జంగు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు 25 గ్రామాలనుండి 126 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సదస్సులో జిల్లా వ్యవసాయ కార్మిక కార్యదర్శి శ్రీ యస్ రామరెడ్డి ప్రసంగిస్తు ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితిని, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బన్సీలాల్, సహాయ కార్యదర్శి శ్రీ నారాయణరావు సందేశాలిచ్చారు.

ప్రధాని ఆర్థిక, కార్యక్రమంపై తాలూకాలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సదస్సు నిర్ణయం తీసుకుంది

అనంతరం తాలూకా సంఘ అధ్యక్షులుగా శ్రీ జంగు ఉపాధ్యక్షులుగా శ్రీ కామయ్య, కార్యదర్శిగా శ్రీ నారాయణరావు తెలంగా, సహాయ కార్యదర్శిగా శ్రీ రఘునాథ్ మరో 11 మందితో కార్యవర్గాన్ని సదస్సు ఎన్నుకున్నది.

ఇప్పుడు మీ సహాయం కావాలి

బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలో
వరదల బీభత్సంవలన లక్షలాదిమంది
చెప్పనలవికాని బాధలకు గురయ్యారు

వారికి ఆహారం, బట్టలు, మందులు,
ఇతర సహాయం అత్యవసరం.

నగదు విరాళాలు ఈ క్రిందివారికి పంపండి :

- ప్రైమ్ మినిస్టర్స్ నేషనల్ రిలీఫ్ ఫండ్,
  ప్రైమ్ మినిస్టర్స్ సెక్రటేరియట్, న్యూ ఢిల్లీ.

వస్తు రూపేణా సహాయం ఈ క్రిందివారికి పంపండి :

- సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్,
  రాష్ట్రపతి భవన్, న్యూ ఢిల్లీ.

davp 75/251

భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం కొనసాగింపు

వాషింగ్టన్‌నుండి తిరిగివచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భారతదేశానికి 1976 జూన్‌లో అంతమయే వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఆర్థిక సహాయాన్ని తిరిగి ప్రారంభించవచ్చునని భావిస్తున్నట్లు, వాషింగ్టన్ నుండి తిరిగి వచ్చిన తర్వాత, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఆయన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరయి తిరిగి వచ్చారు.

అమెరికా ఖజానా మంత్రి సైమన్‌తో సుబ్రహ్మణ్యం జరిపిన చర్చలలో భారత - అమెరికా ఆర్థిక సంబంధాలకు ప్రధాన స్థానం యివ్వబడింది.

పి. యల్.-480 క్రింద అమెరికానుండి గోధుమల దిగుమతి సమస్యపై సకూడ వారు ఉభయులు చర్చలు జరిపారు. అయితే అమెరికానుండి 6 లక్షల టన్నులకు పైగా గోధుమల దిగుమతులు వుండవచ్చునని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. (గత మార్చిలో సులభ షరతులపై 8 లక్షల టన్నుల గోధుమలు సరఫరా చెయ్యడానికి అమెరికా అంగీకరించింది).

1971 డిసెంబరులో బంగ్లాదేశ్ యుద్ధం సందర్భంగా భారత్‌కు అమెరికా ఆర్థికసహాయంలో కోతపెట్టి, తర్వాత వాయిదా వెయ్యబడిన సహాయంమొత్తం 8 7 కోట్ల డాలర్లు విడుదలచేసింది. గత మూడు సంవత్సరాల్లోను కంసార్టియం ఏర్పాట్ల ద్వారా కొంత రుణం మానివేయడం జరిగిందేతప్ప ఎట్టి ఆర్థిక సహాయం చెయ్యలేదు.

అమెరికా వ్యవసాయ మంత్రి ఎర్లబట్జ్‌తో కూడా సుబ్రహ్మణ్యం చర్చలు జరిపారు.

ఉభయదేశాలమధ్య రాజకీయసంబంధాలు కొంత మెరుగయ్యాయని శ్రీ సుబ్రహ్మణ్యం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అక్టోబరు మొదటివారంలో వాషింగ్టన్‌లో ఇండో-అమెరికా కమిషన్ తొలి సంయుక్త సమావేశం జరుగుతుంది.

సుబ్రహ్మణ్యం వాషింగ్టన్‌లో వుండగా, ఆయన అమెరికా సెనేటర్లు, మేధావులు, జర్నలిస్టుల బృందాలను కలుసుకున్నారు.

భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తర్వాత, ప్రథమ దశలో అమెరికా పత్రికలు ఎక్కువగా విమర్శలు చేస్తూండేవనీ, యిప్పుడు వారు పరిస్థితులను సక్రమంగానే అర్థంచేసుకుంటున్నారని చెప్పారు. తాను కలుసుకుని చర్చలు జరిపిన సెనేటరు మేధావులు, పత్రికలవారి బృందాలు ప్రెస్ సెన్సార్‌షిప్ మినహా, భారతదేశంలో పరిస్థితుల పట్ల అనుకూల అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు అయన చెప్పారు.

విదేశీ పత్రికలకు, భారతదేశ పత్రికలకు మధ్య తేడా వుండవలసిందేనని అమెరికా జర్నలిస్టులు భావించినట్లు ఆయన చెప్పి, ఒక దేశ పత్రికలకు, మరొక దేశ పత్రికలకు మధ్య వివక్ష చూపించడం మంచిది కాదని తాను చెప్పినట్లు ఆయన తెలిపారు.

ధరల పెరుగుదల

ధరలు పెరిగాయని అంగీకరించి, కొరత సీజన్‌లో కొన్ని పరిమితులలో ధరలు పెరుగుతాయని భావించినట్లు అయన చెప్పారు. 1970వ సంవత్సరంలో ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు 30 2 శాతం వుండగా, 1975 ఆగస్టు 23వ తేదీకి వార్షిక ద్రవ్యోల్బణం రేటు 3.8 శాతం మాత్రమే వుందని చెప్పారు

అత్యవసర పరిస్థితి ప్రకటనకు ముందు, తర్వాత ధరలను పోలిస్తే, 1975 జూన్ ఆఖరి వారంకంటె 0.2 శాతం మాత్రమే ద్రవ్యోల్బణం పెరిగిందని చెప్పారు. ఆహార సరుకుల ధరలు 0 9 శాతం తగ్గాయనీ, పారిశ్రామిక ముడి సరుకుల ధరలు 1 3 శాతం పెరిగాయనీ తెలిపారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పథకాలకు రూ. 100 కోట్లు అదనంగా కేటాయించవలసిందిగా ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో సూచించిన ప్రకారం కేటాయించబడుతుందని, వార్షిక ప్రణాళికలో కేటాయించిన దానికంటె ఆ మొత్తం ఎక్కువ అనీ అన్నారు

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ప్రాధాన్యత యివ్వవలసిన అంశాలనీ ఆ రంగాలలో నిర్ణీత లక్ష్యాలను చేరవలసివుందనీ చెప్పారు.

బీహారులో వరద సహాయ కార్యక్రమాలకు తక్షణసహాయంఅందచేయబడుతుందనీ ఒరిస్సాకు సహాయం అందచేసే విషయంలో పరిశీలన జరుగుతుందనీ చెప్పారు.

రాష్ట్రాలు తక్షణ అవసరాలను తీర్చుకొడానికి వీలుగా, ముందుగా ప్రణాళికా సహాయం విడుదల చేయబడిందని చెప్పారు అయితే ఆహార అవసర నిలవలు 1 2 కోట్ల టన్నులు ఏర్పాటు చెయ్యవలసి వుందని, పంటలు బాగా పండినప్పటికీ, ఆహారధాన్యాలు దిగుమతి చేసుకుంటేనేకాని అవసర నిలవలు ఏర్పాటు చెయ్యడం సాధ్యం కాదని తెలిపారు. అయితే ఆహార ధాన్యాలు ఏ స్థాయిలో దిగుమతి చేసుకునేదీ ఆయన బయట పెట్టలేదు

ప్రపంచ బ్యాంకు సహాయం

భారతదేశ రూరల్ బ్యాంకు పథకానికి సహాయపడేందుకు, పట్టణ ప్రాంతాలలోని పేద ప్రజల పరిస్థితులను మెరుగుపరచేందుకు అనువు జరిపే ప్రాజెక్టులకు సహాయం అందచేసేందుకు ప్రపంచ బ్యాంకు వాగ్దానం చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మెక్‌నమారాతో రూరల్ బ్యాంకు పథకంపై చర్చలు జరిపినట్లు తెలిపారు

నూనెపరిశోధన కార్యక్రమాలకు ప్రపంచ బ్యాంకు సహాయమై తాను చర్చించలేదని అయన చెప్పారు. అయితే నూనె పరిశోధన కార్యక్రమాలు నిర్వహణకు విదేశీ మారకం సమస్య అడ్డంకి కాబోదని అన్నారు.

సూపర్ థర్మల్ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం చేస్తానని ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు సూచనప్రాయంగా తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని విదేశీ మారకం నిలువను పునర్నిర్ణయించేందుకు వీలుగా, దేశంలోని బంగారు నిల్వలను ప్రస్తుతం అమ్మబోడంలేదని చెప్పారు.

1975 సంవత్సరం తర్వాత, నూనె సౌకర్యాలు కొనసాగవనీ, అందుకు ట్రస్టు నిధి ఏర్పాటుకు చాలాకాలం పడుతుందని, అందుచేత తీవ్రంగా దెబ్బతినే దేశాలకు సహాయపడేందుకుగాను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చెయ్యవలసి వుంటుందనీ చెప్పారు.

అయితే ఆ విషయం 1976జనవరిలో జమైకాలో జరిగే ఇంటరిం కమిటీ సమావేశంలో నిర్ణయం జరుగుతుందనీ అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ బంగారు నిలవలలో ఆరింట ఒక వంతు మాత్రమే పేద దేశాలకు సహాయపడేందుకు అమ్మడం జరుగుతుందనీ, అందువల్ల 150 కోట్ల డాలర్లు లభిస్తుందనీ అయితే బంగారం అంతా ఒకేసారి అమ్ముడు పోదనీ, దశలవారీగా అమ్ముడుపోతుందనీ అన్నారు.

వివిధ రాష్ట్రాలకు రు.68 కోట్ల స్వల్పకాలిక రుణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ప్రధానంగా, 1975 ఖరీఫ్ పంట కార్యక్రమానికిగాను విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు, తదితర వ్యవసాయ పరికరాలను కొనుగోలుచేసి పంపిణీ చేయటానికి వివిధ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం యింతవరకు రు. 8కోట్ల స్వల్పకాలిక రుణాలను మంజూరు చేసింది.

సన్నకారు, మధ్యతరహా రైతులకు ప్రాధాన్యతమివ్వాలని కేంద్రం రాష్ట్రాలను కోరింది

రుణాలు పొందిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా వుంది.

న్యూయార్క్‌లో 65000 మంది టీచర్ల సమ్మె

న్యూయార్క్, సెప్టెంబర్ 10

న్యూయార్క్‌లో 65 వేలమంది టీచర్లు నిన్నటినుంచి సమ్మె ప్రారంభించడంతో మొత్తం ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతపడ్డాయి. ఈ నగరంలో లక్ష పదివేలమంది విద్యార్థులున్నారు.

చికాగోలో వారం రోజులనుండి టీచర్ల సమ్మె సాగుతూంది.

జీతాల పెంపు, సర్వీసు పరిస్థితుల మెరుగుదలకోసం టీచర్లు సమ్మె చేయడం గతఏడాదికంటె ఈ సంవత్సరం పెరిగింది దేశంలోకల్లా పెద్ద ఉపాధ్యాయ సంఘమైన "నేషనల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్" అనుబంధ సంస్థలు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 43 సమ్మెలు చేయవలసివచ్చింది ఈ ఏడాది ఇప్పటికి 83 సమ్మెలు జరిగాయి. గత ఏడాది ఈ సమయానికి 65 సమ్మెలు జరిగాయని ఈ సంస్థ తెలిపింది

63 మంది మిజో తిరుగుబాటుదార్ల లొంగుబాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

నిషేధించబడిన మిజో నేషనల్ ఆర్మీకి చెందిన 63 మంది నేడు ఇజ్వాల్‌లో జరిగిన ఉత్సవంలో ప్రభుత్వ అధికార్లకు లొంగిపోయారు.

మిజోరం రాజధాని నుండి యిక్కడికి అందిన సమాచారం ప్రకారం మిజో నేషనల్ ఆర్మీ కెప్టెన్ రాల్కూమా నాయకత్వాన లొంగిపోయిన వారిలో యిద్దరు కెప్టెన్లు, ముగురు లెప్టినెంట్‌లు, ఒక సెకెండు లెప్టినెంట్‌లు వున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మిజోరం గవర్నర్‌ శ్రీ యస్. కె సిబ్బల్ అధ్యక్షత వహించగా ముఖ్యమంత్రి, యితర మంత్రులు, స్పీకర్, శాసనసభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సైనిక, పౌర అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాల్కూమా ఒక ప్రకటనచేస్తూ దేశంపట్ల రాజ్యాంగంపట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు. మిజోరంభారత్‌లో అంతర్భాగమన్న విషయాన్ని తాము గుర్తించామని అన్నారు.

అధికార్ల వసతిపై ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ప్రభుత్వాలు పనిచేస్తున్న చోటసొంత ఇళ్ళున్న ప్రభుత్వాధికారులు అక్టోబరు 1 నుండి మూడు నెలల వ్యవధిలో ప్రభుత్వం మిచ్చిన గృహాలను ఖాళీచేయాల్సివుంటుంది. లేకపోతే మార్కెట్ రేటుకు వారివద్ద అద్దె వసూలు చేయబడుతుందని అధికార ప్రకటన నేడిక్కడ తెలిపింది.

ఉద్యోగంచేసే ప్రాంతంలో స్థానికంగా, లేదా పొరుగున ఉన్న మునిసిపాలిటీలో సొంత నివాసమున్న అధికార్లకు భవిష్యత్తులో ప్రభుత్వ వసతి కల్పించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇక ముందుకూడా ఏ అధికారి అయినా ప్రభుత్వ సాయంతోగానీ, స్వయంగానైనా తన ప్రాంత పరిమితిలో ఇల్లు కట్టినా, తన పేరుతోగానీ, కుటుంబ సభ్యుల పేరుతోగానీ ఇంటి యజమాని అయినా ఆయన ఇల్లు నివాస యోగ్యమైనదని తేదీనుండి ప్రభుత్వ వసతిని ఖాళీచేయాల్సి వుంటుంది.

సొంత నివాస గృహాలున్న వారూ లేని వారూ తమ వివరాలను అక్టోబరు 15 లోగా ప్రభుత్వానికి సమాచారం అందజేయాలి. తప్పుడు సమాచారం ఇచ్చేవారిపై తీవ్ర చర్యలు తీసుకుంటారు.

వివిధ మంత్రిత్వశాఖలు ఇతర అధికార్ల కంట్రోలులో ఉన్న ప్రభుత్వవసతికి ఈనిర్ణయాలు సమంగా వర్తించబడతాయి. అయితే ఉద్యోగం ఇచ్చేటప్పుడు ఒప్పందం మేరకు అధికార నివాసం, లేదా అద్దెలేని వసతిపొందిన వారికిది వర్తించబోదు.

విజయవాడలో 'అందాలరాణి' పోటీ

విజయవాడ, సెప్టెంబరు 10

విజయవాడ ఇన్నర్‌వీల్ క్లబ్ వారు అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా "అందాల రాణి" పోటీ, సికింద్రాబాద్ నిర్వాణా బ్యూటిక్ వారిచే "ఫ్యాషన్ పెరేడ్" మరియు "శాంత నవవధువుల అలంకరణ" మొదలగునవి అక్టోబరు 26 వ తేదీ ఆదివారంనాడు విజయవాడలో ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ఉత్సవంలో ప్రసిద్ధ సినీనటి కుమారి వాణిశ్రీ ముఖ్యఅతిథిగాను, ప్రఖ్యాత దర్శకుడు శ్రీ కాశీనాధుని విశ్వనాథ్ ప్రధాన న్యాయనిర్ణేతగాను పాల్గొంటున్నారు. అందాల రాణి"కి వెండికిరీటం ఇతరులకు అనేక బహుమతులు ఇవ్వబడతాయి.

ఈ పోటీలో సం. 16 24 మధ్య వయస్కులు ఏ ప్రాంతం వారైనా (వివాహితులు కూడా) పాల్గొనవచ్చును. వివరములకు 25 పైసలు స్టాంపుతో స్వంత చిరునామా గల కవరును - శ్రీమతి జె కామేశ్వరి శంకర్, శ్రీభాగ్, సూర్యారావు పేట, విజయవాడ - 2 కు పంపవలసివుంటుంది.

హింసాకాండకు చక్కని నిదర్శనం

మాస్కో, సెప్టెంబరు 10

అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్‌ఫోర్డుపై హత్యా యత్నం ఆ దేశంలోని హింసాకాండ ధోరణికి చక్కని నిదర్శనంగా ఉన్నదని సోవియట్ పత్రికలు వివరించాయి.

అమెరికా రాజకీయ ప్రచార రంగంలో హత్యా యత్నాలు శాశ్వత లక్షణంగా తయారవుతున్నట్లు కనిపిస్తున్నదని సోవియట్ యువ కమ్యూనిస్టుల పత్రికా "కామ్సో మోల్‌స్కాయా ప్రావ్దా" ఒక వ్యాసంలో స్పష్టీకరించింది.

సామూహిక హత్యాకాండకు కుట్రలు పన్నిన ఛార్లెస్ మాన్సన్ సంఘానికి చెందిన మిస్ ఆలాన్స్‌ఫ్రోమ్ మొన్న శాక్రమెంటోలో ఫోర్డుపై హత్యా యత్నం చేసిందని వచ్చిన వార్తను ప్రస్తావిస్తూ హింసాకాండలు రుజాగ్రస్త సమాజం సంతతి అని ఆ పత్రిక తెలిపింది మారణాయుధాల ప్రయివేటు అమ్మకాలను నిషేధించాలంటూ అమెరికా ప్రజానీకం పదే పదే డిమాండు చేస్తున్నదని వివరించింది.

దేశంలోని హింసాకాండ వాతావరణం కారణంగా ప్రతి అమెరికా అధ్యక్షుడు ఆత్మరక్షణ గురించి అనిశ్చిత పరిస్థితిలో వుండడం కొనసాగిస్తాడని దేశాన్ని ఏలుతున్న హింసాకాండను గురించి అమెరికా ప్రజలు మరోసారి పునఃపరిశీలించడం ప్రారంభించారని ఆ పత్రిక తెలిపింది.

ఫాసిస్టు ప్రమాద ప్రతిఘటనకు ప్రజల్ని సమాయత్త పరచడంలో కళారూపాలపాత్ర

ఖమ్మంలో ప్రజానాట్యమండలి శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టుసమితిసహాయకార్యదర్శి శ్రీగిరిప్రసాద్ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, సెప్టెంబరు 10

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఫాసిస్టు శక్తుల ప్రమాదానికి వ్యతిరేకంగా ప్రజలు సాగిస్తున్న పోరాటంలో సమీకరణ సాధనాలుగా వివిధ కళారూపాలను ప్రజానాట్యమండలి రూపొందించాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ ఉద్బోధించారు.

ఈ నెల 8 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి యిక్కడ నిర్వహిస్తున్న శిక్షణా శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

ఉత్తేజకర వాతావరణంలో శిక్షణా శిబిర ప్రారంభోత్సవం స్థానిక వర్తక సంఘం భవనంలో ప్రజానాట్యమండలి పతాకాన్ని శ్రీ తుమ్మల కేశవరావు ఆవిష్కరించడంతో మొదలైంది. శ్రీ మోహన్‌దాస్ అధ్వర్యంలో హైద్రాబాదుశాఖ దళానికి చెందిన శ్రీయుతులు ప్రభు, రామచంద్రారెడ్డి దేశభక్తి గేయం, మరో 10 సంవత్సరాల బాటని 'తెలుగు వీర లేవరా' అన్న గేయాలాపనలతో సభ ప్రారంభమైంది. ప్రభు, రామచంద్రారెడ్డి దళం పాడిన 'నాంపల్లి స్టేషనుకాడ' అన్న పాటకు పదే పదే కరతాళ ధ్వనాలు మిన్నుముట్టాయి. మూడు రోజులనుండి జోరున వర్షం కురుస్తున్నప్పటికీ శిక్షణా శిబిరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి 150 మందికి పైగా కళాకారులుహాజరవుతున్నారు.

రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు శిబిరం నిర్వహణ లక్ష్యాన్ని వివరించి ముఖ్య అతిథులను, ఆహ్వాన సంఘ బాధ్యులను వేదికపైకి ఆహ్వానించారు.

రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీ వి. నాగభూషణం, ప్రారంభకులు శ్రీ గిరిప్రసాద్, అభ్యుదయ రచయితల సంఘం ముఖ్యులు శ్రీయుతులు గజ్జెల మల్లారెడ్డి రాంభట్ల కృష్ణమూర్తి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గసభ్యులు శ్రీ కె ప్రతాపరెడ్డి, ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు శ్రీ రజబలీ, పలువురు జిల్లా కమ్యూనిస్టు నాయకులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ అద్దేపల్లి మాధవరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి.వి. చౌదరి, కోశాధికారి శ్రీ మలిశెట్టి వరదయ్య, ఉపాధ్యక్షులు శ్రీయుతులు డా॥ గోర్కి, బి. యస్. కృష్ణమూర్తి, ఆర్. సత్యనారాయణ, రామారావు, వి. నరసింహం. కె రాఘవేంద్రరావు, డాక్టర్ కె. వెంకటరెడ్డి, సి. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి శ్రీ సి మోహన్‌దాస్ ప్రభృతులు వేదికపై ఆసీనులయ్యారు.

శ్రీ టి వి. చౌదరి స్వాగతం చెబుతూ గతంలో ఆంధ్రప్రజల సాంస్కృతిక, వైజ్ఞానిక పురోగతికి ప్రజానాట్యమండలి సలిపిన కృషి బహుముఖమైనదని, గత సంవత్సరం విజయవాడలో పునరుద్ధరింపబడిన ప్రజానాట్యమండలి ప్రప్రథమ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని ఖమ్మం పట్టణంలో నిర్వహించడం ఈ ప్రాంతానికి గర్వకారణమని, ఈ శిబిరం అన్ని విధాలా జయప్రదమయ్యేందుకు ఆహ్వాన సంఘం సహాయ సహకారాలు అందచేస్తుందని పేర్కొన్నారు.

శ్రీ గిరిప్రసాద్ ప్రసంగం

శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రగతిశీల భావాలకు, ప్రజా ప్రయోజనాలకు అంకితమైన కళాకారులు ప్రజానాట్యమండలి ద్వారా చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కళారూపాలు ప్రాచీనమైనవే కావచ్చు, కొత్తవీకావచ్చు. కాని వాటి ద్వారా ప్రజలకిస్తున్న సందేశం, చేస్తున్న ప్రబోధం ఏమిటన్నదే ముఖ్యమనీ, ఆయన అన్నారు. కళాకారులకు స్పష్టమైన అభిప్రాయాలు, ప్రజలపట్ల, వారి ఉద్యమాలపట్ల సానుభూతి, అన్నింటికీమించి ప్రజలకు సుగ్రాహ్యమూ, సుబోధకమూ అయిన కళారూపాల ఎంపిక అత్యవసరమైన వన్నారు.

గతంలో ప్రజా ఉద్యమాల లక్ష్యాలతో మమేకమై ప్రజా నాట్యమండలి అగణిత కృషిచేసిన విశిష్టచరిత్రను ప్రస్తావిస్తూ ఈనాడు దేశం ఫాసిస్టుశక్తుల తీవ్ర ప్రమాదం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో తిరిగి ప్రజానాట్యమండలి ప్రజలపట్ల తనకుగల చారిత్రక కర్తవ్యాలను, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు సుశిక్షితులైన కళాకారులను సునిశితమైన కళారూపాలను తయారుచేసుకోవాలని, అందుకు ఈ శిబిరం చక్కని అవకాశమని అన్నారు.

పరస్పర జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను, పరిణామాలను సరిగా అర్థం చేసుకొన్నప్పుడే ప్రపంచవ్యాపితంగా సామ్రాజ్యవాద, నయా వలసవాదశక్తులు, అంతరంగికంగావారితోసన్నిక్కైనఫాసిస్టుశక్తులుజరుపుతున్న కుట్రలను ప్రతిఘటించేందుకు ప్రజలను కళారూపాలద్వారా చైతన్యయుతుల్ని చేయగలం సుశిక్షితమని శ్రీ గిరిప్రసాద పేర్కొన్నారు.

ఫాసిస్టు ప్రమాన్ని నిర్ణయాత్మకంగా ఓడించడం, ప్రగతిశీల సామాజిక పరివర్తనకు ప్రజల్ని సమీకరించడం యీ రెండూ నేటి ప్రధాన కర్తవ్యాలని, వీటి సాధనకు గత విశిష్ట సాంప్రదాయాల కనుగుణ్యమైన రీతిలో ప్రజానాట్యమండలి కృషి వుంటుందనే ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు.

శ్రీ ప్రతాపరెడ్డి

ప్రజా సమస్యలను యితి వృత్తాలుగా స్వీకరించి వివిధ కళారూపాలద్వారా ప్రజల చైతన్యాన్ని, సంఘటితశక్తిని అభివృద్ధి చేయడం ప్రజానాట్యమండలి ప్రధానాశయమని, ఔత్సాహికులయిన యువ కళాకారులకు తరిఫీదుయిచ్చి వారిలోని నిగూఢ ప్రతిభా విశేషాలను వెలికితెచ్చి సుశిక్షితులను చేయడానికి ఈ శిబిరం వుపయోగ పడుతుందని శ్రీ ప్రతాపరెడ్డి అన్నారు.

ప్రజానాట్యమండలి ఆనాడు సుప్రసిద్ధమయిన 'మాభూమి', ముందడుగువంటి నాటకాలద్వారా, బుర్రకథలు, గొల్లసుద్దులు విచిత్రవేషాలు మొదలయిన జానపద రూపాల ద్వారా ప్రజా చైతన్య దీప్తికి పెట్టిన వరవడిలో ఈనాటి సమస్యలను తీసుకొని కళా రూపాల్ని మలుచుకోవాల్సి వుందని అన్నారు.

ఈ బృహత్తర కర్తవ్య నిర్వహణకు యిలాంటి శిబిరాలింకెన్నో నిర్వహించాల్సి వుందని అన్నారు.

శ్రీ మల్లారెడ్డి

ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ సాంస్కృతిక వేదికగా ఆవిర్భవించిన ప్రజానాట్యమండలి మరుగుపడ్డ జానపద కళారూపాల్ని సానబెట్టి మణిపూసల్లాంటి కళాఖండాల్ని ప్రగతిశీలురైన కళాకారుల్ని తయారుచేసిందనీ, తెలుగునాట వికాస, సంస్కరణ చైతన్యాల్ని రగుల్కొల్పిందనీఉగ్గడించారు.

దేశంలో నాటికీ నేటికీ సాంకేతికంగా ప్రజాసాధనాలుగా కళారూపాల్లో మార్పు వచ్చినా సామాజిక లక్ష్యశుద్ధితో దీక్షాయుతంగా ప్రజాప్రయోజనాలకై కృషిచేసే కళాకారులు, సంస్థల అవసరం ప్రస్తుతం ఎంతో వుందని అన్నారు. ఈ విషయంలో ప్రజానాట్యమండలి కృషికి అభ్యుదయ రచయితల సంఘం చేదోడువాదోడుగా ఎల్లప్పుడూ వుంటుందని శ్రీ మల్లారెడ్డి చెప్పారు.

శ్రీ నాగభూషణానికి ఘన సన్మానం

ఖమ్మం, సెప్టెంబరు 10

ప్రదేశ్ ప్రజానాట్యమండలిశిక్షణాశిబిరం ప్రారంభోత్సవానికి హాజరయేందుకు యిచటకివచ్చిన సుప్రసిద్ధ చలనచిత్రనటులు నాటక ప్రయోక్త శ్రీ వి. నాగభూషణానికి ఘనంగా సన్మానం జరిగింది

ప్రజానాట్యమండలి ధృవతార కీర్తిశేషులు డా॥ గరికిపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన యీ సన్మాన సభకు ప్రజానాట్యమండలి శిక్షణా శిబిరం ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అద్దేపల్లి మాధవరావు అధ్యక్షత వహించారు.

సభాధ్యక్షులు, ఆహ్వానసంఘం కోశాధికారి శ్రీ మలిసెట్టి వరదయ్య శ్రీ నాగభూషణానికి శాలువా కప్పారు. ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ టి. వి. చౌదరి సన్మానపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి ప్రసంగిస్తూ తన కళావైదుష్యాన్ని ప్రజలకోసం వినియోగం చేసినప్పుడే సార్థకత వుంటుందనీ, మన రాష్ట్రానికి చెందిన అలాంటి సార్థక కళాకారుల్లో శ్రీ నాగభూషణం ప్రముఖులని అన్నారు. నాటకరంగం సినిమారంగాలలో విలక్షణ సంస్థయన్న వాస్తవాన్ని ఆచరణలో నిరూపించిన విశిష్టనటుడు శ్రీనాగభూషణం అని ప్రశంసించారు. ఆదర్శము కళాకారునికి అవసరమైన చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, పట్టుదల, శ్రమ కొల్లలుగా వున్నవాడు శ్రీ నాగభూషణం అవిశ్రాంతకళా సత్యం ప్రశంసించారు. శ్రీ గుమ్మడి కుటుంబరావు ప్రభృతులు కూడా మాట్లాడారు.

శ్రీ నాగభూషణం సమాధానం

సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ శ్రీ నాగభూషణం తన కెన్నోచోట్ల ఎన్నో సందర్భాల్లో సన్మానాలు జరిగినా యిందరు ప్రజా కళాకారుల మధ్య మనందరికీ గురుమాన్యులైన కీర్తిశేషులు డా॥ రాజారావు వర్ధంతి సందర్భంగా జరిగిన ఈ సన్మానం విలువైనదిగా భావించుకున్నట్లు పేర్కొన్నారు. పొగడ్తలకు పొంగి లేదా విమర్శలకు క్రుంగి నాటకాలు తాను ప్రదర్శించటంలేదనీ, ప్రజల ఆశయాలను ప్రతిబింబించేకళారూపంగాభావించినందునే తాను నాటకాల కెప్పుడూ ప్రాధాన్యత యిస్తానని అన్నారు.

అనేక కారణాల వల్ల మధ్య కొంత నిస్తేజంగావున్న ప్రజానాట్యమండలి నిరుడు పునరుద్ధరింపబడటం, తిరిగి యీ ఏడాది యిక్కడ పెద్దఎత్తున శిక్షణాశిబిరం నిర్వహించడం ప్రజా కళావికాసానికి శుభసూచన అని అన్నారు.

సభా కార్యక్రమాలకు ముందు డా॥ రాజారావుకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ టి వి. చౌదరి వందన సమర్పణ చేశారు.

పత్రికాపరిశ్రమపై గుత్త వర్గాల పట్టు తొలగింపుకు విజ్ఞప్తి

ఇండియన్ జర్నలిస్టు ఫెడరేషన్ తీర్మానం

హైద్రాబాద్, సెప్టెంబరు 9

పత్రికా పరిశ్రమను గుత్త పెట్టుబడిదారుల కబంధ హస్తాలనుండి తొలగించి ప్రజా తంత్రీకరణ చేయాలని అఖిలభారత జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

రెండురోజులపాటు జరిగిన ఫెడరేషన్ కార్యవర్గం నిన్నరాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ త్వరితంగాను, చిత్తశుద్ధితోను ప్రధానిఆర్థికకార్యక్రమం అమలుజరపటంలో జర్నలిస్టుల పూర్తి సహకారముంటుందని తెలిపింది.

అయితే ఆర్థిక కార్యక్రమం అమలు విజయం స్వార్థపర వర్గాల ఆధిపత్యం గల అనేక సంస్థలను పునర్వ్యవస్థీకరించటంపై ఆధారపడి వుంది. తక్షణం పునర్వ్యవస్థీకరించవలసిన అటువంటి పరిశ్రమ గుత్త పెట్టుబడిదారుల అదుపులజమాయిషీ క్రిందగల పత్రికారంగం. అందువల్ల పత్రికారంగంపై గుత్త పెట్టుబడిదారుల కబంధ హస్తాన్ని రద్దుచేసి, ప్రజాతంత్రీకరణ చేయాలి.

వాణిజ్య ప్రకటనల విధానాన్ని క్రమబద్ధం చేయడంద్వారా చిన్న, మధ్యతరహా పత్రికలకు ప్రభుత్వం సహాయం చేయాలని మరో తీర్మానంలో కోరింది. వేతన సంఘం నిర్ణయాలను, చట్టబద్ధమైన యితర బాధ్యతలను అమలుపరిచే షరతులపై చిన్న, మధ్యతరహా పత్రికలకు సహాయం అందచేయాలని కోరింది

ఐ యఫ్ డబ్ల్యు. జె కి అనుబంధింపబడిన అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు. ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్ బి. కొల్పే సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర రాజకీయ పాఠశాల

హైద్రాబాద్, సెప్టెంబరు 10

గతంలో సర్క్యులర్ ద్వారా తెలిపినట్లుఈనెల18వ తేదీనుండి25వ తేదీవరకు విజయవాడ, విశాలాంధ్ర కార్యాలయంలో రాష్ట్ర రాజకీయ పాఠశాల జరుగుతుందని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు తెలుపుతోంది. నిర్ణయించిన మేరకు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరింది.

సెప్టెంబర్ 28 నుండి మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 10

ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలో ఎంట్రెన్స్ పరీక్షలు యీనెల 28 వ తేదీ నుండి విశాఖ, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, వరంగల్, హైదరాబాదులలో జరుగుతాయి.

ఈ పరీక్షలకు సిలబస్ ఇంటర్మీడియట్ స్టాండర్డ్ వరకు ఉంటుంది. ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు దరఖాస్తుపెట్టి, ప్రభుత్వ కళాశాలల్లో ఎంపిక కావాలనుకునే అభ్యర్థులు ప్రభుత్వ కళాశాలలకు కూడా దరఖాస్తులు పెట్టాలి. వారు ప్రైవేట్ కళాశాలల్లోనే పరీక్షకు హాజరుకావాలి.

కాకతీయ మెడికల్ కాలేజీకి దరఖాస్తుపెట్టి ప్రభుత్వ కాలేజి ఎంపికకై పరిగణను కోరే వారు ఇంగ్లీషు ప్రశ్నా పత్రానికి, కూడా సమాధానాలు రాయాల్సి ఉంటుంది.

(వి. వి.)

గిద్దలూరులో వేరుశెనగనూనె స్వాధీనం

ఒంగోలు, సెప్టెంబరు 10

ధరల పట్టికను ప్రదర్శించనందుకు గిద్దలూరులోని రెండు కంపెనీల నుండి రు. 1,12 లక్షల విలువచేసే వేరుశెనగనూనె ప్రకాశంజిల్లా సివిల్ సప్లయిస్ అధికారి శ్రీ యం. యస్. రహీం స్వాధీనం చేసుకున్నారు

అలాగే మరో వ్యాపారి శ్రీ చిన్న సుబ్బారాయుడు షాపునుండి రు. 5 వేల విలువ చేసే ఆహార ధాన్యాలనుకూడ ఆయన పట్టుకున్నారు.

కట్నాలు వద్దని 100 మంది ప్రతిన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

తమ వివాహాలలో వరకట్నాలను అంగీకరింపబోమని వందమంది యువకులు నేడు ప్రధాని శ్రీమతి గాంధీ ముందు ప్రతిన బూనారు.

వరకట్న దురాచారాన్ని అంతం చేయాలని శ్రీమతి గాంధీ యిచ్చిన పిలుపును హర్షిస్తూ వారామె యింటికి వెళ్ళారు వ్యక్తిగతంగానూసమిష్టిగానూ వరకట్నానికివ్యతిరేకంగా పోరాడతామని యువకులు ప్రమాణం చేశారు. వారంతా ఢిల్లీ నగర యువజన కాంగ్రెసు కమిటీ 8 విభాగాలకు చెందినవారు

ఆధునిక సమాజంలో కూడా వరకట్న సాంప్రదాయం కొనసాగుతూండంటే ఆశ్చర్యకరంగా వుంటుందని శ్రీమతి గాంధీ అన్నారు. ప్రతినబూనిన యువకులను ఆమె అభినందించారు. ఇతర రంగాలలో కూడా సమాజానికి కొత్త పంథాను యువతరం ఏర్పరచాలని చెప్పారు.

ఆర్థిక మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ సామాజిక పరివర్తనలేనిదే దేశం పురోగమించలేదు. విప్లవాత్మక మార్పుల గురించి మాట్లాడడం బహు తేలిక. వాటిని అమలు చేయడమే కష్టం. త్యాగాలకూ, కష్టనష్టాలకూ యువజనులు సిద్ధపడకపోతే మార్పులు రావు మార్పులు తేవడం యువకులు సహకరించాలి. ప్రభుత్వమే వాటిని తీసుకురాలేదు. జీవితంలో ఎన్న చిన్న పనులే చేయలేనివారు "పెద్దపనులసలే చేయలేరు" అని ప్రధాని చెప్పారు.

సినాయ్ ఒప్పందంపై శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

పశ్చిమాసియాలోని అన్ని ఆక్రమిత భాగాలనుండి ఇజ్రాయిల్ సైన్యాలు పూర్తిగా వైదొలిగితే కాని, పాలస్తీనా ప్రజల న్యాయసమ్మతమైన హక్కులను గుర్తిస్తే కాని పశ్చిమాసియాలో సుస్థిరశాంతి నెలకొనదని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ విస్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత సడలడం మంచిదేనని సినాయ్ ఒప్పందంపై ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పశ్చిమాసియా సమస్యకు సంబంధించి నంతవరకు, అరబ్బు ప్రజల మౌలికసమస్య అయిన ఆక్రమిత అరబ్బు భూభాగాలనుండి ఇజ్రాయిల్ సేనలు పూర్తిగా ఉపసంహరించుకుని, పాలస్తీనా ప్రజల న్యాయసమ్మతమైన హక్కులను ఇజ్రాయిల్ గుర్తించే వరకూ భారతదేశం వారి మౌలిక సమస్యలను బలపరుస్తూనే వుంటుందని ఆయన తెలిపారు.

ప్రధానితో భేటీ

విదేశాంగమంత్రి శ్రీ చావన్ నేటి మధ్యాహ్నం ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

లిమాలో జరిగిన అలీనదేశాల విదేశాంగ మంత్రులసభ, ఇంకా కొనసాగుతున్న ఐ. రా. స జనరల్‌అసెంబ్లీ ప్రత్యేక సమావేశం గురించి అయన వివరించారు

గ్రామీణ ప్రాంతాల్లో ఇంధన కేంద్రాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా వ్యవసాయ పనుల కవసరమైన పెట్రోలియం ఉత్పత్తుల పంపకానికై ఇంధన సరఫరా కేంద్రాలను ఏర్పరచాలని డామెల్ కమిటీ సిఫార్సు చేసింది.

పెట్రోలియం ఉత్పత్తుల పంపకంపై నియమించబడిన ఈ కమిటీ అధ్యక్షుడు తాత్కాలిక నివేదికను పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ కె డి. మాలవీయాకు నేడు సమర్పించారు కిరోసిన్‌కు తహసీల్, తాలూకా స్థాయిల్లో బల్క్ కేంద్రాలు ఏర్పరచాలని సూచించారు.

జంటనగరాల్లో 10 వేల మందికి ఇళ్ళస్థలాల పట్టాలు

హైదరాబాదు సెప్టెంబరు 10

జంటనగరాల మురికివాడల్లో నివసించే పదివేలమంది ఈ ఏడాది అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున తమ ఇళ్ళ స్థలాల యజమానులు కానున్నారు.

ఆరోజు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వారికి స్థలాల పట్టాలిస్తారు. మురికివాడల్లో నివసించే మిగతా పేదలకు యిళ్ళస్థలాలిచ్చేందుకు జంటనగరాల్లోనూ చుట్టుపక్కల ప్రభుత్వం మరింత భూమి సేకరిస్తుందని ఆయన నేడు పత్రికలవారికి చెప్పారు.

అవసరమైతే వారు కొత్త ప్రాంతాలకు తరలేందుకు సిద్ధంగా వుండాలన్నారు

పాఠశాల విద్యార్థులలో గుండె జబ్బులు

విజయవాడలో పరీక్ష

విజయవాడ, సెప్టెంబరు 10

ఉన్నత పాఠశాల విద్యార్థులలో గుండె జబ్బు ఎవరికైనా వున్నదేమో పరీక్షించే కార్యక్రమాన్ని విజయవాడ జేసీస్ చేపట్టింది.

ఈ కార్యక్రమం ప్రకారం పట్టణంలో 21 మున్సిపల్ ప్రయివేట్ పాఠశాలలలోని ప్రతి విద్యార్థిని డాక్టర్లు పరీక్షిస్తారు. ఎవరికైనా గుండెజబ్బు చిహ్నాలువుంటే ఉచితంగా ఎక్స్‌రే మొదలైన పరీక్షలు కూడ చేస్తారు పట్టణంలో దాదాపు 20 వేలమంది ఉన్నత పాఠశాలల విద్యార్థులు వున్నారు. ఈ నెల 15 వ తేదీన యీ కార్యక్రమం ప్రారంభమవుతుంది. దాదాపు నెలరోజులు జరుగుతుంది. డాక్టర్లు ఆయాపాఠశాలలకు వెళ్ళి పరీక్షిస్తారు.

డాక్టర్ కె. మధుసూదనరావు, శ్రీమతి కె వసుమతి, డాక్టర్ యు. వీరకుమార్. డాక్టర్ టి, సుబ్రహ్మణ్యశర్మ డాక్టర్ యు. వెంకటరత్నం, డాక్టర్ పి యస్. భాస్కరికుమార్‌లు యీ పరీక్షను ఉచితంగా చేయనున్నారు.

తల్లి గర్భవతిగావున్న సమయంలోవచ్చే వ్యాధుల కారణంగా కొంతమంది గుండెజబ్బుతోనే జన్మిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు సిగిరెట్లు త్రాగితే బిడ్డలకు గుండెజబ్బు వచ్చే ప్రమాదం వుంది.

వేశ్య విరాళం

లండన్, సెప్టెంబరు 10

కాన్సర్‌పై పరిశోధనకు 32 వేల పౌండ్లు విరాళమిస్తూ లండన్ వేశ్య వీలునామా రాసింది.

సోహో ప్రాంతంలో ఉండే జీన్ ఓడెట్ జోలియట్ వెస్టర్న్ గత మేనెలలో దగ్ధమవుతున్న భవంతిపై కిటికీనుండి దూకి మరణించింది. ఆమె పరిచారిక మంటలలో చిక్కుకుని చనిపోయింది.

"వేశ్యలు" అనే గ్రంథం రాసిన డెనిస్ విన్ ఈమె మరణంపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

"విలాసాలూ, దుస్తులపైనే వేశ్యలు డబ్బు తగలేస్తారనే అపభ్రంశఉంది. కానీ వేశ్యలు డబ్బుఆదా చేయడం ఎక్కువవుతుంది.

భారత్ సేవక్ సమాజ్ మహాసభ

హైదరాబాద్, సెప్టెంబరు 10

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు కృషి చేయాలని భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు స్వామి హరినారాయణానంద నేడిక్కడ అన్నారు.

సమాజ్ రాష్ట్రశాఖ మహాసభను ఆయన ప్రారంభించారు. సభ మూడురోజులపాటు జరుగుతుంది. అవినీతి, కల్తీలకు వ్యతిరేకంగా పోరాడుతూ ధరలు తగ్గించేందుకు సమాజ్ పంచసూత్ర పథకం చేపట్టిందని ఆయన అన్నారు.

దశాబ్ది క్రితం ఏర్పడిన సమాజ్ కార్యకలాపాలను రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఎం సుబ్బారావు వివరించారు.

మాతృదేశ సేవలో క్రమశిక్షణ అవశ్యకత

ఎయిర్‌ఫోర్సు అకాడమీ కాడెట్లకు రాష్ట్రపతి విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబరు 10

భారత వైమానిక దళానికి చెందిన ప్రధాన శిక్షణాసంస్థ ఎయిర్ ఫోర్సు అకాడమీకి భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నేడు అవార్డులు బహూకరించారు. ఆసియాలో కెల్లా యిటువంటి సంస్థ ఇదొక్కటే.

మాతృభూమి సేవలో నైపుణ్యం, విశ్వాసం, క్రమశిక్షణ ప్రదర్శించవలసిందిగా ఆయన కాడెట్లకు విజ్ఞప్తి చేశారు. దేశ గౌరవ ప్రతిష్ఠలను పరిరక్షించడంలో కాడెట్లు ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసివుందని, పోరాటరంగంలో కాని, రక్షణ రేఖలో గాని, ఇతర బాధ్యతలు నిర్వహించేప్పుడు కాని కాడెట్లు ప్రదర్శించే విశ్వాసపాత్రత, త్యాగంపైనే దేశం ఆధారపడివుంటుందని అయన చెప్పారు.

అచిరకాలంలోనే జాతీయంగాను, అంతర్జాతీయంగాను గుర్తింపు పొందినందుకు అకాడమీని ఆయన ప్రశంసించారు

అకాడమీలో వైమానికదళ పైలెట్లకు సాంకేతికేతర డ్యూటీ సిబ్బందికి, నౌకాదళ పైలెట్లకు, యితర మిత్రదేశాల ఆఫీసర్లకు శిక్షణ యివ్వబడుతుంది

రక్షణ సర్వీసులకు అకాడమీ ప్రశంసనీయమైన సేవచేసిందని, ఆఫీసర్లనైపుణ్యం సాహసం ప్రదర్శిస్తున్నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశంలో అభినందనలు తెలిపారు.

పోర్టులూయీ (మారిసస్, సెప్టెంబరు 10

మారిషస్‌దీవి రాజధాని పోర్టులూయీలో నేటి మధ్యాహ్నం పెద్దపేలుడుజరిగి మంటలు వ్యాపించాయి.

పాట్నాకు వరదల నివారణకై బీహార్ ప్రభుత్వ చర్యలు

ప్రధాన కార్యదర్శి వివరణ

పాట్నా, సెప్టెంబరు 10

గంగానది నీటిమట్టం తిరిగి పెరుగుతూ వుండటంతో పాట్నాలోకి తిరిగి వరద నీరు రాకుండా చూచేందుకు బీహార్ ప్రభుత్వం గట్టి చర్యలను తీసుకుంటున్నదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సరన్ సింగ్ చెప్పారు.

గంగానది కొంత ప్రమాదం కలిగించి నప్పటికి, పరిస్థితి ఆందోళన కలిగించేదిగా లేదని, గంగానది పశ్చిమ కాల్వను పటిష్టవంతం చేసేందుకు 2 వేల మంది కూలీలను వినియోగించటం జరిగిందని ఆయన చెప్పారు.

పాట్నా వద్ద గంగానది నీటిమట్టం 48 8 మీటర్లు వుంది హాతిదా వద్ద గంగ నీటి మట్టం ప్రమాద స్థాయికంటె 1½ సెంటిమీటర్లు అధికంగా వుందని వరదల గురించి ముందుగా సమాచార మిచ్చే కేంద్రం తెలిపింది.

పాట్నా నగరానికి తక్షణ వరదప్రమాదం లేదని ఆయన తెలిపారు

దినాపూర్ - 30వ జాతీయ రహదారిపై అన్ని గండ్లను పూడ్చి వేయటం జరిగింది దనాపూర్ కాల్వ కుడివైపు కట్టను పటిష్టవంతం చేసేందుకు 2000 మంది రాత్రింబవళ్ళు పని చేస్తున్నారు.

భారీ వర్షాలు పడటంతో ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాదునుండి బీహార్‌లోని భగల్‌పూర్ జిల్లాలోని కోలాంగ్ వరకు గంగానది నీటిమట్టం పెరుగుతున్నది. హాతిదా వద్ద గంగా నీటిమట్టం ప్రమాద స్థాయిని అధిగమించటంతో బరౌనీ పారిశ్రామిక వాటికకు ప్రమాద మేర్పడింది. అయితే బరౌనీ వద్ద పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా లేదని అధికారవర్గాలు తెలిపాయి.

అత్యవసర పరిస్థితి ఏర్పడితే సహాయ కార్యక్రమాలను నిర్వహించేందుకు దనాపూర్ కంటోన్‌మెంట్ వద్ద 50 సైనిక బోట్లు సిద్ధంగా వుంచబడినట్లు శ్రీ సరన్ సింగ్ చెప్పారు

సహాయ కార్యక్రమాలకు రు. 4 కోట్లు మంజూరు

ఇదిలా వుండగా బీహార్ మంత్రివర్గం నేటి సాయంత్రం సమావేశమై సహాయ కార్యక్రమాల నిర్వహణకు రు 4 కోట్లు మంజూరు చేసింది దీనితో సహాయ కార్యక్రమాలకు కేటాయించబడిన నిధులు రు 11 కోట్లుకు పెరిగాయి

పాట్నా ప్రజలకు వైద్య సాయం

పాట్నా నగరంలో పెద్దఎత్తున వైద్య సహాయక చర్యలు ప్రారంభించబడినవని, మొత్తం పాట్నా ప్రజలందరికి కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంజెక్షన్‌లు చేయటం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ శ్రీ యస్. పి. దూ తెలిపారు.

పరిస్థితి పూర్తిగా అదుపులో వుందని, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం లేదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రిచే సారన్‌జిల్లా వరదబాధిత ప్రాంతాల సందర్శన

సారన్ జిల్లాలోనూ, దాని పరిసరాలలోను వరదలకుగురైన ప్రాంతాలను బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాధమిశ్రా నేడు విమానంలో సందర్శించారు ముఖ్యమంత్రి వెంట పార్లమెంటు సభ్యులు శ్రీ రామ్‌శేఖర్ సింగ్‌కూడా వున్నారు

సారన్‌జిల్లా కేంద్రమైన చప్రాలో వరద పరిస్థితి సహాయ కార్యక్రమాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.

గంగా, సోన నదులకువచ్చిన వరదలలో భోజ్‌పూరి జిల్లాలోని 400 గ్రామాలకుచెందిన 6 లక్షలమంది వరదలకు గురైనట్లు బక్సర్ నుండి అందిన సమాచారం తెలుపుతోంది

పాట్నా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో పనిప్రారంభం

పాట్నా నగరంలో ప్రధాన టెలిఫోన్ ఎక్స్ఛేంజి నేటినుండి పని ప్రారంభించింది దీనితో నగరంలోని వివిధ ప్రాంతాలలోని వినిమయదారుల టెలిఫోన్‌లు పనిచేయటం ప్రారంభించాయని నేడు అధికార ప్రకటనలో తెలియచేయబడింది

కేబుల్ మరమ్మతు కార్యక్రమం నిర్వహించబడుతున్నది నగరంలో టెలెక్స్ సర్వీస్ కూడా నేటి నుండి పనిచేయటం ప్రారంభించింది

యు.పి. తూర్పు ప్రాంతంలో 40 లక్షల మంది వరదలలో చిక్కుకుపోయిన స్థితి

ఉత్తరప్రదేశ్ లోని తూర్పు ప్రాంత జిల్లాలోని 9410 గ్రామాలకు చెందిన 40 లక్షల మంది వరదలకు గురయ్యారని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో తెలియచేయబడింది.

వరదలలో 47 మంది మరణించారు 129 పశువులు మరణించాయి 29 వేల గృహాలకు నష్టం సంభవించింది అని ఆ ప్రకటన తెలిపింది

సహాయ కార్యక్రమములకోసం ప్రభుత్వం రు 27 లక్షలు మంజూరు చేసింది వరదలకు గురైన ప్రాంతాలలో తక్కావీ రుణాల క్రింద రు. 20½ లక్షలు కేటాయించారు. ప్రధానమంత్రి తన సహాయ నిధినుండి అదనంగా రు 4 లక్షలు కేటాయించారు అని ఆ ప్రకటన తెలిపింది

ఉచితంగా పంపిణీ చేసేందుకు కేంద్రం 2 వేల టన్నుల గోధుమలను అందించింది. వరద బాధితులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు 2700 టన్నుల ముతక ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది.

వరదలకు గురైన ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోబడ్డాయి రాష్ట్ర రాజధాని నుండి నిపుణుల బృందాలను పంపటం జరిగింది నదులకు కట్టలు తెగిపోయిన చోట్లకు సినియర్ అధికారుల బృందాలను పంపటం జరిగింది ప్రభుత్వం నిరంతరం అత్యంత నిఘాతో వున్నది

రెవిన్యూ శాఖ అధికారులు, ఇతరులు వరదలకు గురైన జిల్లాలలో సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు

10 అడుగుల లోతు నీటిలో కొన్ని ప్రాంతాలు

పట్టణంలోని కొన్ని ప్రాంతాలు 10 అడుగుల లోతు నీటిలో మునిగి వున్నాయి మరో 12 గంటలలో పట్టణంలో మామూలు పరిస్థితి ఏర్పడగలదని ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ చెప్పారు

వాతావరణం సరిగా లేనప్పటికీ వరద నీటిని బయటకు పంపేందుకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పంపు సెట్లను నెలకొల్పారు.

నదుల నీటి మట్టం పెరుగుదల

రాష్ట్రంలోని దాదాపు అన్ని నదులలో నీటి మట్టం పెరుగుతున్నది. కొన్ని నదులలో నీటిమట్టం ప్రమాద స్థాయిని అధిగమించి వుండగా మరికొన్ని నదులలో ప్రమాద స్థాయికంటె కొద్దిగా తక్కువగా వుంది.

గంగానది నీటి మట్టం అన్నిచోట్ల పెరుగుతున్నది. కాన్పూర్‌వద్ద గంగానది నీటి మట్టం ప్రమాద స్థాయికంటే 1.57 మీటర్లు మాత్రమే తక్కువగా వుంది. బల్లియా వద్ద 61 సెంటిమీటర్లు తక్కువగా వుంది.

అలకనంద నది నీటి మట్టం త్వరితంగా పెరుగుతున్నది. కారనా ప్రయాగ్‌వద్ద గంటకు ఒక సెంటిమీటర్ చొప్పున, టెహ్రి వద్ద గంటకు 6 సెంటిమీటర్ల చొప్పున నీటి మట్టం పెరుగుతున్నది.

యమునానది నీటి మట్టం మాత్రం తగ్గుముఖం పట్టింది. అలహాబాద్ సమీపంలో నున్న నైని వద్ద మాత్రం ఈ నది నీటి మట్టం పెరుగుతూంది.

శార్దా నది నీటి మట్టం పాలియాకాలన్ వద్ద ప్రమాద స్థాయిని అధిగమించింది బన్‌బస్సావద్ద ఈ నీటి మట్టం బాగా పెరిగింది.

రప్తి నది నీటి మట్టం బిర్డ్‌ఘట్, గోరక్‌పూర్‌లవద్ద ప్రమాదస్థాయిని అధిగమించింది ఈ నది నీటి మట్టం క్రమేపి పెరుగుతున్నది.

గోమతినది నీటిమట్టం కూడా పెరుగుతూనే వుంది బుర్హిగండక్ నది నీటిమట్టం అద్దవద్ద ప్రమాద స్థాయిని అధిగమించింది,

ప్రధానికి బీహారు ముఖ్యమంత్రి లేఖ

నష్టాలకు సంబంధించిన వివరాలను సేకరించటం జరుగుతున్నది ప్రజల సహాయ కార్యక్రమాల నిర్వహణకు సహాయం చేయవలసిందిగా కోరేందుకు మిమ్మల్ని త్వరలో కలుసుకుంటాను. పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలను నిర్వహణలో సహాయ పడుతున్న దుకు మా అభినందనలను స్వీకరించండి అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు

మహారాష్ట్రలో వరదబాధితుల సహాయానికి రు. 1 లక్ష విరాళం

న్యూఢిల్లీ సెప్టెంబరు 9

మహారాష్ట్రలో వరదబాధితుల సహాయ కార్యక్రమాలకుగాను ప్రధాన మంత్రి జాతీయ సహాయకనిధి నుండి లక్షరూపాయలను ప్రధాని కేటాయించారు.

నాందేడ్ పర్భని జిల్లాలలో వరదబాధితుల సహాయ కార్యక్రమాలకు ఈమొత్తాన్ని ఖర్చుచేస్తారు.

బీహార్ పత్రికా ఉద్యోగులకు యాజమాన్యం విరాళం

బీహారులో ఇండియన్ నేషన్, ఆర్యవ్రతం, మిథిలామిహిర్ పత్రికల యాజమాన్యం తన ఉద్యోగులకు 20 రోజుల వేతనాన్ని ఎక్స్‌గ్రేషియోగా చెల్లించింది.

ఇద్దరు కార్మికుల మృతి

భారీవర్షాల ఫలితంగా సలాల్ హైడల్ ప్రాజెక్టువద్ద రాళ్ళు దొర్లి పైన బడటంతో ఇద్దరు కార్మికులు మరణించారు.

ఈ ఘటనలో మరో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు వీరిని జమ్ము ఆస్పత్రిలో చేర్చారు వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగావుంది

మహారాష్ట్రలో రు. 80 లక్షల విలువగల ఆస్తినష్టం

బొంబాయి, సెప్టెంబరు 10

మహారాష్ట్రలోని నాందేడ్ పర్భనిజిల్లాలలో సంభవించిన వరదలవల్ల మొత్తం రు 80 లక్షల విలువగల ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేయబడింది

నాందేడ్ జిల్లాలో రు. 50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ యస్ బి చావన్ చెప్పారు

బారువా హామీ

భువనేశ్వర్, సెప్టెంబరు 9

రాష్ట్రంలో వరదలకు గురైన ప్రజలకు సహాయ కార్యక్రమాల నిర్వహణలో నిధులు వస్తువులు ఒక సమస్యగా పరిణమించవని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె. బారువా నేడు ఒరిస్సా కాంగ్రెస్ వాదులకు హామీ ఇచ్చారు

నేటి సాయంత్రం కలకత్తాకు బయలుదేరి వెళ్ళే ముందుగా కాంగ్రెస్ శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు, ఒరిస్సా పి సి సి. సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. సహాయ కార్యక్రమాల కోసం మరిన్ని నిధులను సమకూర్చటం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో వరదలకు గురికాని ప్రాంతాలలో నిధులను వసూలు చేయవలసిందిగా అయన కాంగ్రెస్ వాదులను కోరారు.

అంతకు ముందు శ్రీ బారువా కటక్, బాలాసోర్ జిల్లాల్లో వరదలకు గురైన ప్రాంతాలను విమానంలో సందర్శించారు అనేక ప్రాంతాలలో పంటలకు నష్టం సంభవించటాన్ని తాను చూచానని ఆయన చెప్పారు.

ఎ ఐ. సి. సి ఏర్పాటు చేసిన జాతీయ సహాయక కమిటీ కోశాధికారి శ్రీ రజనీ పటేల్ ఈసమావేశంలో ప్రసంగిస్తూ, ప్రతి రాష్ట్ర సహాయ వ్యయంపై పరిమితి విధిస్తూ ఆరవ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులను పునఃపరిశీలించాలని అన్నారు.

ఒరిస్సాలో సహాయకార్యక్రమాల కోసం సహాయాన్నందించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిని కోరే ఒక లేఖను శ్రీమతి శతపథి శ్రీ బారువాద్వారా పంపినట్లు తెలుస్తున్నది.

ఒరిస్సా ప్రభుత్వ మెమోరాండం

రాష్ట్రంలోని వరదబాధితుల సహాయ కార్యక్రమాల నిర్వహణకు రు. 10 74 కోట్ల సహాయాన్ని అందించవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువాకు సమర్పించిన మెమోరాండంలో రాష్ట్రప్రభుత్వం పై విధంగా కోరింది.

నాల్గువేల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలోని వేల గ్రామాలలో 28 7 లక్షల మంది ప్రజలు వరదలకు గురయ్యారు 65 మంది మరణించారు. మరో 39 మంది జాడ తెలియటంలేదు.

మొత్తం 6 లక్షల 80 వేల హెక్టార్ల వరి పంటలో సగంపంట నీటిలో మునిగిపోయింది మామూలు సర్వీసుల పునరుద్ధరణకు, మరమ్మత్తులకు రు 17.01 కోట్లు అవసరమవుతుంది. సహాయ కార్యక్రమాలకు రు 3 13 కోట్లు తక్కావి రుణాలకు రు 1½ కోట్లు అవసరమవుతుందని మెమోరాండంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

అస్సాంలో

గౌహతి, సెప్టెంబరు 9

అస్సాంలో బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల నీటి మట్టం నేడు రెండవ రోజు కూడా ప్రమాదస్థాయికి అధిగమించే వున్నది. అయితే ఎగువ అస్సాంలో ఈ నదుల నీటి మట్టం తగ్గుముఖం పట్టింది.

డిబ్రుగర్ వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం ప్రమాద స్థాయికంటే తక్కువగా వుండగా, దుబ్రి, పండు, నీమతిఘాట్‌లవద్ద ప్రమాద స్థాయిని అధిగమించి వుందని ఇక్కడి వరదల గురించి ముందు హెచ్చరికలనిచ్చే కేంద్రం తెలిపింది

ఎగువ అస్సాంలో దన్‌సిరి, సుబాన్‌సిరి ఉపనదులు, దిగువ అస్సాంలో బేకి నది నీటిమట్టం ప్రమాద స్థాయికంటే ఎక్కువగా వుంది ఈ నదుల పరీవాహక ప్రాంతంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

యమునానది నీటిమట్టం ఢిల్లీ వద్ద పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఢిల్లీ వద్ద యమునానది నీటిమట్టం నేటి సాయంత్రంనుండి ఆకస్మికంగా పెరగటం ప్రారంభించింది. నీటిమట్టం దాదాపు ప్రమాదస్థాయికి చేరుతుంది.

టెక్కలిలో గోడ కూలి ఇద్దరి మృతి

హైదరాబాదు, సెప్టెంబరు 10

భారీవర్షాలవల్ల టెక్కలిలో ఒక ఇంటి గోడ కూలి పోవటంతో ఆ యింటిలో నిద్రిస్తున్న 60 సంవత్సరాల వయసుగల ఒక స్త్రీ, ఆమె కుమార్తె (14 సం) మరణించారు.

గత సోమవారంనాడు ఈ ఘటన జరిగినట్లు నేడిక్కడ అందిన అధికార సమాచారం తెలుపుతుంది.

ఈ ప్రమాదంలో గాయపడిన 12 సంవత్సరాల వయసుగల బాలుని ఆస్పత్రిలో చేర్చారు ఈ బాలుడు కోలుకుంటున్నాడు

రెడ్‌క్రాస్ ఆర్థిక కమిటీచే రు. 50 లక్షల సాయం

వివిధ రాష్ట్రాలలో వరద బాధితులసహాయ కార్యక్రమాలకోసం రు 50 లక్షల సహాయాన్ని అందించేందుకు భారత రెడ్‌క్రాస్ ఆర్థిక కమిటీ ఒక పథకాన్ని ఆమోదించినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది.

శ్రీ భూటాసింగ్‌చే నెల వేతనం విరాళం

బీహార్ వరద బాధితుల సహాయ నిధికి కేంద్ర రైల్వే శాఖ డిప్యూటీమంత్రి శ్రీ భూటాసింగ్ ఒకనెల వేతనాన్ని విరాళంగా యిచ్చారు.

రైల్వేమంత్రి శ్రీ త్రిపాఠి విజ్ఞప్తి మేరకు ఆయన పై విరాళాన్ని ప్రకటించారు.

500 మంది ఇంజనీరింగ్ వర్కర్స్ ప్రదర్శన

విజయవాడలో కార్మిక మంత్రికి మెమొరాండం

విజయవాడ, సెప్టెంబరు 10

విజయవాడ ఇండస్ట్రియల్ ఏరియాలో ఎనికేపాడు ప్రాంతాలలో పనిచేస్తున్న వందలాది ఫౌండ్రీ, వర్కుషాపు కార్మికులు యీ నెల 7 వ తేదీన ప్రదర్శన జరిపి రాష్ట్ర కార్మిక శాఖమంత్రి శ్రీ టి. అంజయ్యకు యూనియన్ తరపున ఒక మెమొరాండాన్ని సమర్పించారు

పరిశ్రమలకు పనిగంటల చట్టాన్ని, కనీస వేతన చట్టాన్ని, ఇ యస్ ఐ చట్టాలను చాలా సందర్భాలలో అమలు జరపటం లేదని, అపాయింట్‌మెంట్ లెటర్లు యివ్వటంలేదని మెమొరాండంలో పేర్కొన్నారు. క్యాంటిన్, రెస్ట్‌షెడ్లు ఏర్పాటు చేయటానికి, పారిశుద్ధ్య సౌకర్యాలు కలుగజేయటానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

రిజిష్టరయిన కార్మిక సంఘం ఫౌండ్రీ అండ్ ఇంజనీరింగ్ వర్కర్సు యూనియన్‌తో సంప్రదించుటకు యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని, కార్మికులను అక్రమ శిక్షణా చర్యలకు గురి చేస్తున్నారని నివేదించారు

కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సావధానంగా విని తగుచర్యలు తీసుకొనవలసిందిగా అధికార్లను ఆదేశించారు

ఫౌండ్రీ, ఇంజనీరింగ్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జగపతి రాజు, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ యం ఉదయభాస్కరరావు, యూనియన్ నాయకులు శ్రీ ఎ సీతారామయ్య, శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ వీరబ్రహ్మాచారిలు కార్మికుల తరపున మంత్రికి మెమొరాండం సమర్పించారు,

ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

విశాఖపట్నం, సెప్టెంబరు 10

అనుమతి లేకుండా గైరుహాజరయినందుకుగాను యలమంచిలి పంచాయతీ సమితిలోని హరిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునితోసహా ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెండ్ చేయబడినట్లు నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయబడింది.

రేడియో

శనివారం సెప్టెంబరు 13

శక 1897 భాద్రపద 22

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం 6.10 భక్తి రంజని శ్రీ వేంకటేశ్వర స్తుతి; 7 15 సంగీత శిక్షణ: 7-30 చిత్రసీమ - కలసిన మనసులు, రామాలయం, అవకు; 7-45 సంగీత సుధ - నామగిరి పేట్టయి కృష్ణన నాదస్వరం; 8-20 వి. ఎస్. అనంత పు - వీణ; 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు; 1.10 చిత్రసీమ. కథానాయకురాలు పవిత్ర హృదయాలు, మంచి రోజులు వచ్చాయి; ..10 లలిత సంగీతం; 5-30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు; 5-45 లలిత సంగీతము - వేదవతీ ప్రభాకరరావు. చిత్తరంజన్; 6-30 గ్రామసీమలు-"అమరావతి చరిత్ర"; 8.00 మీరు కోరిన పాటలు; 9.15 నాటిక; 9-30 జాతీయ సంగీత కార్యక్రమం; 11.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు; 6.05 భక్తిరంజని దేశభక్తి గేయం, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్, అన్నమాచార్య కీర్తనలు; 7-15 సంగీత శిక్షణ- (సీనియర్లకు); 7-45 రంగస్థలి; 11-45 చిత్రతరంగిణి- అభిమానవతి, ఆయనకాళ్ళు, అందరూ మంచివారే, అన్నదమ్ముల కథ; 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు; 1-20 కల్పలత; 2-10 అయ్యగారి శ్యామసుందరన్ - వీణ; 5-30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు; 5-45 లలిత సంగీతం; 8-0 లలిత సంగీతము: 9.15 "ఎవరికి ఎవరు" - నాటిక, 9-30 జాతీయ సంగీత కార్యక్రమము: 11.00 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హె.)

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.05 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్ హరే రామనామ సంకీర్తనం; 6-30 పుష్పాంజలి - భక్తి గేయాలు - భక్త ప్రహ్లాద, తల్లి కొడుకులు పట్టుకుంటే పదివేలు;

ప్రసారము - II

12.05 మధు మంజరి - కిలాడి బుల్లోడు కొత్తకాపురం, ముత్యాల ముగ్గు, మానవుడు దానవుడు, అత్తను దిద్దిన కోడలు భాగ్యవంతుడు, దేవుడమ్మ; 1.20 మధురిమ - పల్లెటూరి బావ, కథానాయకుని కథ, మాయదారి మల్లిగాడు. 1.30 పెమ్మంగుడి ఆర్. శ్రీనివాసఅయ్యర్ - గాత్రం;

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

8.00 చిత్రాంజలి - మంచి మిత్రులు, తోడూ - నీడా, లేత మనసులు, సత్తెకాలపు సత్తెయ్య, బొమ్మా - బొరుసా, దసరా బుల్లోడు, చీకటి వెలుగులు;

11-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

333.. మీ (90 కి హె.)

ప్రసారము

6.00 వందే మాతరం: 7.30 చిత్రాంజలి - శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం, బావా మరదళ్లు, 7.45 సంగీతామృతం - ఎన్. రమణి - వేణువు.

ప్రసారము II

1.10 చిత్రజగత్తు - దేవదాసు, రామయ తండ్రి, తాత - మనవడు;

ప్రసారం III

5.45 లలిత సంగీతం - ఎమ్ శంకర బాబు; 8 00 అభిరుచి - శ్రోతలు కోరిన పాటలు;

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె);

కృష్ణాజిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ

ఈ నెల 21 న

విజయవాడ, సెప్టెంబరు 11

విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో యీ నెల 21 తేదీన కృష్ణాజిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ జరపడానికి సన్నాహాలు చురుకుగా జరుగుతున్నాయి. రాష్ట్ర మంత్రులను, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ నాయకులను, శాసనసభ్యులను సమితి అధ్యక్షులను మేధావులను, స్వాతంత్ర్యసమరయోధులను, ప్రజాస్వామిక వాదులను ఆహ్వానించుచున్నారు ఇప్పటికే భారతకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ సీఎం రాజశేఖర్ రెడ్డి యీ మహాసభలో పాల్గొనడానికి తమ అంగీకారం తెలిపారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా జిల్లా అంతటా విరివిగా ప్రచారం చేయడానికి [illegible] జిల్లాలోని ప్రజాస్వామిక భావాలు గల వారితో జిల్లా శాంతిసంఘ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షతను సన్నాహక కమిటీ ఏర్పడి చురుకుగా సన్నాహాలు చేస్తున్నది

యీ మహాసభలో ప్రజాస్వామ్య వాదులైన వారందరు విరివిగాపాల్గొని జయప్రదం చేయవలసిందిగా సన్నాహక కమిటీ కోరుతోంది

6 శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం, 1985

జారీ విలువ రూ 99 00 శాతం

1975 సెప్టెంబరు 15 న ప్రారంభమవుతుంది.

సుమారు రు 21 75 కోట్ల మొత్తం వసూలు కాగానే నోటీసు లేకుండానే రుణ సేకరణ నిలిపివేయబడుతుంది ఎట్టి పరిస్థితిలోను 1975 సెప్టెంబరు 19 న పని వేళల ముగింపు సమయాన్ని మించి రుణ సేకరణ జరగదు.

ఇల్లు మారుస్తున్నారా?

లేనిచో, పెరంత బరువు మోయడం అవసరమా? దాని వలన కలిగే ఫలితాలు మీకు తెలును: తోటి ప్రయాణికుల కోపపు చూపులు; కూలీల, టెక్సీ డ్రైవర్ల గొణుగుడు; ప్రతి నిమిషం అదుర్దా, ఇక అధిక ఖర్చుల సంగతి వేరె చెప్పనవసరంలేదు. మాటవరుసకు, ఒక రైలు ప్రయాణానికి యింత పరంజామా అవసరమంటారా?

(తేలికగా ప్రయాణంచేసి, తేడాను చవిచూడండి.)

తక్కువ సామాను....ఎక్కువ సౌకర్యం



ఆగ్నేయ రైల్వే

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. (ఇరిగేషన్ బ్రాంచి)

సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. నెల్లూరు సర్కిల్, నెల్లూరు వారి కార్యాలయము

చిట్ టెండరు నోటీసు నెం. 7/75-76 తేదీ 27—8—1975.

కాంట్రాక్టు పద్ధతి: యల్. యస్.

ఈ క్రింది పనులకు సీలు వేసిన టెండర్లు ఒక్కొక్క పనికి ఎదురుగా చూపిన క్లాసుకు చెందిన రిజిష్టర్డు కాంట్రాక్టర్లు (జి ఓ. యం యస్ నెం 1077 పి డబ్ల్యు డి తేది 16—7—196 ప్రకారం) మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుండి సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి నెల్లూరు సర్కిలు, నెల్లూరు లేదా వారిచే నియమించబడిన అధికారిచే సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి (తేదీలు ఒక్కొక్క పనికి ఎదురుగా తెలుపబడినవి) అదే రోజు సాయంత్రం గం. 4-30 నిమిషాలకు తెరువబడును

వరుస నెంబరు	పని పేరు	టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టరు తరగతి	టెండరు తీసుకొను తేది	టెండరు షెడ్యూళ్ళ సప్లయి ప్రారంభించు తేది	దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్	పూర్తి చేయవలసిన కాలము
1.	కనుపూరు కెనాల్‌స్కీమ్. నెల్లూరుజిల్లా, కనుపూర్ కాల్వ కి మీ 32 0 నుండి 33 2 (మైలు 20/0 నుండి 0/6 (మిగిలిన పని) త్రవ్వకం పని	క్లాస్ I & II	10-10-1975	3-10 1975	6-10-1975	రు 52/-	రు 28 000	2 సంవత్సరాలు
2.	కనుపూర్ కెనాల్‌స్కీమ్- నెల్లూరుజిల్లా, కనుపూర్ కాలవ కి. మీ. 37 20నుండి 44 80 (మైలు 23/2 నుండి 28/0) వరకు త్రవ్వకం పని	డిటో	10-10-1975	3-10-1975	6-10.1975	రు. 52/-	రు. '3,000	2 సంవత్సరాలు
3.	కనుపూర్ కెనాల్‌స్కీమ్- నెల్లూరుజిల్లా, కనుపూరు కాలవ కి. మీ. 44 80నుండి 49 60వరకు త్రవ్వకం పని (మైలు 28/0 నుండి 31/0)	డిటో	10-10-1975	3-10-1975	6-10 1975	రు 52/-	రు 33,000	2 సంవత్సరాలు
4.	కనుపూర్ కెనాల్‌స్కీమ్- నెల్లూరుజిల్లా. కనుపూర్ కాలువ కి. మీ. 49.60 నుండి 55 70 (మైలు 31/0 నుండి 34/6+330) త్రవ్వకం పని	డిటో	10 10 1975	3-10-1975	6-10-1975	రు 52/-	రు 33,000	2 సంవత్సరాలు

1 టెండరు షెడ్యూళ్ళ ఖరీదును నగదు లేదా క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డర్ లేదా ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా డిపాజిట్ చేయవచ్చు లేదా స్టేట్ బ్యాంకులోనైనా ఎగ్జిక్యూటివు ఇంజనీర్, పి. డబ్ల్యు డి గాంధీపాలెం డివిజన్ వారిపేర "882 క్యాష్ రెమిటెన్సెస్ పి. డబ్ల్యు III పి ఆర్" హెడ్ క్రింద జమకట్టాలి ఈ మొత్తం ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు

2. చీఫ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి. మీడియం ఇర్రిగేషన్. ఎ. పి హైదరాబాదు వారి వద్ద రు. 50 000/— డిపాజిట్ చేసిన కాంట్రాక్టర్లు తెలియజేసిన ఎర్నెస్టు మనీ డిపాజిట్‌లో 2/3 వంతు చెల్లించుటకు అనుమతించబడుదురు.

3 ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లు నిరాకరించు అధికారం సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి నెల్లూరు సర్కిల్ వారికి కలదు

4 ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు. 10,000/—ల కంటే ఎక్కువ ఉన్నట్లయితే రు. 10,000/— కంటే ఎక్కువ ఉన్న మొత్తానికి షెడ్యూలు బ్యాంకు నుండి బ్యాంకు గ్యారంటీ అంగీకరించబడును

5 అదనపు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద కాంట్రాక్టర్ల బిల్లుల నుండి చీఫ్ ఇంజనీరు పి డబ్ల్యు డి మీడియం ఇర్రిగేషన్ ఎ పి వారి వద్ద రు 10 000/— స్టాండింగ్ డిపాజిట్ ఉన్న వారికి 2½ శాతం, ఇతరులకు 7½ శాతం తీసి డిపాజిట్ చేయబడుతుంది.

(సం.) బి. వి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్
నెల్లూరు సర్కిల్

DIPR 1080/75

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు ఎడిటర్ సి రాఘవాచారి
ముద్రణ స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-520[illegible] [illegible] 138/57



బిందు ఆమె అభిమానులను
రాత్రింబవళ్లు నిద్రపోనీయకుండా చేస్తుంది!
జాకెట్ తన్నుకొని బయటకు వచ్చిన ఆ పొంగులు
ప్రతి సెక్సు పేషెంట్ పాలిట వరాలు!!
నిజానికి అటువంటి భార్యా ఇంట్లోవుంటే
బయట గడ్డికోసం ఏ మగాడు
బజారున పడడు!
కామశాస్త్ర చిత్రంలో
అల్లుడుని ప్రేమించిన అత్తగారిలా
బిందూని చూడండి!
ఇంతకు మించినవి ఎన్నో సెక్సు భంగిమలు
మగాళ్ల మతులు పోగొట్టేవి
మీరు ఈ చిత్రంలో చూస్తారు!
హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడుస్తోంది...





13-9-75 నుండి ఏలూరు — వెదరాజ్ * మచిలీపట్నం — రామకృష్ణ.



ముచ్చటైన అచ్చు పనులకు

స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్

తంతి తపాలాశాఖ

ఈ క్రింది పనులకు ఐటం రేటు టెండరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ నెం. ii పి & టి 3 సి.ఇన్.సి. రోడ్, ఎగ్మోర్, మద్రాసు-600008 వారిచే 10-10-75 సాయంత్రం గం. 3-30 వరకు కోరబడుచున్నవి.

1. కోయంబత్తూరులో పి. & టి స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం (ఫేజ్ ii) టైపు i 40 నెంబర్లు ఎస్టిమేషన్ రు. 3,30,955. ఎర్నెస్ట్ మనీ రు. 8,274.

2. మద్రాసు, మైలాపూర్‌లో పి. & టి స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం. టైపు i 4 నెం. ఎస్టిమేషన్ మొత్తం రు 3,08,707 ఎర్నెస్టు మనీ 7,718.

3 పోలాచి కాంపౌండ్‌లో టి. ఇ బిల్డింగ్‌లో స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం (టైపు (iii) 2 నెంబర్లు, టైపు (iv) 1 నెం.) ఎస్టిమేషన్ మొత్తం రు. 79,112. ఎర్నెస్టు మనీ రు. 1,978

టెండరు ఫారములు మరియు షరతులు కొరకు ఐటం 1, 2 లకు రు. 15.60 8-10-75 వరకు, ఐటం 3కు రు. 5.20 9-10-75 వరకు చెల్లించి వీరి కార్యాలయం లోను మరియు అసిస్టెంట్ ఇంజనీర్, సివిల్ సబ్ డివిజన్, పి & టి, యస్ యస్. ఇ బిసంగర్ రోడ్, కోయంబత్తూరు-641011 వారి కార్యాలయంనుండిగాని పొందవచ్చును. వివరాలకు 10 లేక 17-9-75 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 710 (421) 75

---

5 వ.వారం
సమతా ఆర్ట్స్
జేబుదొంగ
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: V.మధుసూదనరావు
నిర్మాతలు: V.R.యాచేంద్ర, K.చటర్జీ
సంగీతం: చక్రవర్తి, ఫొటోగ్రఫీ: S.వెంకటరత్నం S.I.C.A.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీ కంబైన్స్
లక్ష్మీ ఫిలింస్
నైజాం: సౌజన్య ఫిలిమ్స్ సీడెడ్: జయలక్ష్మి



తారకరామ నవభారత్ శ్రీతారకరామ

కోస్తాజిల్లాలకు

కార్పొరేషన్, కాకినాడ